RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY — తెలుగు దినపత్రిక

మల్కాజిగిరి | సంపుటి : 3 | సంచిక : 178 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ | మంగళవారం, జనవరి 06, 2026 | పేజీలు : 8 వెల : రూ.4/-

MALKAJGIRI | VOLUME : 3 | ISSUE NO : 178 | EDITOR : MERUGU CHANDRAMOHAN | Tuesday, January, 6, 2026 | PAGES : 8 RS : 4 /-



### హరీశ్ రావుకు
## సుప్రీంకోర్టులో
# బిగ్ రిలీఫ్

**- ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీశ్, రాధాకిషన్ రావులకు ఊరట**
**- వీరిపై దాఖలైన స్పెషల్ లీవ్ పిటిషన్లను కొట్టివేసిన సుప్రీం**
**- హైకోర్టు ఆదేశాల్లో జోక్యం చేసుకోలేమని స్పష్టీకరణ**


ఢిల్లీ,: ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావుకు సుప్రీం కోర్టులో భారీ ఊరట లభించింది. హరీశ్, మాజీ డీసీపీ రాధాకిషన్ రావులపై తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన రెండు స్పెషల్ లీవ్ పిటిషన్లను సుప్రీం కోర్టు కొట్టివేసింది. జస్టిస్ బీవీ నాగరత్న నేతృత్వంలోని ధర్మాసనం ఈ కేసును విచారించింది. గతంలో తెలంగాణ హైకోర్టు హరీశ్ రావు, రాధాకిషన్ రావులపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేసిన తీర్పును ధర్మాసనం సమర్థించింది. హైకోర్టు ఇచ్చిన ఆదేశాల్లో తాము జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్లను కొట్టివేస్తూ తీర్పును వెలువరించింది. ఈ తీర్పుతో హరీశ్ రావు ఈ కేసు నుంచి ఊరటపొందినట్టయింది. బీఆర్ఎస్ నేతలు దీన్ని పెద్ద విజయంగా చూస్తున్నారు. ప్రభుత్వం రాజకీయ కక్షతో కేసులు పెడుతోందని ఆరోపిస్తున్నారు. మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వం ఈ తీర్పుపై ఇంకా అధికారికంగా స్పందించలేదు.



### దేవుడిని కూడా వదలకపోవడం
# దారుణం

**శబరిమల బంగారం మాయం కేసులో సుప్రీం వ్యాఖ్య**

న్యూఢిల్లీ, జనవరి5 : శబరిమల బంగారం తాపడాల కేసులో సోమవారం సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. దేవుడినీ వదిలిపెట్టలేదంటూ ట్రావెన్‌కోర్ దేవస్వమ్ బోర్డు మాజీ సభ్యుడు శంకర్‌దాస్ పిటిషన్‌ను కొట్టివేసింది. కనీసం దేవుడు, ఆలయం జోలికివెళ్లకుండా ఉండాల్సిం దని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ కేసులో శంకర్‌దాస్ కూడా బాధ్యులేనని పేర్కొంది. ప్రముఖ శబరిమల ఆలయంలో బంగారం అదృశ్యం వ్యవహారం పై దర్యాప్తు జరుగుతోంది. 2019లో బంగారం పూత పూసిన రాగి రేకులను ఎలక్ట్రో ప్లేటింగ్ కోసం స్మార్ట్ క్రియేషన్స్ సంస్థకు అప్పగించారని కేరళ హైకోర్టుకు సిట్ వెల్లడించింది. ఆ ప్లేట్ల మొత్తం బరువు 42.100 కేజీలు కాగా ఎలక్ట్రోప్లేటింగ్ పక్రియ పూర్తయిన తర్వాత వాటిపై ఉండే బంగారంలో కొంత అదృశ్యమైంది. ఈ కేసులో ప్రధాన నిందితుడు ఉన్నికృష్ణన్ పొట్టి దానిని ప్రైవేటుగా మళ్లించాడని ఆరోపించింది. ఎలక్ట్రోప్లేటింగ్ అనంతరం ఉన్నికృష్ణన్ తనకు 474.90 గ్రాముల బంగారం ఇచ్చాడని గోవర్ధన్ అనే మరో నిందితుడు తెలియజేసి ఆమేరకు సిట్‌కు ఇప్పటికే బంగారం అప్పగించాడు.



### వెనిజువెలాపై రెండో విడత దాడులకు
# సిద్ధం

**- అమెరికా డిమాండ్లను నెరవేర్చాల్సిందేనన్న ట్రంప్**
**- వెనిజువెలా ప్రస్తుతం తమ నియంత్రణలోనే ఉందన్న అమెరికా అధ్యక్షుడు**

వాషింగ్టన్: వెనిజువెలాలో తాత్కాలిక నాయకత్వం తమ డిమాండ్లకు లొంగిపోక పోతే, ఆ దేశంపై రెండో విడత దాడులకు సిద్ధమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. అధ్యక్షుడు నికోలస్ మదురోను బంధించిన తర్వాత వెనిజులాలో ప్రస్తుతం తామే అధికారంలో ఉన్నామని ఆయన ప్రకటించారు. వెనిజువెలాను గాడిలో పెట్టడమే తమ లక్ష్యమని, అవసరమైతే మళ్లీ సైనిక చర్యకు వెనుకాడబోమని స్పష్టం చేశారు. వెనిజువెలాను ఒక 'మృత దేశం'గా అభివర్ణించిన ట్రంప్.. ఆ దేశం కుప్పకూలడానికి దశాబ్దాల దుష్పరిపాలనే కారణమని విమర్శించారు. వెనిజువెలాలోని అపారమైన చమురు నిక్షేపాలు, సహజ వనరులపై అమెరికాకు పూర్తి అధికారం కావాలని ఆయన డిమాండ్ చేశారు. దెబ్బతిన్న చమురు మౌలిక సదుపాయాలను పునర్నిర్మించడానికి అమెరికా చమురు కంపెనీలు సిద్ధంగా ఉన్నాయని, భారీ పెట్టుబడులు అవసరమని ఆయన పేర్కొన్నారు.




### తెలంగాణలో విద్యావ్యవస్థ
# చిన్నాభిన్నం

**- ఎబివిపి మహాసభల్లో కేంద్రమంత్రి బండి సంజయ్**

హైదరాబాద్,తెలంగాణ దిశ : బీఆర్ ఎస్ పదేళ్ల పాలనలో, కాంగ్రెస్ రెండేళ్ల పాలన ఫలితంగా తెలంగాణలో ప్రభుత్వ విద్యా వ్యవస్థ చిన్నాభిన్నమైందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పాలనలో 6 వేల స్కూల్స్ మూసివేస్తే కాంగ్రెస్ పాలనలో వాటిని తెరవకపోగా ఒక్క ఏడాదిలోనే 1500 స్కూల్స్ మూసివేశారని చెప్పారు. ప్రతి విద్యార్థికి 5 లక్షల భరోసా కార్డు ఇస్తామని గాలికొదిలేశారని, ఫీజు రీయంబర్స్ మెంట్ రాక కాలేజీలు మూతపడుతున్నా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజు రీయంబర్స్ మెంట్ కోసం తాము మద్దతిచ్చినా కొన్ని కాలేజీ యాజమాన్యాలు మాత్రం ప్రభుత్వానికి భయపడి రాజీ పడుతున్నాయన్నారు.



### బీఆర్ఎస్ నన్ను ఘోరంగా
# అవమానించింది

**మండలిలో కవిత కంటతడి**

హైదరాబాద్,తెలంగాణ దిశ :ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడిన తర్వాత 2014లో జాగృతి ఆధ్వర్యంలో బతుకమ్మ నిర్వహించామని.. ఆ తర్వాత నుంచి తనపై ఆంక్షలు మొదలయ్యాయని ఎమ్మెల్సీ కవిత (ఖుజఔష్ఘు) అన్నారు. వ్యక్తి స్వేచ్ఛను ఎలా హరిస్తారనే బాధ, ఆవేదనతో ఈ మాటలు చెబుతున్నట్లు తెలిపారు. శాసన మండలిలో ఆమె మాట్లాడుతూ భావోద్వేగానికి గురై కంటతడి పెట్టుకున్నారు. "బీఆర్ఎస్‌లో ఏ బాధ్యత ఇచ్చినా మనస్ఫూర్తిగా పనిచేశా. పార్టీలో ప్రశ్నిస్తే నాపై కక్షగట్టారు. అక్కడే అంతర్గత ప్రజాస్వామ్యం లేకపోతే రాష్ట్రంలో ఎలా ఉంటుంది? పార్టీ నన్ను ఘోరంగా అవమానించింది. ఈడీ, సీబీఐలతో పోరాడేటప్పుడు నాకు అండగా నిలవలేదు. కేసీఆర్‌పై కక్షతో భాజపా నన్ను జైలులో పెట్టించింది. పార్టీ, ప్రభుత్వంలో జరిగిన అవినీతిని ప్రశ్నించా. అమరువీరుల స్తూపం మొదలు కలెక్టరేట్ల వరకు అన్ని నిర్మాణాల్లోనూ అవినీతి జరిగింది.

ఒక్క వర్షానికే సిద్దిపేటలో కలెక్టరేట్ కొట్టుకుపోయింది. తెలంగాణ ఉద్యమకారులకు పింఛను ఇవ్వాలని పార్టీలో కోరాను. అమరవీరులను బీఆర్ఎస్ ఎప్పుడూ గుర్తించలేదు. నీళ్లు, నిధులు, నియామకాలనూ పట్టించుకోలేదు. బోధన్ షుగర్ ఫ్యాక్టరీని తెరిపించాలని ఎన్నోసార్లు అడిగాను.



### కవిత వ్యాఖ్యల ఆధారంగా చర్యలు
# తీసుకోవాలి

**- రేవంత్ రెడ్డికి బిజెపి అధ్యక్షుడి సూచన**

హైదరాబాద్,తెలంగాణ దిశ : తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పార్టీ స్థాపించే అంశం ఆమె వ్యక్తిగతమని టీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు తెలిపారు. సోమ వారం హైదరాబాద్‌లో బీజేపీ అధ్య క్షుడు రాంచందర్ రావు మాట్లాడు తూ.. రాజకీయ పార్టీ పెట్టే స్వేచ్ఛ అందరికీ ఉంటుందని పేర్కొన్నారు. బీఆర్ఎస్, హరీష్‌రావు, కేటీఆర్‌పై కవిత ఆరోపణల ఆధారంగా ఎందుకు చర్యలు తీసుకోవట్లేదంటూ సీఎం రేవంత్ రెడ్డిని ఆయన సూటిగా ప్రశ్నించారు. అందుకు సంబంధించిన ఆధారాలు ఇవ్వడానికి కవిత సిద్ధంగా ఉన్నా.. చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా లేదన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య అంతర్గత ఒప్పందం కుదిరిందని ఆయన పేర్కొన్నారు. బీఆర్ఎస్‌ను కాపాడుతోంది..



### పోలవరం- నల్లమల్ల సాగర్ ప్రాజెక్టులను
# వ్యతిరేకిస్తున్నాం

**ఇంటర్ స్టేట్ రూల్స్‌కు వ్యతిరేకమని జీఆర్ఎంబీకి లేఖ రాశాం**
**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి**

హైదరాబాద్,తెలంగాణ దిశ : పోలవరం- నల్లమల్ల సాగర్ ప్రాజెక్టులను తాము అన్ని ఫోరమ్‌లలో వ్యతిరేకిస్తున్నామని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సంచలన వ్యాఖ్య లు చేశారు. మాజీ మంత్రి హరీశ్ రావు చూపిస్తున్న లేఖ ఈ ప్రాజెక్టులకు సంబంధించినది కాదని క్లారిటీ ఇచ్చారు. పోలవరం- నల్లమల్ల ఇంటర్ స్టేట్ రూల్స్‌కు వ్యతిరేకమని జీఆర్ఎంబీకి తామే లేఖ రాశామని ప్రస్తావించారు. తమ అభిప్రాయాన్ని జీఆర్ఎంబీ కూడా సమర్థించిందని గుర్తుచేశారు. సోమవారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడారు.



### కేటీఆర్ నియోజకవర్గం..
# మార్పు కోరుకుంటున్నారా..?

హైదరాబాద్,తెలంగాణ దిశ :తెలంగాణ రాష్ట్రంలో భారత రాష్ట్ర సమితి రెండుసార్లు అధికారంలోకి వచ్చింది. ముఖ్యమంత్రిగా రెండు పర్యాయాలు తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ పరిపాలించారు. రెండు పర్యాయాలు కూడా నాటి ముఖ్యమంత్రి కుమారుడు కేటీఆర్ కీలక శాఖలను పర్యవేక్షించారు. కేటీఆర్ సిరిసిల్ల నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఉద్యమం జరిగిన నాటి నుంచి ఇప్పటివరకు సిరిసిల్ల ఎమ్మెల్యేగా ఆయన కొనసాగుతున్నారు.సిరిసిల్ల ప్రాంతంలో కేటీఆర్‌కు బలమైన క్యాడర్ ఉంది. ఇక్కడ చేనేత కార్మికులకు ఆయన అనేక విధాలుగా ప్రభుత్వ పథకాలు అందే విధంగా కృషి చేశారు. ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో భారత రాష్ట్ర సమితి అధికారంలో లేదు. భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడిగా కేటీఆర్ కొనసాగుతున్నప్పటికీ.. ఫార్ములా ఈ కార్ రేసు లో ఆయన తీవ్రస్థాయిలో అభియోగాలు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే ఆయనను ఏసీబీ విచారించింది. 2023 నుంచి ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రంలో భారత రాష్ట్ర సమితి అనుకూల ఫలితాలను సాధించలేకపోయింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలైంది.

# మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ జెండా ఎగుర వేయాలి

### - మహిళా కాంగ్రెస్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ





**భువనగిరి, జనవరి 05, (తెలంగాణ దిశ)** :త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించే దిశగా మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని మహిళా కాంగ్రెస్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ పిలుపు నిచ్చారు. సోమవారం జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం నీలం పద్మ అధ్యక్షతన భువనగిరి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు అందరూ కలిసి నూతన సంవత్సరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన నెల వారి జిల్లా సమీక్ష సమావేశానికి జిల్లా ఇంచార్జీలు, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాళ్లు కృష్ణవేణి, రేష్మ బేగం, మౌనిక ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షమ పథకాలను గడప గడపకు తెలియజేయాలని కోరారు. బిజెపి, బిఆర్ఎస్ విమర్శలను తిప్పి కొట్టాలని సూచించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ పేరును తొలగిస్తూ కేంద్ర ప్రభుత్వ నిర్ణయం తీసుకోవడం సరైన నిర్ణయం కాదని అన్నారు. కోట్లాదిమంది నిరు పేదల జీవితాలను నిర్వీర్యం చేసే దిశగా మోడీ ప్రభుత్వం తీసుకొస్తున్న జీ రామ్ జీ బిల్లును రాష్ట్రాలతో చర్చించ కుండానే భారం మోపే విధంగా బిజెపి ప్రభుత్వం వ్యవహరించడం రాజ్యాంగ ఉల్లంఘనగా ఆమె అభివర్ణించారు. జీ రామ్ జీ తీసుకు రావడం ప్రజల ప్రాథమిక హక్కును లాక్కోవడమేనని అన్నారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం 2005 ప్రజల ఉద్యమాల ఫలితంగా రూపుదిద్దుకుందన్నారు. ప్రతి చేతికి పని, పనికి పూర్తి వేతనం అనే హామీని ఈ పథకం తీసుకొచ్చిందన్నారు. గ్రామీణ భారతంలో పని కోరుకునే వారికి చట్టబద్ధమైన హక్కును కల్పించిందన్నారు. దేశ వ్యాప్తంగా వంద రోజులు ఉపాధి హామీ ఇచ్చిందన్నారు. వికేంద్రీకృత పాలనను బలోపేతం చేసిందన్నారు. మహిళలు, భూమి లేని పేదలను శక్తివంతం చేసిందన్నారు. అమలు కాగల హక్కుల ద్వారా శ్రమ గౌరవాన్ని నిలబెట్టిందన్నారు. మహాత్మా గాంధీ పేరును తొలగించాలని నిర్ణయం పూర్తిగా భావజాలపరమైనదని ఆమె విమర్శించారు. గాంధీజీ శ్రమ, గౌరవం, సామాజిక న్యాయం పేదల పట్ల అపారమైన నమ్మకం ఉండేదనిన్నారు. మహాత్మా గాంధీ పేరు మార్పు గాంధీజీ విలువల పట్ల ఉన్న దీర్ఘకాల అసౌకర్యాన్ని ఆ నమ్మకాన్ని ప్రతిబింబించేలా చేస్తుందన్నారు. ప్రజా కేంద్రిత సంక్షమ చట్టంతో జాతిపితకు ఉన్న అనుబంధాన్ని తొలగించేందుకు ప్రయత్నం చేస్తున్నారని పద్మ దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వం దిగి రాకుంటే పెద్ద ఎత్తున నిరసనలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ మెంబర్లు, బ్లాక్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ పోటీలలో గోల్డ్ మెడల్ సాధించిన సలోమి



**కరీంనగర్, జనవరి 05, (తెలంగాణ దిశ)** :తెలంగాణ ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ పోటీలలో కాప్రాకు చెందిన కురినెల్లి సలోమి గోల్డ్ మెడల్ సాధించింది. గాజు రాయ్ దు అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ పోటీలు ఆర్గనైజర్ సురభి వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఆదివారం కరీంనగర్ లోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ పోటీలలో భాగంగా అండర్ 17 కుమిటీ విభాగంలో కాప్రాకు చెందిన కురునెల్లి సలోమి గోల్డ్ మెడికల్ కైవసం చేసుకుంది. సినీ ఫైట్ మాస్టర్ రవి, గ్రాండ్ మాస్టర్ సత్య శంకర్, మాస్టర్ చందన్ రావుల చేతుల మీదుగా గోల్డ్ మెడల్ తో పాటు సర్టిఫిట్, కప్ ను బహుకరించారు. ఈ సందర్భంగా సలోమీకి మాస్టర్లు అభినందనలు తెలిపారు.

## జస్టిస్ యశ్వంత్ వర్మ వ్యవహారం కీలక మలుపు

న్యూఢిల్లీ, : ఇంట్లో నోట్ల కట్టలు లభించిన ఘటనలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ వ్యవహారం కీలక మలుపు తిరిగింది. ఆయన అభిశంసన కోసం లోక్‌సభ సభ్యులు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని స్పీకర్ ఓం బిర్లా స్వీకరించారు.

ఈ ఉదంతంపై విచారణ కోసం ముగ్గురు సభ్యులతో కూడిన ఓ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఈ ప్యానెల్‌లో సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ అరవింద్ కుమార్, మద్రాస్ హైకోర్టు జస్టిస్ ఎమ్ఎమ్ శ్రీవాత్సవ, సీనియర్ న్యాయవాది బీవీ ఆచార్యులు సభ్యులుగా ఉన్నారు. అభిశంసన తీర్మానంపై ప్రతిపక్ష, పాలక పక్షానికి చెందిన 146 మంది సంతకం చేశారు. ఈ సందర్భంగా స్పీకర్ ఓం బిర్లా మాట్లాడుతూ అభిశంసన పక్రియ ప్రారంభం కావాల్సిందేనని అన్నారు.

# విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం అవసరం

### - మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి
### - జన విజ్ఞాన వేదిక సైన్స్ క్యాలెండర్ ఆవిష్కరణ...



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 05 : (తెలంగాణ దిశ)** :విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, తర్కబద్ధమైన ఆలోచన విధానం పెంపొందించడంలో జన విజ్ఞాన వేదిక లాంటి సంస్థల పాత్ర అత్యంత కీలకం అని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రూపొందించిన సైన్స్ క్యాలెండర్ ను సోమవారం కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ శాస్త్రీయ దృక్పథం లేని సమాజం ముందుకు సాగదు.అంధ విశ్వాసాలు, మూఢనమ్మకా లు తొలగించాలంటే విజ్ఞానం పై అవగాహన పెరగాలి అని స్పష్టం చేశారు. విజ్ఞానం పుస్తకాలకే పరిమితం కాకుండా ప్రజల రోజువారీ జీవితంలో భాగం కావాలని, ముఖ్యంగా విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వం, తర్కబద్ధమైన ఆలోచన పెరిగితేనే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని పేర్కొన్నారు. సైన్స్ క్యాలెండర్‌లోని అంశాలు చిన్నారుల నుంచి పెద్దల వరకు అందరికీ విజ్ఞాన సందేశం ఇచ్చేలా ఉన్నాయి. ఇలాంటి ప్రయత్నాలు సమాజాన్ని చైతన్యవంతం చేస్తాయి అని కలెక్టర్ తెలిపారు. ప్రజల్లో శాస్త్రీయ చైతన్యం కోసం జన విజ్ఞాన వేదిక చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని ప్రశంసించారు. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ ప్రజల్లో శాస్త్రీయ దృక్పథన్ని పెంపొందించడమే జన విజ్ఞాన వేదిక ప్రధాన లక్ష్యమన్నారు. అంధ విశ్వాసాలు, మూఢనమ్మకాలపై పోరాటానికి విజ్ఞానమే ఆయుధం అని అన్నారు. సైన్స్ క్యాలెండర్‌ను కేవలం తేదీల కోసం కాకుండా, ప్రతి రోజు ఒక విజ్ఞాన ఆలోచన, ఒక తర్కబద్ధమైన సందేశం ప్రజలకు చేరాలనే ఉద్దేశంతో రూపొందించామ ని తెలిపారు. పిల్లలు ప్రశ్నించాలి,ఆలోచించాలి. ప్రశ్నించని సమాజం ముందుకు సాగదని పేర్కొన్నారు. అందుకే విద్యార్థులు, యువతను కేంద్రంగా చేసుకొని కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక చెకుముకి ఎడిటర్ ఆనంద్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.శ్రీనివాస్, మేడ్చల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తోట శ్రీనివాస్, ఎస్. బురాన్, సీనియర్ నాయకులు మల్లయ్య చారి, శంకర్, సిహెచ్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలి

### - శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధిపై సమీక్ష సమావేశంలో అడిషనల్ కమిషనర్ శ్రీజన







**శేరిలింగంపల్లి, జనవరి 05, (తెలంగాణ దిశ)** : అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలని అడిషనల్ కమిషనర్ జి. శ్రీజన కోరారు. సోమవారం శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధిపై శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో శ్రీజనతో పాటు శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ బోర?డే, సూపరింటెండెంటింగ్ ఇంజనీర్ శంకర్, డిప్యూటీ కమిషనర్ ప్రశాంతి, శశిరేఖ, కృష్ణ మోహన్ రెడ్డి, నర్సింగ్, ప్రదీప్ తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లిలో నెలకొన్న పలు సమస్యలు, చేపట్టవలసిన అభివృద్ధి పనులపై సమీక్షంచారు. ఈ సందర్భంగా శ్రీజన మాట్లాడుతూ అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. సమిష్టి కృషితో శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై చర్చించారు. పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల మౌలిక వసతులు ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు.

# నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్ పై ఎంపిక చేసిన ప్రాంతాలలో ఆరోగ్య శిబిరాలు

### - నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ చంద్రకళ







**కుషాయిగూడ, జనవరి 05, (తెలంగాణ దిశ)** :నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్ (ఎన్ సిడిఎస్) పై ఎంపిక చేసిన ప్రాంతాలలో ఆరోగ్య శిబిరాల ను నిర్వహించాలని నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ చంద్రకళ సూచించారు. సోమవారం కుషాయిగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగిన ఏఎన్ఎం ఆశ వర్కర్ల సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్ ప్రోగ్రాంపై అవగాహన కల్పించారు. నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్ అంటే ఒక వ్యక్తి నుండి మరొకరికి నేరుగా వ్యాపించని దీర్ఘకాలిక వ్యాధులని వివరించారు. ముఖ్యంగా వీటిలో గుండె జబ్బులు, క్యాన్సర్, డయాబెటిస్, దీర్ఘకాలిక శ్వాసకోశ వ్యాధులు, మూత్రపిండాల వ్యాధులు, మెదడు సంబంధిత సమస్యలు (పార్కిన్సన్స్, అల్జీమర్స్) వంటివి ప్రధానమైనవన్నారు. పొగాకు వాడకం, అనారోగ్యకరమైన ఆహారం, శారీరక శ్రమ లేకపోవడం, అధిక మద్యపానం వంటి జీవనశైలి కారణాల వల్ల ఇవి వస్తాయని ఈమె తెలిపారు. వీటికి సరైన జీవనశైలి మార్పులు, చికిత్స అవసరమన్నారు.ఇందులో భాగంగా వాడవాడలా ఎంపిక చేసిన ప్రాంతాల్లో ఈ వ్యాధులపై ఆరోగ్య శిబిరాలు నిర్వహించాలని ఆదేశించా రు. ఈ శిబిరాల్లో 30 సంవత్సరాలు పైబడిన వారందరికీ వ్యక్తులకు విధిగా బీపీ,షుగర్ , బ్రెస్ట్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ , ఓరల్ క్యాన్సర్ స్క్రీనింగ్ చేయాలని సూచించారు. బస్తీలలో ఇంటింటికి వచ్చే ఆశా వర్కర్లకు ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కుషాయిగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ రమాదేవి, డాక్టర్ సుప్రియ, డాక్టర్ విజయ రాణి, డాక్టర్ గీత, డాక్టర్ మధులిక, డాక్టర్ ప్రమోద్, డాక్టర్ ప్రసన్న, హాస్పిటల్స్ సిబ్బంది కవిత, సుశీల, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# మై ఫీల్ హెూమ్స్ కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### - కాంగ్రెస్ పార్టీ ఏఎస్ రావు నగర్ డివిజన్ అధ్యక్షుడు కేశెట్టి ప్రసాద్







**ఏఎస్ రావునగర్, జనవరి 05, (తెలంగాణ దిశ)** :ఏఎస్ రావునగర్ డివిజన్ పరిధిలోని మై ఫీల్ హెూమ్స్ కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ ఏఎస్ రావు నగర్ డివిజన్ అధ్యక్షుడు కేశెట్టి ప్రసాద్ అన్నారు. సోమవారం మై ఫీల్ హెూమ్స్ కాలనీ అధ్యక్షులు నర్సారెడ్డి కాలనీ ప్రధాన కార్యదర్శి కొండల్ రెడ్డిల ఆహ్వానం మేరకు మై ఫీల్ హెూమ్స్ కు వెళ్లి వారి కాలనీ సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీలో పర్యటించారు. కాలనీవాసులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అలాగే జై జవాన్ కాలనీ వైస్ ప్రెసిడెంట్ జివిఎన్ రావుకు సర్జరీ జరిగిందని తెలుసుకుని వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఏఎస్ రావునగర్ డివిజన్ సీనియర్ నాయకులు సాహెబ్, సలీం, రహమతుల్లా, వారియర్ జానీ భాష, ముత్తు, దస్తగిరి, పిఎస్. నారాయణ, జెవి. రామయ్య, ప్రభాకర్, ప్రభాస్ తదితరులు పాల్గొన్నారు.

# అడవి తల్లిబాటకు శ్రీకారం

విశాఖపట్టణం, : ఆ ప్రాంతాల ప్రజలు ఎన్నేళ్లుగా ఎదురుచూస్తున్న సౌకర్యం చివరికి వారి గడపకు రానున్న సమయం ఆసన్నమైంది. కొండలు, అడవులు, లోయల మధ్య ఉంటూ రోడ్డు అనే మాట విని కూడా చూడని గిరిజన ఆవాసాల జీవితం ఇక పూర్తిగా మారబోతోం ది. ఒక నిర్ణయం, ఒక ప్రణాళిక ఇప్పుడు వారిని అభివృద్ధి దిశగా నడిపించబోతుంది. ఈ ప్రణాళిక పూర్తయ్యే సరికి, ఆ ప్రాంతాల ప్రజలకు ఇది నిజమైన పండుగవలె మారనుంది. ఇంతకు ఆ నిర్ణయం తీసుకున్నది ఎవరో కాదు ఏపీ డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్. 'అడవి తల్లి బాట' రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ గిరిజన ప్రాంతాల్లో రహదారి పనుల పురోగతిపై ఉన్నతాధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇందులో 'అడవి తల్లి బాట' పేరుతో చేపట్టిన నూతన రహదారుల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

# టాటా చేతికి అరకు కాఫీ

విజయనగరం, : అరకు కాఫీకి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు దక్కేలా ఏపీ ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. అంతర్జాతీయ స్థాయిలో ప్రతి ఒక్కరికీ చేరువ చేయడమే కాకుండా.. మార్కెటింగ్ సదుపాయం కల్పించేలా ప్రతిష్టాత్మక సంస్థలతో ఒప్పందాలు చేసుకుంది ఏపీ ప్రభుత్వం. ఏపీ సీఎం చంద్రబాబు సమక్షంలో ఈ కీలక ఒప్పందాలు జరిగాయి. ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా పాడేరులో జరిగిన కార్యక్రమానికి చంద్రబాబు హాజరైన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధికి సంబంధించి ఒప్పందాలు జరిగాయి. ముఖ్యంగా గిరిజనుల జీవనోపాధి, అటవీ ఉత్పత్తుల అమ్మకం, పర్యాటక రంగాన్ని పెద్ద ఎత్తున ప్రోత్సహించడం వంటి 21 అంశాల్లో ఈ ఒప్పందాలు జరిగాయి. ప్రధానంగా అరకు కాఫీ బ్రాండ్ అంతర్జాతీయంగా విస్తరించేందుకు, మార్కెటింగ్ కోసం దిగ్గజ సంస్థ టాటా కంపెనీ జిసిసి తో ఒప్పందం చేసుకుంది.అరకు కాఫీ ఇప్పటికే అంతర్జాతీయ గుర్తింపు సాధించింది. ఐక్యరాజ్యసమితి నుంచి సైతం ప్రశంసలు అందుకుంది. చింతపల్లి ప్రాంతంలో రెడ్ చెర్రీ రిఫైనింగ్, ప్రాసెసింగ్ యూనిట్ నెలకొల్పడానికి సబ్ కో సంస్థ ముందుకొచ్చింది.

# సంపాదకీయం

## స్వదేశీ ప్రచారం

శక్తివంతమైన, అభివృద్ధి చెందిన భారత్‌కు.. స్వయంసమృద్ధి చెందిన భారతదేశమే పునాది. రక్షణ, సాంకేతికత, ఇంధన, అంతరిక్షంతో పాటు తయారీ రంగాల్లో పురోగతి 2047 నాటికి మనల్ని అభివృద్ధి చెందిన భారత్‌గా నిలుపుతుంది'ఇటీవల 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ.. ఆత్మనిర్భర్ భారత్, మేకిన్ ఇండియా వంటి కార్యక్రమాలను నొక్కిచెబుతూ చేసిన వ్యాఖ్యలివి. యువత స్వదేశంలోనే జెట్ ఇంజిన్లు, సెమీకండక్టర్ చిప్స్, ఇతర సాంకేతిక ఉత్పత్తులను అభివృద్ధి చేయాలని కోరుతున్నా. తద్వారా మనం స్వయంసమృద్ధి సాధించగలం" అని అన్నారు. స్వయంసమృద్ధి అంటే, కేవలం దేశానికే పరిమితం కాదని.. ఇతర దేశాలతో పరస్పర సహకారం కొనసాగిస్తూ శక్తిసామర్థ్యాలను, స్వయంప్రతిపత్తిని పెంపొందించుకోవడమని కూడా అన్నారు. కార్లు, ఫోన్ల తయారీ నుంచి వస్త్రాలు, ఆహార భద్రత వరకూ భారత్ గత కొన్నేళ్లుగా అద్భుతమైన పురోగతి సాధించింది. అయితే, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో గందరగోళ పరిస్థితులు, భారత్‌పై అమెరికా 50 శాతం సుంకాల విధింపు వంటి వాటి కారణంగా, 'స్వదేశీ' ప్రచారం ఊపందుకుంటోంది. వ్యవసాయం, మైనింగ్, ఇనుము, ఉక్కు, వాహనాల విడిభాగాలు, పారిశ్రామిక యంత్రాలు, ఫర్నిచర్, తోలు, పాదరక్షల తయారీ, దేశీయ రక్షణ రంగ ఉత్పత్తులు, ఐటీ, ఇతర డిజిటల్ సేవల రంగాల్లో భారత్ స్వావలంబన సాధించింది. కానీ, ఇంకా విదేశీ ముడి పదార్థాలు, టెక్నాలజీ, రీసర్చ్‌పై ఆధారపడిన అనేక రంగాలున్నాయి. మొబైల్ ఫోన్లు, అత్యాధునిక ఎలక్ట్రానిక్ పరికరాల తయారీకి అవసరమైన సెమీకండక్టర్ చిప్స్ వంటి హైటెక్ ముడి వస్తువులను భారత్ దిగుమతి చేసుకుంటోంది. అంతేకాకుండా.. చైనా సాంకేతిక నైపుణ్యం, సరసమైన ధరల కారణంగా భారత్ ఈ వస్తువుల కోసం చైనాపై ఎక్కువగా ఆధారపడుతోంది. ఈ సెమీకండక్టర్, ఎలక్ట్రానిక్స్ రంగంలో స్వావలంబన సాధించే దిశగా భారత్ ఇప్పటికే విధానపరమైన నిర్ణయాల విషయంలో చొరవ తీసుకుంది. మేక్ ఇన్ ఇండియా, ఇండియా సెమీకండక్టర్ మిషన్, ప్రొడక్ట్ లింక్డ్ ఇన్సెంటివ్ వంటి స్కీముల ద్వారా భారత్‌లో సెమీకండక్టర్లు, ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తికి అనువైన వాతావరణాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ముడి పదార్థాలు/వస్తువుల లభ్యత గురించి ఎలిస్టా కన్స్యూమర్ ప్రొడక్ట్స్ సీఎండీ సాకేత్ గౌరవ్ మాట్లాడుతూ, "మేం స్మార్ట్ టీవీలను తయారుచేస్తాం. వాటిలో వినియోగించే ముఖ్యమైన విడిభాగాలను విదేశాల నుంచి దిగుమతి చేసుకోవాలి. మా ఉత్పత్తులలో వినియోగించే అనేక భాగాలను ఇప్పటికీ దిగుమతి చేసుకుంటున్నాం. అవి భారత్‌లో తయారవడం లేదు" అని చెప్పారు. ఎలిస్టా కంపెనీ ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లోని కడపలో రూ. 250 కోట్లతో మాన్యుఫాక్చరింగ్ యూనిట్‌ను ప్రారంభించింది."అలాగే భారతీయ బ్రాండ్లు ఎదుర్కొంటున్న ప్రధాన సవాళ్లలో ఒకటి ఏంటంటే.. ఇక్కడ తయారైన వస్తువులు నాణ్యత పరంగా బాగున్నప్పటికీ, మన వినియోగదారులు విదేశీ బ్రాండ్లనే ఇష్టపడతారు" అని సాకేత్ గౌరవ్ అన్నారు. అయితే, రానున్న ఐదేళ్లలో సెమీకండక్టర్స్, ఎలక్ట్రానిక్స్ రంగంలో భారత్ స్వయంసమృద్ధి సాధిస్తుందని కూడా ఆయన అన్నారు."ఐదు నుంచి ఆరేళ్లలో ముఖ్యమైన విడిభాగాలను ఇక్కడే తయారు చేయగలమని ఆశిస్తున్నా. ప్రస్తుతం, అందుకు అవసరమైన టెక్నాలజీ, ప్రాసెస్ చేసేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు లేవు" అని సాకేత్ గౌరవ్ చెప్పారు."భారత్‌లో తయారైన ఉత్పత్తులు విదేశీ బ్రాండ్ల కంటే తక్కువ ధరకే లభిస్తాయి. కానీ, వినియోగదారులు విదేశీ బ్రాండ్లనే ఇష్టపడుతున్నారు."ఎలక్ట్రిక్ వాహనాల బ్యాటరీల నుంచి టర్బైన్ల వరకు, పర్మినెంట్ మాగ్నెట్స్, లైటింగ్, రాడార్ వ్యవస్థలు, ఎలక్ట్రానిక్ యుద్ధ పరికరాలు, అనేక ఇతర రోజువారీ నిత్యవసరాలతో సహా అనేక ఉత్పత్తుల తయారీకి అవసరమైన రేర్ ఎర్త్ మెటీరియల్స్ కోసం భారత్ దిగుమతులపైనే ఆధారపడుతోంది. భారత్ తనకు అవసరమైన రేర్ ఎర్త్ మెటీరియల్స్‌లో దాదాపు 99 శాతం దిగుమతి చేసుకుంటోంది. అందుకు చైనాపైనే ఎక్కువగా ఆధారపడి ఉంది. భారత్‌లో రేర్ ఎర్త్ మెటీరియల్స్‌ను రీసైక్లింగ్ చేసే అతిపెద్ద కంపెనీల్లో ఒకటైన అటెరో సీఈవో, కంపెనీ సహ వ్యవస్థాపకులు నితిన్ గుప్తా మాట్లాడుతూ, "భారత్ ప్రస్తుతం 99 శాతం రేర్ ఎర్త్ మెటీరియల్స్‌ను దిగుమతి చేసుకుంటోంది. కానీ, ఈ పరిశ్రమ పురోగతికి అనువైన వ్యవస్థను అభివృద్ధి చేసినట్లయితే.. భారత్ 70 శాతం అవసరాలను రీసైక్లింగ్ ద్వారా తీర్చుకోవచ్చు" అని అన్నారు. అటెరో కంపెనీ ఇటీవల తన సామర్థ్యాన్ని 300 టన్నుల నుంచి 30 వేల టన్నులకు పెంచుకుంది."చాలా ముఖ్యమైన ఉత్పత్తుల తయారీలో రేర్ ఎర్త్ మెటీరియల్స్ చాలా కీలకం. భారత్ ఈ విషయంలో స్వయంసమృద్ధి సాధించే దిశగా చర్యలు చేపట్టాల్సి ఉంది. భారత్‌లోనూ రేర్ ఎర్త్ మెటీరియల్స్ నిల్వలు ఉన్నాయి, కానీ ప్రస్తుతం వాటి మైనింగ్ జరగడం లేదు. ప్రపంచంలోని మొత్తం రేర్ ఎర్త్ మెటీరియల్స్‌లో 99 శాతం చైనా నుంచే వస్తున్నాయి, ఈ విషయంలో భారత్ ఇప్పటివరకూ పెద్దగా చేసిందేమీ లేదు" అని నితిన్ గుప్తా అన్నారు."రీసైక్లింగ్ హబ్‌గా మారడం ద్వారా భారత్ తన అవసరాలను తీర్చుకునే దిశగా ముందుకెళ్లొచ్చు. మనం మార్కెట్‌లో పోటాపోటీ ధరకు రీసైకిల్ చేయగలం, కానీ అది భారీ స్థాయిలో జరగాల్సిన అవసరముంది."అయితే, కేవలం రీసైక్లింగ్ ద్వారానే భారత్ అవసరాలు తీరతాయా? అనేదే ఇక్కడి ప్రశ్న. విషయంలో నితిన్ గుప్తా ఆశావహంగానే ఉన్నారు.. 2025 ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో, భారత్ 9.74 లక్షల టన్నుల డీఏపీ (డైఅమ్మోనియం ఫాస్ఫేట్)ను దిగుమతి చేసుకుంది. గత ఆర్థిక సంవత్సరంలో డీఏపీ మొత్తం దిగుమతులు దాదాపు 45.7 లక్షల టన్నులు. యూరియా దాదాపు 56 లక్షల టన్నులు. ఎరువుల తయారీలో ఇది చాలా కీలకం. దేశీయంగా అవసరమైన ఖనిజాల కొరతతో పాటు అభివృద్ధి చెందిన మైనింగ్, ప్రాసెసింగ్ వ్యవస్థ లేకపోవడం. లిథియం, కోబాల్ట్, మెగ్నీషియం, నికెల్ వంటి ముఖ్యమైన ఖనిజాలకు ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ ఉంది. అయితే, ఈ కీలకమైన ఖనిజ నిల్వలు భారత్‌లో పరిమితంగానే ఉన్నాయి. లేదంటే నిల్వలు ఉన్నప్పటికీ.. మైనింగ్ సాధ్యమయ్యే పరిస్థితి లేదు. ఆర్థిక వ్యవహారాల విశ్లేషకులు, జర్నలిస్ట్ నరేంద్ర తనేజా మాట్లాడుతూ, "భారతీయ పరిశ్రమలు ముడి చమురు, పెట్రోకెమికల్స్ దిగుమతులపై ఆధారపడి ఉన్నాయి. పెట్రోకెమికల్స్‌పై ఆధారపడని రంగం దాదాపుగా అరుదు. కానీ, ఈ అవసరాలన్నింటికీ భారత్ దాదాపుగా దిగుమతులపైనే ఆధారపడుతోంది. భారత్‌లో ముడిచమురు నిల్వలు లేవని కాదు, కానీ అవి ఉన్నచోట్ల వాటిని వెలికితీయడంలోనూ సవాళ్లున్నాయి" అని అన్నారు. భారత్ దేశీయ రక్షణ రంగ ఉత్పత్తిని ప్రోత్సహించినప్పటికీ, రక్షణ పరమైన అవసరాల కోసం ఇప్పటికీ ఇతర దేశాల దిగుమతులపై ఆధారపడి ఉంది. యుద్ధ విమానాల నుంచి జలాంతర్గాముల వరకు, ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్‌ను కూడా భారత్ విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటోంది. 2023 గణాంకాల ప్రకారం, భారత్ తన రక్షణ బడ్జెట్‌లో 36 శాతం దిగుమతులపైనే ఖర్చు చేసింది. జెట్ ఇంజిన్లు, రాడార్ల వంటి హైటెక్ పరికరాలను భారత్ ఇప్పటికీ దిగుమతుల ద్వారానే సమకూర్చుకుంటోంది. ఇంకా, అధునాతన ఆయుధాల కోసం కూడా విదేశాలపై ఆధారపడుతోంది భారత్ దేశీయంగానూ రక్షణ రంగ ఉత్పత్తిని పెంచింది.

# చెత్తకుండీని తలపిస్తున్న అన్నపూర్ణ క్యాంటీన్ కంటైనర్

## నేతాజీనగర్ చౌరస్తాలో అధ్వానంగా అన్నపూర్ణ క్యాంటీన్ - రోడ్డు మీదే వడ్డింపు..., రోడ్డు మీదే భోజనాలు








**కాప్రా, జనవరి 05, (తెలంగాణ దిశ) :** నేతాజీ నగర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన అన్నపూర్ణ క్యాంటీన్ కంటైనర్ చెత్తకుండీని తలపిస్తుంది. పేదలకు రూ ఐదులకే నాణ్యమైన భోజనం అందించాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన అన్నపూర్ణ క్యాంటీన్ కంటైనర్ అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారింది. ఇక్కడి నుంచి కంటైనను తరలించేందుకు కాంట్రాక్టర్ దానిని పెకిలించి వదిలి వేశాడు. తలుపుకు తాళం లేకపోవడంతో చెత్తాచెదారం పేరుకుపోయింది. దీంతో ఇక్కడ నిత్యం రూ. 5 లకే భోజనం అందించే నిర్వాహకులు రోడ్డుపైనే కూర్చుని వడ్డిస్తున్నారు. నిత్యం వేలాది వాహనాలు రాకపోకల సాధించే చౌరస్తాలో దుమ్ము దూళి మధ్య వడ్డింపుతో పాటు భోజనాలు చేస్తున్నారు. గత కొన్ని నెలలుగా ఇదే తంతు జరుగుతున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారు. నిత్యం అటు నుంచి అధికారులు, ప్రజాప్రతినిధులు రాకపోకలు సాగిస్తున్న అన్నపూర్ణ క్యాంటీన్ పట్టించుకోకపోవడంపై స్థానికంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కూలీ పనులకు వెళ్లే వందలాదిమంది కార్మికులు ఇదే అడ్డాపై నిత్యం కూలీ పనుల కోసం వేచి చూస్తుంటారు. ఒక్కో రోజు పని దొరకకపోవడంతో రూ. 5 లకే భోజనం చేసి వెళుతున్నారు. ఇంత ప్రాముఖ్యత ఉన్న నేతాజీ నగర్ చౌరస్తాలో అన్నపూర్ణ క్యాంటీన్ కంటైనర్ శిథిలావస్థకు చేసుకొని రోడ్డుమీద పేదలు భోజనం చేస్తున్నా ప్రజాప్రతినిధులు అధికారులు స్పందించడం లేదని సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి నూతన అరుణ పూర్ణ క్యాంటీన్ ఏర్పాటు చేయాలని, పేదలు భోజనం చేసేందుకు అవసరమైన షెడ్డు నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు

# రైతులకు ఇబ్బంది పెడితే చర్యలు తప్పవు

**జయశంకర్,తెలంగాణ దిశ :** రైతులను ఇబ్బందిపెడితే కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సీఎస్ రామ కృష్ణా రావు, ఇతర కార్యదర్శులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భూ భారతి దరఖాస్తుల తిరస్కారానికి సరైన కారణాలు చూపాలన్నారు. ఆగస్టు 15 నాటికి అన్ని దరఖాస్తులు పరిష్కరించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో పేదవాడికి ఏసమస్యా రాకూడదని స్పష్టం చేశారు. లబ్దిదారులకు దగ్గరలోని రీచ్ ల నుండి ఉచిత ఇసుక ఇవ్వాలని పేర్కొన్నారు.

తెలంగాణ ప్రజల ఆలోచనలు, ఆకాంక్షలకు అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రూపుదిద్దుకున్న భూభారతి చట్టం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, పకడ్బందీగా అమలు చేయాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లదేనని మంత్రి స్పష్టం చేశారు. భూ సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన అద్భుతమైన భూ భారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసినప్పుడే దాని ఫలితాలు సామాన్యులకు అందుతాయని అన్నారు. మూడు దఫాలుగా నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించడానికి సామాన్యులను ముఖ్యంగా రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవని, సస్పెండ్ చేయడానికైనా వెనుకాడబోమని హెచ్చరించారు. క్షేత్రస్థాయిలో రైతులను ఇబ్బంది పెడితే చర్యలు తప్పవని, సమస్యలు పునరావృతం కాకుండా చూడాలని కలెక్టర్లకు సూచించారు. రెవెన్యూ సదస్సుల్లో 8.65 లక్షల దరఖాస్తులు వచ్చాయని ఇందులో ప్రధానంగా సాదాబైనామా, సర్వేనెంబర్ మిస్సింగ్, అసైన్డ్ ల్యాండ్ , అసైన్డ్ ల్యాండ్ రెగ్యులరైజేషన్, సక్సెషన్ కు సంబంధించి సుమారు 6 లక్షల దరఖాస్తులు వచ్చాయని వీటిని ఐదు విభాగాలుగా విభజించి ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలన జరిపి ఆగస్టు 15వ తేదీలోగా పరిష్కరించాలన్నారు. సాదాబైనామాల అంశం ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉందని కోర్టు తీర్పుకోసం వేచిచూడకుండా దరఖాస్తులను పరిశీలించి పరిష్కారం కోసం సిద్ధం చేసుకోవాలన్నారు. జిల్లాల్లోని అసైన్డ్‌ల్యాండ్, లబ్దిదారుల వివరాలను ఈ నెల 30వ తేదీ లోగా ప్రభుత్వానికి పంపించాలని కలెక్టర్లకు సూచించారు. దరఖాస్తుల సంఖ్యను తగ్గించుకోవడానికి ఇష్టం వచ్చిన రీతిలో తిరస్కరించకూడదని, తిరస్కారానికి గల కారణాలను లిఖిత పూర్వకంగా స్పష్టంగా దరఖాస్తుదారునికి తెలియజేయాలని సూచించారు. ఇందుకు సంబంధించి రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఈ నెల 27వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా జీపీవోలకు , జె ఎన్ టి యు ఆధ్వర్యంలో లైసెన్స్ డ్ సర్వేయర్లకు పరీక్ష నిర్వహిస్తున్నామని ఇందుకు అవసరమైన ఏర్పాట్లను పకడ్బందీగా చేసి పరీక్ష సజావుగా నిర్వహించాలన్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో పేదవానికి ఏ సమస్య రాకూడదు పేదవాని సొంతింటి కల నిజం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మణానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. మెస్త్రి ధరలు, చెల్లింపులు, ఇసుక, సిమెంట్, ఇనుము విషయంలో ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏలాంటి సమస్య రాకుండా చూడాలని తెలిపారు. అలాగే ధరల నియంత్రణ కమిటీ చురుగ్గా పనిచేసేలా కలెక్టర్లు నిత్యం పర్యవేక్షించాలన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం అవసరమైన ఇసుకను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని , ఇది సరైన విధంగా లబ్దిదారులకు అందేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలన్నారు. లబ్దిదారులపై రవాణా భారం అధికంగా పడకుండా వీలైనంత దగ్గరలో ఇసుక అందేవిధంగా చూడాలన్నారు. బేస్‌మెంట్ నిర్మాణం కోసం అక్కడక్కడ అందుబాటులో ఉన్న మట్టిని తీసుకెళ్తున్న లబ్దిదారులపై పోలీసులు కేసులు నమోదుచేయడం సరైన చర్య కాదని ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా కలెక్టర్లు, ఎస్పీలు చర్యలు తీసుకోవాలన్నారు. నిరుపేదలైతే ఇల్లు కేటాయించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులున్నా కూడా ప్రతి చెల్లింపులు జరుపుతున్నామని అయితే సాంకేతిక సమస్యలతో కొంతమంది లబ్దిదారుల ఖాతాలో డబ్బులు జమ కావడం లేదని ఇటువంటి సమస్యలను గుర్తించి లబ్దిదారునికి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. రెండు పడక గదుల ఇండ్లకు సంబంధించి స్పెషల్ డ్రైవ్ నిర్వహించి అర్హులైన లబ్దిదారులకు కేటాయించాలన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గురుకుల పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, నాణ్యమైన భోజనం, విద్య అందించేందుకు కృషి చేయాలని అన్నారు ఎంవిద్యార్థుల బాగోగులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని అదనపు కలెక్టర్లు పరిశీలించాలని తెలిపారు.




# గ్రామీణ 'ఉపాధి'పై మోడీ సర్కార్ నిర్లక్ష్యం

**- నిధులు ఇవ్వకుండా మీనమేషాలు**

**- జాప్యంపై స్టాండింగ్ కమిటీ ఆగ్రహం**

న్యూఢిల్లీ : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పట్ల కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలబిస్తున్న నిర్లక్ష్య ధోరణి మరోమారు తేటతెల్లమైంది. బడ్జెట్‌లో కేటాయించిన అరకొర నిధులను కూడా సకాలంలో మంజూరు చేయకుండా మీనమేషాలు లెక్కిస్తోంది. దీంతో ఉపాధి కార్మికులకు చెల్లించాల్సిన వేతనాలు, సామగ్రి బిల్లులకు తీవ్ర జాప్యం జరుగుతోంది. దీనిపై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కార్మికులకు వేతనాల చెల్లింపులో జరుగుతున్న జాప్యాన్ని నివారించేందుకు వెంటనే పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖకు సూచించింది. సామగ్రి కొనుగోలుకు సంబంధించి తాను అడిగిన ప్రశ్నకు మంత్రిత్వ శాఖ సమాధానం దాటవేయడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇంతటి ముఖ్యమైన విషయాన్ని విస్మరించడమేమిటని నిలదీసింది. ఈ మేరకు కాంగ్రెస్ సభ్యులు సప్తగిరి ఉలాకా నేతృత్వంలోని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సోమవారం పార్లమెంటుకు నివేదిక సమర్పించింది. 2025-26 సంవత్సరానికి సంబంధించిన బడ్జెటరీ కేటాయింపులపై కమిటీ ఇచ్చిన నివేదిక ప్రకారం%ొ%కార్మికులకు రూ. 12,219.18 కోట్ల వేతనాలు పెండింగులో ఉన్నాయి. సామగ్రి కొనుగోలుకు సంబంధించి రూ. 11,227.09 కోట్లు చెల్లించాల్సి ఉంది. ప్రస్తుత బడ్జెట్‌లో బకాయిలు 27.26 శాతంగా ఉన్నాయి. అంటే కేటాయించిన నిధులలో నాలుగో వంతు నిధులను గత సంవత్సరపు బకాయిల చెల్లింపులకే ఖర్చు చేయాల్సి ఉంటుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరపు వాస్తవ బడ్జెట్ రూ. 62,553.73 కోట్లు. బకాయిల చెల్లింపులో జాప్యం కారణంగా డిమాండ్‌కు అనుగుణంగా పథకాన్ని అమలు చేయడం కష్టమవుతుందని కమిటీ తెలిపింది. వేతనాలు, సామగ్రి కింద కేంద్ర ప్రభుత్వ వాటా నిధులను వెంటనే విడుదల చేయాలని, రాష్ట్ర ప్రభుత్వాలతో సమన్వయాన్ని పటిష్టవంతం చేసుకోవాలని, బకాయిల చెల్లింపులో ఇకపై ఎలాంటి జాప్యం జరగకుండా సమర్ధవంతమైన చర్యలు చేపట్టాలని కమిటీ తన నివేదికలో సూచించింది.

# కొంప ముంచుతున్న డేటింగ్ యాప్స్..




**హైదరాబాద్,తెలంగాణ దిశ :** ప్రస్తుతం డేటింగ్ యాప్‌లు ఎక్కువగా ఉంటున్నాయి. ఇందులో తెలియని వ్యక్తులతో డేటింగ్ చేస్తుంటారు. చివరకు ఇదే కొంపముంచుతుంది. తాజాగా ఇలాంటి ఘటనే హైదరాబాద్‌లో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. ఎల్‌జీబీటీ డేటింగ్ యాప్ ద్వారా హైదరాబాద్‌కు చెందిన ఓ 65 ఏళ్ల వ్యక్తి ఓ యువకుడితో మాట్లాడా డు. మొదట్లో చాటింగ్ చేసుకునే వారు. ఆ తర్వాత ఓ హోటల్‌లో ఇద్దరు కలిశారు. వీరిద్దరూ కలిసి నగ్నంగా ఉన్న సమయంలో మరో ఇద్దరు వ్యక్తులు వీరి ఫొటోలు తీసి బెదిరించారు. 65 ఏళ్ల వ్యక్తి నుంచి డబ్బులు వసూలు చేశారు. ఎన్ని సార్లు ఇచ్చినా మళ్లీ అడగడంతో ఆ వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసుల కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ముగ్గురు నిందితులను అరెస్టు చేశారుప్రస్తుతం హైదరాబాద్‌లో ఇలాంటి కేసులు పెరుగుతున్నాయి. ఇలాంటి డేటింగ్ యాప్‌లో కలిసి మోసం చేస్తున్నారు. ఎక్కువగా స్వలింగసంపర్కుల మధ్య ఇలాంటివి జరుగుతున్నాయి. సాధారణంగా ఈ ఎల్‌జీబీటీ యాప్స్‌లో లెస్బియన్, గే, బైసెక్సువల్, ట్రాన్స్‌జెండర్స్ ఉంటారు. ఇందులో ఎవరైతే ధనికులు ఉంటారో వారినే టార్గెట్ చేసి మోసం చేస్తున్నారు. వీరికి ఈయాప్స్ ద్వారాదగ్గర అయ్యి ముగ్గు లోకి దించుతున్నారు. ఆ తర్వాత వారిని హోటల్స్, ఫామ్ హౌస్‌లకు పిలిచి మత్తులోకి దించి నగ్న ఫొటోలు తీస్తున్నారు. ఇటీవల హైదరాబాద్‌కి చెందిన మరో డాక్టర్‌కు కూడా ఇలానే జరిగింది. ఒక యాప్‌లో పరిచయమైన వ్యక్తితో చాటింగ్ చేశాడు. ఆ తర్వాత ఆ వ్యక్తి పిలవగానే ఒక ఫామ్‌హౌస్‌కు వెళ్లాడు. అక్కడ ఇద్దరూ మద్యం తాగారు. మద్యం మత్తులో ఉన్నప్పుడు, ఆ వ్యక్తి డాక్టర్ నగ్న ఫోటోలు తీశాడు. ఈ విషయం తెలియని డాక్టర్ అక్కడి నుంచి తిరిగి వచ్చాడు. కానీ కొన్ని రోజుల తర్వాత గుర్తు తెలియని వ్యక్తులు డాక్టర్ నగ్న ఫోటోలను వాట్సాప్‌లో పంపి, బ్లాక్ మెయిల్ చేయడం మొదలుపెట్టారు. భయపడిన డాక్టర్ మోసగాళ్లు అడిగిన డబ్బులు ఇచ్చారు. ఇలాంటి కేసులు ఎక్కువగా రావడంతో పోలీసులు వీరిపై నిఘా పెట్టారు. డేటింగ్స్, ట్రాన్స్ వారిని గుర్తిస్తున్నారు. మోసం చేసేవారు ముందుగా ఎల్‌జీబీటీ యాప్స్‌లో సభ్యత్వం తీసుకుంటారు. ఆ తర్వాత పలుకుబడి, డబ్బులు ఉన్న వారిని టార్గెట్ చేస్తారు. వారితో ప్రేమగా మాట్లాడి, స్నేహం చేసి మెల్లిగా తమ ఉచ్చులోకి లాగుతారు. ఇలాంటి మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయని అప్రమత్తంగా ఉండాలని అధికారులు తెలిపారు. ప్రస్తుతం సోషల్ మీడియా ఎక్కువ కావడంతో ఇలాంటి ఘటనలు జరగుతున్నాయి. తెలియని వ్యక్తులను కలిసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. మత్తులోకి ఎక్కించి ఆ తర్వాత చీట్ చేస్తున్నారని తెలిపారు.

# ఎక్సైజ్ సీఐ, ఆధ్వర్యంలో డ్రగ్స్ పై అవగాహన సదస్సు..

జమ్మికుంట,: స్థానిక జమ్మికుంట గాయత్రి డిగ్రీ మరియు పీజీ కళాశాలలో జమ్మికుంట ఎక్సైజ్ డిపార్ట్మెంట్ సీఐ, మాధవి లత, ఆధ్వర్యంలో డ్రగ్స్ పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. దీనిని ఉద్దేశించి ఎక్సైజ్ సీఐ,మాట్లాడుతూ డ్రగ్స్ అనే మహమ్మారి యువత బానిస అవుతే వారి జీవితం సర్వనాశనం అవుతుందని అంతేకాకుండా కన్న తల్లిదండ్రుల యొక్క ఆశయాలను నిర్వీర్యం చేసిన వాళ్ళు అవుతారని డ్రగ్స్ అమ్మేటువంటి లేదా డ్రగ్స్ తీసుకునేటువంటి విద్యార్థిని విద్యార్థులు కావచ్చు ఇంకా ఎవరైనా మీకు తెలిసిన వారు ఉంటే ఎక్సైజ్ సీఐ, కు సమాచారం ఇవ్వవలసి ఒదిగా పిల్లల్ని ఉద్దేశించి సీఐ మాధవి లత, తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ వి. పెద్దన్న, మరియు ఎండి ఫయాజుద్దీన్, శైలజ, ప్రిన్సిపల్ కుమారస్వామి, అధ్యాపకులు రాగశ్రీ, అంజిబాబు, రమేష్,సాగర్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు...



# నల్ల జీలకర్రలో అనేక లాభాలు..!




జీలకర్రను మనం ఎప్పటి నుంచో వంట ఇంటి పోపు దినుసుగా ఉపయోగిస్తున్నాం. జీలకర్రను నిత్యం అనేక వంటల్లో వేస్తుంటారు. జీలకర్రను కూరల్లో వేస్తే కూరలు చక్కని వాసన వస్తాయి. రుచిగా కూడా ఉంటాయి. అయితే జీలకర్రలో మరో రకం జీలకర్ర కూడా ఉంటుంది. అదే నల్ల జీలకర్ర. దీన్ని చాలా మంది చూసి ఉండరు. కానీ నల్ల జీలకర్రను కూడా మనం ఉపయోగించవచ్చు. దీంతో అనేక లాభాలు కలుగుతాయి. నల్ల జీలకర్రను ఒక టీస్పూన్ మోతాదులో తీసుకుని నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను రోజుకు ఒక కప్పు మోతాదులో ఉదయం తాగుతుండాలి. దీంతో అనేక ప్రయోజనాలు కలుగుతాయి. నల్ల జీలకర్రలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. థైమోక్వినోన్ అనే యాంటీ ఆక్సిడెంట్ వీటిల్లో సమృద్ధిగా ఉంటుంది. ఇది శరీరంలోని ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తుంది. దీంతో కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. క్యాన్సర్, గుండె జబ్బుల వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు.

కీళ్ల నొప్పులు, వాపులకు..: నల్ల జీలకర్రలో అధికంగా ఉండే థైమోక్వినోన్ అనే యాంటీ ఆక్సిడెంట్ యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను కూడా కలిగి ఉంటుంది. అందువల్ల ఈ జీలకర్రను వేసి మరిగించిన నీళ్లను రోజూ సేవిస్తుంటే కీళ్ల నొప్పులు, వాపులు తగ్గుతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. నల్ల జీలకర్రలో ఇమ్యునో మాడ్యులేటరీ గుణాలు ఉంటాయి. అంటే దీన్ని తీసుకుంటే రోగ నిరోధక వ్యవస్థ బలంగా మారుతుంది. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. శరీరం వ్యాధులు, ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. నల్ల జీలకర్రలో ఉండే సమ్మేళనాలు ఆస్తమా, బ్రాంకైటిస్ వంటి శ్వాసకోశ సమస్యలను తగ్గించేందుకు ఎంతగానో దోహదం చేస్తాయి. నల్ల జీలకర్రను తీసుకుంటే అలర్జీలను సైతం తగ్గించుకోవచ్చు. శ్వాస నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోయి గాలి సరిగ్గా లభిస్తుంది. ఊపిరి సరిగ్గా పీల్చుకుంటారు.

షుగర్ ఉన్నవారికి..: అధ్యయనాలు చెబుతున్న ప్రకారం నల్ల జీలకర్ర ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచుతుంది. దీంతో శరీరం ఇన్సులిన్‌ను మరింత సమర్థవంతంగా ఉపయోగించుకుంటుంది. దీని వల్ల షుగర్ లెవల్స్ తగ్గుతాయి. ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి నల్ల జీలకర్ర ఎంతగానో మేలు చేస్తుంది. డయాబెటిస్ ను అదుపులో ఉంచుకోవచ్చు. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం నల్ల జీలకర్రను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) పెరుగుతుంది. దీంతోపాటు ట్రై గ్లిజరైడ్స్ కూడా తగ్గుతాయి. ఫలితంగా గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా అడ్డుకోవచ్చు. క్యాన్సర్ కణాలకు ఔషధం..: నల్ల జీలకర్రలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు క్యాన్సర్ కణాలు పెరగకుండా అడ్డుకుంటాయి. దీంతో క్యాన్సర్లు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. సైంటిస్టులు జంతువులపై చేసిన పరిశోధనల్లో ఈ విషయం వెల్లడైంది. నల్ల జీలకర్ర నుంచి తీసిన నూనె కూడా మనకు లభిస్తుంది. దీన్ని వాడడం వల్ల అనేక చర్మ సమస్యలు తగ్గుతాయి. ముఖ్యంగా మొటిమలు, గజ్జి, తామర, దురద, సోరియాసిస్ వంటి సమస్యలకు ఈ నూనెచక్కగా పనిచేస్తుంది. గాయాలు,పుండ్లను త్వరగా మానేలా కూడా చేస్తుంది. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం నల్ల జీలకర్ర నూనె జుట్టు పెరుగుదలను కూడా ప్రోత్సహిస్తుంది.శిరోజాలకు దీన్ని రాస్తుంటే ఎంతగానో మేలు జరుగుతుంది. శిరోజాలు ఒత్తుగా పెరిగి దృఢంగా మారుతాయి. ఇలా నల్ల జీలకర్రను వాడితే అనేక లాభాలను పొందవచ్చు.

# గుండెపోటుకు చెక్ పెట్టే ఈ ఫుడ్ ఐటమ్స్ గురించి మీకు తెలుసా..?



ఈ మధ్యకాలంలో గుండెపోటు మరణాలు పెరిగిపోతున్నాయి. చిన్నాపెద్దా, ఆడామగ తేడా లేకుండా గుండెపోటు మరణాలు సంభవిస్తున్నాయి. నిత్యం కసరత్తులు చేసి ఫిట్‌గా ఉండే క్రీడాకారులు, ఎలాంటి గుండె జబ్బుల ఆనవాళ్లు లేని ఆరోగ్యవంతులు కూడా అకస్మాత్తుగా వచ్చే హార్ట్ ఎటాక్‌తో, కార్డియాక్ అరెస్ట్‌తో ప్రాణాలు కోల్పోతున్నారు. ఇలాంటి ఆకస్మిక గుండె రుగ్మతలకు చెక్‌పెట్టేందుకు కొన్ని ఆహార పదార్థాలు ఉన్నాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇప్పుడు చూద్దాం..

గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఉత్తమమైన ఆహార పదార్థాలు చేపలు, గుడ్లు. ఈ రెండింటిలోనూ ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి గుండె రక్త నాళాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. మీరు శాఖాహారులైతే చేపలు, గుడ్లకు బదులుగా డ్రై ఫ్రూట్స్ తినవచ్చు. డ్రై ఫ్రూట్స్‌లో కూడా ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి గుండె జబ్బులను నివారిస్తాయి. పప్పుధాన్యాలు, బీన్స్‌ను కూడా తరచూ ఆహారంలో భాగం చేసుకోవాలి. ఇవి శరీరానికి పుష్కలంగా ప్రోటీన్‌ను అందించడంతోపాటు గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో తోడ్పడుతాయి. అదేవిధంగా సిట్రస్ జాతి పండ్లలో కూడా గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడే అనేక పోషకాలు ఉంటాయి. సిట్రస్ పండ్లను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల గుండె రక్త నాళాలు ఆరోగ్యంగా ఉంటాయి. దాంతో ఆకస్మిక గుండెపోట్లు, కార్డియాక్ అరెస్ట్‌ల వంటివి జరగకుండా ఉంటాయి.

# కాలానికి తగ్గట్టే..

ఆహార అలవాట్లను కూడా.. కాలానికి తగ్గట్టుగా మార్చుకోవాలి. ఇష్టమైన వంటకమైనా.. సీజన్‌కు సెట్‌కాకుంటే పక్కన పెట్టేయాలి. లేదంటే, ఆరోగ్యానికి హాని కలుగుతుంది. ముఖ్యంగా, వేసవిలో కొన్ని కూరగాయలతో అనారోగ్యం పొంచి ఉంటుంది. కాబట్టి, ఎండకాలంలో ఏయే కూరగాయలు, వంటకాలు తినకూడదో తెలుసుకుంటే మంచిది. వంకాయ.. కూరగాయల్లో రారాజుగా పేరు. కానీ, వేసవిలో మాత్రం ఆరోగ్యానికి శత్రువు. వంకాయను వేడి కూరగాయగా చెబుతారు నిపుణులు. వేసవిలో దీన్ని తినడం వల్ల జీర్ణవ్యవస్థను బలహీనపరుస్తుంది. మలబద్ధకం, గ్యాస్ వంటి పొట్ట సమస్యలు వచ్చే అవకాశం ఉంది. కొందరిలో అలెర్జీలు కూడా రావొచ్చు. ఆరోగ్యానికి ఎంతో మేలుచేసే కాలీఫ్లవర్.. ఎండల్లో శరీరానికి హాని కలిగిస్తుంది. ఇందులో అధిక మొత్తంలో సల్ఫర్ ఉంటుంది. ఇది శరీరంలో వేడిని పెంచుతుంది. ఎసిడిటీ, అజీర్ణం వంటి సమస్యలకూ దారితీస్తుంది.

మూత్రపిండాల సమస్యలు, రక్తంలో చక్కెర స్థాయులు తక్కువగా ఉన్నవారు వేసవిలో చేమదుంపలను తినకూడదని నిపుణులు చెబుతున్నారు. వీటిలో ఆగ్జాలిక్ ఆమ్లం ఉంటుంది. ఇది మూత్రపిండాల పని తీరుపై ప్రభావం చూపుతుంది. ముఖ్యంగా, వేసవిలో డీహైడ్రేషన్ వల్ల మూత్రపిండాలపై అధిక భారం పడుతుంది. అలాంటి కాలంలో చేమదుంపలు తింటే.. కిడ్నీలకు మరింత హాని కలుగుతుంది. మాంసం జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది. దాంతో, జీర్ణవ్యవస్థపై అధిక ఒత్తిడి పడుతుంది. ఇక



శరీరం వేడిగా ఉండే వేసవిలో మటన్ వంటకాలు తింటే.. శరీర ఉష్ణోగ్రత మరింతగా పెరుగుతుంది. కాబట్టి, వేసవిలో మాంసాహారాన్ని తగ్గించుకోవడం మంచిది. ఇక వేడివేడి కాఫీలు, టీలను కూడా తగ్గించాలి. ఇవి శరీర ఉష్ణోగ్రతను అమాంతం పెంచేసి, మరింత అసౌకర్యాన్ని కలిగిస్తాయి. వీటికి బదులుగా మజ్జిగ, నిమ్మరసం, కొబ్బరినీళ్లను ఎంచుకుంటే బెటర్! వేసవి అంటేనే.. పచ్చళ్ల సీజన్. ముఖ్యంగా ప్రతి ఇంట్లోనూ మామిడికాయలతో పచ్చళ్లు పెట్టుకుంటారు. కానీ, ఈ కాలంలో వీటికి దూరంగా ఉండటమే మంచిది. పచ్చళ్లలో ఉప్పు, నూనె అధికంగా వాడతారు. ఉప్పు అధికంగా తీసుకుంటే.. శరీరం త్వరగా నీటిని కోల్పోతుంది. ఇది డీహైడ్రేషన్‌కు దారితీస్తుంది. ఇక, అధిక నూనె కూడా వేసవిలో అనారోగ్యానికి కారణమవుతుంది.

# నిమ్మ ఆకులను ఎలా ఉపయోగించాలంటే..

## ఈ ఇంటి చిట్కాలను పాటించండి..!



నిమ్మకాయల వల్ల మనకు ఎన్ని అద్భుతమైన ప్రయోజనాలు కలుగుతాయో అందరికీ తెలిసిందే. నిమ్మరసాన్ని చాలా మంది వేసవిలో ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. దీని వల్ల శరీరంలో ఉన్న వేడి తగ్గుతుంది. నిమ్మకాయల్లోని రసంలో ఉండే విటమిన్ సి రోగ నిరోధక శక్తిని పెంచడమే కాకుండా వ్యాధులను దరి చేరకుండా చేస్తుంది. చర్మాన్ని సంరక్షిస్తుంది. అయితే నిమ్మకాయలు మాత్రమే కాదు, నిమ్మ చెట్టు ఆకులు కూడా మనకు ఎంతగానో ఉపయోగపడతాయి. నిమ్మ ఆకులను ఉపయోగించి అనేక వ్యాధులను నయం చేసుకోవచ్చని ఆయుర్వేదం చెబుతోంది. నిమ్మ ఆకుల్లో సిట్రిక్ యాసిడ్‌తోపాటు యాంటీ ఆక్సిడెంట్లు, అనేక సమ్మేళనాలు ఉంటాయి. ఇవన్నీ మనకు రోగాలు రాకుండా చూస్తాయి. ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తాయి.

నిద్రలేమి సమస్యకు..: నిమ్మ ఆకులను కొన్ని తీసుకుని కొద్దిగా నలిపి నీటిలో వేసి మరిగించాలి. 10 నిమిషాలు మరిగాక స్టవ్‌ను ఆఫ్ చేసి నీళ్లను వడకట్టి ఆ నీళ్లు గోరు వెచ్చగా ఉండగానే కొద్దిగా తేనె కలిపి తాగాలి. ఈ నీళ్లను తాగుతుంటే ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుం ది. రాత్రి పూట ఈ నీళ్లను తాగితే మనస్సుకు విశ్రాంతి కలిగి నిద్ర చక్కగా పడుతుంది. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. ఈ నీళ్లను సేవించడం వల్ల జీర్ణ క్రియ మెరుగు పడుతుంది. అసిడిటీ సమస్య ఉన్నవారు మాత్రం ఈ నీళ్లను సేవించకూడదు. నిమ్మ ఆకులను కొన్ని తీసుకుని కొద్దిగా నలిపి చర్మం కనిపించే ప్రాంతాల్లో రాయాలి. దీంతో దోమలు దూరంగా పోతాయి. అలాగే ఇంట్లో కిటికీలు, తలుపులు, ఇతర ప్రదేశాల్లో నిమ్మ ఆకులను నలిపి చిన్నపాటి గిన్నెల్లో ఉంచితే ఈగలు, పురుగులు, బొద్దింకలు రాకుండా అడ్డుకోవచ్చు.

చర్మ సంరక్షణకు..: నిమ్మ ఆకులను కొద్దిగా నలిపి నీటిలో వేసి బాగా కలిపి ఆ నీళ్లతో స్నానం చేయాలి. దీంతో చెమట వాసన రాదు. దుర్వాసన రాకుండా అడ్డుకోవచ్చు. శరీరం చక్కని వాసనను అందిస్తుంది. ఇది మనస్సును కూడా రిలాక్స్ అయ్యేలా చేస్తుంది. అలాగే చర్మం సంరక్షించబడుతుంది. చర్మంపై ఉండే ముడతలు, మచ్చలు పోయి కాంతివంతంగా మారుతుంది. చర్మం మెరుస్తుంది. సహజసిద్ధమైన నిగారింపును పొందుతుంది. కొన్ని నిమ్మ ఆకులను నీటిలో వేసిమరిగించాలి. ఆ నీళ్లను సగం బకెట్ గోరు వెచ్చని నీటిలో పోసి కలపాలి. అనంతరం ఆ బకెట్‌లో పాదాలను మునిగేలా 15 నిమిషాల పాటుఉంచాలి.ఇలాచేస్తుంటే పాదాలకురాదాలకు ప్రశాంత త లభిస్తుంది. పాదాలు, కాళ్ల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది.

సహజసిద్ధమైన రిఫ్రెషనర్‌గా..: నిమ్మ ఆకులను సహజసిద్ధమైన రిఫ్రెషనర్‌గా కూడా ఉపయోగించవచ్చు. నిమ్మ ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను సేకరించి ఒక స్ప్రే బాటిల్‌లో పోసి ఉపయోగించాలి. ఇంట్లో దుర్వాసన వస్తున్న చోట్లలో ఈ నీళ్లను స్ప్రే చేయాలి. దీంతో వాసన పోతుంది. రూమ్ అంతా పరిమళంతో నిండిపోతుంది. నిమ్మ ఆకులను బాగా నూరి మెత్తని పేస్ట్‌లా చేసి అందులో కాస్త తేనె, పెరుగు వేసి కలిపి ఫేస్ ప్యాక్‌లా తయారు చేయాలి. దీన్ని ముఖానికి రాసి ఆరిన తరువాత కడిగేయాలి. ఇలా చేస్తుంటే ముఖంపై ఉండే మృత చర్మ కణాలు తొలగిపోతాయి. ముఖంపైఉండే ముడతలు, మచ్చలు, మొటిమలు తగ్గుతాయి. ముఖం కాంతివంతంగా మారి మెరుస్తుంది. ముఖం మృదువుగా మారుతుంది. చర్మంపై అలర్జీలు వచ్చే వారు ముందుగా ప్యాచ్ టెస్ట్ చేసి ఈ చిట్కాను ఉపయోగించాలి. నిమ్మ ఆకులను పేస్ట్‌లా చేసి అందులో పెరుగు కలిపి జుట్టుకు పట్టించి కాసేపు అయ్యాక తలస్నానం చేయాలి. ఇలా చేస్తుంటే చుండ్రు పోతుంది. శిరోజాలు ఒత్తుగా, దృఢంగా పెరుగుతాయి. ఇలా నిమ్మ ఆకులతో మనం అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# కాఫీకీ ఓ టైముంది



కాఫీ తాగడం.. ఆరోగ్యానికి మంచిదే! కానీ, ఎప్పుడు తాగుతున్నాం? ఎంత తాగుతున్నాం? అనేది కూడా ముఖ్యమని అంటున్నారు అమెరికా పరిశోధకులు. గుండె, శరీరం మీద కెఫీన్, కాఫీ తాగే సమయం చూపించే ప్రభావాలపై ఓ పరిశోధన జరిగింది. అమెరికా నేషనల్ హెల్త్ అండ్ న్యూట్రిషన్ ఎగ్జామినేషన్ సంస్థ.. దాదాపు పదేండ్లపాటు ఈ అధ్యయనం నిర్వహించింది. ఇందులో పాల్గొన్నవారు రోజుకు కనీసం ఒక్కసారైనా తీసుకునే ఆహారం, పానీయాలను క్షుణ్ణంగా పరిశీలించింది. సర్వే సమయంలో సంభవించిన మరణాలను, వాటి కారణాలను నమోదు చేసింది. ఆయా డేటాలను విశ్లేషించి.. ఆసక్తికరమైన విషయాలను వెల్లడించింది. వీరిలో 52 శాతం మందికి కాఫీ తాగే అలవాటు ఉంది. అందులోనూ 36 శాతం మంది ఉదయం మాత్రమే కాఫీ తాగుతుండగా.. మిగిలిన 16 శాతం మంది రోజులో అనేకసార్లు కాఫీ తాగుతారని చెప్పారు. అయితే, కాఫీ తాగనివారితో పోలిస్తే.. ఉదయంపూట కాఫీ తాగేవారికి ఏ కారణంతోనైనా మరణం సంభవించే ముప్పు 16 శాతం, గుండెజబ్బుతో మరణించే ముప్పు 31 శాతం తక్కువగా ఉంటున్నట్టు తేలింది. అయితే, రోజంతా రెండుమూడు సార్లు కాఫీ తాగేవారిలో ఇలాంటి ప్రయోజనాలేవీ కనిపించలేదని పరిశోధకులు వెల్లడించారు. మధ్యాహ్నం, సాయంత్రం కాఫీ తాగేవారిలో జీవ గడియారం క్రమం తప్పుతుందనీ, మెలటోనిన్ వంటి హార్మోన్ల మోతాదులు అస్తవ్యస్తమయ్యే ప్రమాదం ఉందని చెప్పుకొచ్చారు. ఫలితంగా ఇన్‌ఫ్లమేషన్‌కు దారితీసి.. రక్తపోటు, గుండెజబ్బు ముప్పు పెరుగుతుందని హెచ్చరిస్తున్నారు.



# బత్తాయి పండ్లను లైట్ తీసుకోకండి..

## ఇవి మనకు చేసే మేలు అంతా ఇంతా కాదు..

బత్తాయి పండ్లు.. చూసేందుకు అచ్చం నారింజ పండ్లలాగే ఉంటాయి. కానీ నారింజ పండ్లంత తియ్యగా ఉండవు. మరీ పుల్లగా కూడా ఉండవు. కానీ ఇవి రుచిగా ఉంటాయి. అనేక పోషకాలను కలిగి ఉంటాయి. చాలా మంది రహదారుల పక్కన ఉండే జ్యూస్ సెంటర్లలో బత్తాయి రసం తాగేందుకు ఆసక్తిని చూపిస్తుంటారు. ఈ పండ్లు కాస్త తీపి, పులుపు రుచి కలిగి ఉంటాయి. చూసేందుకు పెద్ద నిమ్మ పండు సైజులో ఉంటాయి. బత్తాయి పండ్లనే స్వీట్ లైమ్ అని కూడా పిలుస్తారు. ఈ పండ్ల గుజ్జు లేత పసుపు రంగులో ఉంటుంది. బత్తాయి పండ్లను చాలా మంది నేరుగా తింటారు. కానీ ఈ పండ్లను జ్యూస్‌గా తాగితేనే చాలా బాగుంటుంది. బత్తాయి పండ్ల రసాన్ని చాలా మంది ఇష్టంగా తాగుతారు. బత్తాయి పండ్లను తింటున్నా లేదా జ్యూస్‌ను తాగుతున్నా అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.


నోటి దుర్వాసనకు చెక్..: బత్తాయి పండ్లలో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. జలుబు, జ్వరం వచ్చినప్పుడు రోజుకు 2 సార్లు ఈ పండ్ల జ్యూస్‌ను తాగాలి. దీంతో త్వరగా కోలుకుంటారు. శరీరానికి శక్తి లభించి ఉత్సాహంగా మారుతారు. శరీరం కోల్పోయిన ద్రవాలు, ఎలక్ట్రోలైట్లను తిరిగి పొందవచ్చు. నీరసం, అలసట తగ్గుతాయి. చురుగ్గా మారుతారు. బత్తాయి పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది దంతాలు, చిగుళ్లను దృఢంగా, ఆరోగ్యంగా ఉంటుంది. ఈ పండ్లను తింటే నోట్లో ఉండే బ్యాక్టీరియా నశిస్తుంది. దీంతో నోటి దుర్వాసన తగ్గిపోతుంది. బత్తాయి పండ్లను తింటే నోట్లో లాలాజలం అధికంగా స్రవించబడుతుంది. ఇది మనం తిన్న ఆహారాన్ని సులభంగా, త్వరగా జీర్ణం చేస్తుంది. దీంతో అజీర్తి, గ్యాస్, అసిడిటీ వంటి సమస్యల నుంచి బయట పడవచ్చు.

మలబద్దకం ఉండదు..: బత్తాయి పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఈ పండ్లను తింటే మలబద్దకం తగ్గుతుంది. రోజూ ఉదయం సుఖ విరేచనం అవుతుంది. బత్తాయి పండ్లలో ఫ్లేవనాయిడ్స్ ఉంటాయి. ఇవి జీర్ణ రసాలు, ఆమ్లాలు విడుదల అయ్యేందుకు సహాయం చేస్తాయి. దీంతో ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది.

ఏదైనా వ్యాధి వచ్చిన వారు బత్తాయి పండ్ల రసాన్ని సేవిస్తుంటే త్వరగాశక్తి లభించి రోగం నుంచి త్వరగా కోలుకుంటారు. ఉదయం జాగింగ్ లేదా వాకింగ్, యోగా, వ్యాయామం చేసిన అనంతరం ఒక గ్లాస్ బత్తాయి పండ్ల రసం సేవిస్తే శరీరానికి వెంటనే శక్తి లభిస్తుంది. మళ్లీ ఉత్సాహంగా మారుతారు. రోజంతటికీ కావల్సిన శక్తి లభిస్తుంది. ఎంత పనిచేసినా నీరసం, అలసట రావు. బ్రేక్ ఫాస్ట్‌లో భాగంగా టీ, కాఫీ వంటివి తాగకుండా బత్తాయి పండ్ల రసం తాగితే ఎంతో మంచిదని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

విరేచనాల నుంచి ఉపశమనం..: బత్తాయి పండ్లలో ఉండే ఆమ్లాలు జీర్ణాశయం, పేగుల్లో ఉండే వ్యర్థాలు, టాక్సిన్లను బయటకు పంపుతాయి. దీంతో జీర్ణవ్యవస్థ శుభ్రంగా మారుతుంది. లివర్ ఆరోగ్యం మెరుగు పడుతుంది. అజీర్తితో బాధపడేవారికి బత్తాయి రసం ఔషధంగా పనిచేస్తుంది.బత్తాయి పండ్లలో ఉండే పొటాషియంవిరేచనాలను తగ్గిస్తుంది. బాధితులు త్వరగా కోలుకునేలా చేస్తుంది. కామెర్లు వచ్చిన వారు ఈ పండ్ల రసం తాగుతుంటే త్వరగా కోలుకుంటారు. వాంతులు, తలతిరగడం వంటి సమస్యలు ఉన్నవారు బత్తాయి పండ్ల రసం తాగితే మంచిది. గొంతు సంబంధ ఇన్‌ఫెక్షన్లు ఉన్నవారు బత్తాయి రసం తాగితే త్వరగా ఉపశమనం లభిస్తుంది. రోజూ ఈ జ్యూస్‌ను సేవించడం వల్ల రక్త నాళాలు ఆరోగ్యంగా ఉంటాయి. బ్లడ్ క్లాట్స్ కరిగిపోతాయి. దీంతో గుండె ఆరోగ్యం మెరుగు పడుతుంది. హార్ట్ ఎటాక్ రాకుండా అడ్డుకోవచ్చు. ఇలా బత్తాయి పండ్లు మనకు చేసే మేలు అంతా ఇంతా కాదు. కనుక ఇవి కనబడితే విడిచిపెట్టకుండా తెచ్చుకుని తినండి.

# లాభమా?.. నష్టమా?




అమెజాన్,ఫ్లిప్‌కార్ట్, మీషో, మింత్రా ఇలా అనేక ఆన్‌లైన్ షాపింగ్ వేదికల్లో పండుగ సీజన్ వచ్చిందంటే చాలు ఎక్కడలేని ఆఫర్లు కనిపిస్తాయి. కస్టమర్లను టెంప్ట్ చేసేలా ఉంటాయవి. వీటిలో పలు ఈఎంఐ ఆఫర్లు, ప్రధానంగా నో-కాస్ట్ ఈఎంఐ ఆఫర్లు దర్శన మిస్తుంటాయి. ఎస్బీఐ, యాక్సిస్, ఐసీఐసీఐ, కొటక్ మహీంద్రా, ఫెడరల్, హెచ్‌డీఎఫ్‌సీ తదితర బ్యాంకులతోపాటు బజాజ్ ఫిన్‌సర్వ్ వంటి నాన్ బ్యాంకింగ్ సంస్థలూ వీటిని అందిస్తాయి.

అయితే మీరు చేసే లావాదేవీకి సంబంధించి ఉన్న డాక్యుమెంట్లను పూర్తిగా చదివితే ఉత్తమం. ఉదాహరణకు మ్యూచువల్ ఫండ్ ప్రకటనల్ని చూస్తే.. 'మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులు మార్కెట్ రిస్క్‌లకు లోబడి ఉంటాయి. స్కీంకు సంబంధించిన అన్ని పత్రాలను జాగ్రత్తగా చదవండి' అని ఉంటుంది.

దీన్నిబట్టి అర్థం చేసుకోవచ్చు డాక్యుమెంట్లలో ఏముందనేది తెలుసుకోవడం ఎంత ముఖ్యమోనని. కనుక మనకు తెలియని కొన్ని చార్జీలు కూడా ఈ నో-కాస్ట్ ఈఎంఐలకు జత కలిసి ఉండొచ్చు. అన్నిసార్లూ ఇలాగే ఉంటుందనేది కాదు. కానీ ముందే పరిశీలించడం తెలివైన పని. మీరు కొనే వస్తువు ధరను మీరు ఎంచుకున్న నెలలతో భాగించండి. ఆ వచ్చేదే ఈఎంఐగా ఉంటే సమస్య లేదు. అంతకన్నా ఎక్కువగా ఉంటే ఏవేవో చార్జీలు పడ్డాయన్నమాటే. ఆయా బ్యాంకులనుబట్టి ఇవి రూ.199 నుంచి రూ.299దాకా ఉంటాయి. అలాగే ప్రాసెసింగ్ ఫీజులుంటాయి. వీటిపై జీఎస్టీ సైతం పడుతుంది. ఇక ఒక్క ఈఎంఐ చెల్లించకపోయినా.. ఆలస్య రుసుములు, జరిమానాలు, వడ్డీలు విధిస్తారు. పైగా క్రెడిట్ స్కోర్ దెబ్బ తింటుంది. సంప్రదాయ మార్కెట్‌లో..:

ఈఎంఐల్లో కాకుండా ఒకేసారి నగదు చెల్లించి కొనే వీలుంటే.. ఒక వస్తువుపై ఆన్‌లైన్‌లో కనిపించే ధరకన్నా మన దగ్గర్లోని దుకాణాలు లేదా ఆయా స్టోర్లలోనే దాని రేటు తక్కువగా ఉంటుంది. అందుకే ఏదైనా వస్తువును ఆన్‌లైన్‌లో షాపింగ్ చేయాలనుకుంటే మార్కెట్‌లో రేట్లు ఎలా ఉన్నాయి? అన్నది చూసుకోవాలి. దుకాణదారులతో బేరమాడితే ఇంకాతక్కువకు వచ్చే వీలున్నది. పైగా ప్రాసెసింగ్ ఫీజులు, ఇతర అనవసరపు చెల్లింపులకు తావులేకుండా డీల్ చేసుకోవచ్చు. కాబట్టి ఈపండుగ సీజన్ షాపింగ్‌ను పక్కాగా ప్లాన్ చేసుకోండి. బయట మార్కెట్‌లో, ఆన్‌లైన్‌లో ఏయే ధరలున్నాయి అన్నది చూసుకోండి. బ్యాంక్ క్రెడిట్, డెబిట్ కార్డులపైలభించే ఆఫర్లనూ గమనించి ముందుకెళ్తే మరింత లాభదాయకం.

# అంతకంతకు పెరుగుతున్న అప్పులు..?




హైదరాబాద్: "రోడ్లు వేస్తున్నాం. విమానాశ్రయాలు నిర్మిస్తున్నాం. మెడికల్ కాలేజీలు కడుతున్నాం. అందరికీ తాగునీరు అందిస్తున్నాం. దేశ సౌభాగ్యాన్ని సరికొత్త పుంతలు తొక్కిస్తున్నాం.. గడచిన పది సంవత్సరాలలో దేశ అభివృద్ధిని పరుగులు పెట్టించాం. ప్రపంచ వేదికల మీద మన దేశానికి సమున్నత స్థానాన్ని కల్పించాం" ఇలానే ఉంటున్నాయి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వ్యాఖ్యలు. మనదేశంలోనే కాదు, ప్రపంచ వేదికల మీద ఆయన ఇలానే మాట్లాడుతున్నారు.వాస్తవానికి ఆయన మాటల్లో కొంత నిజం ఉండొచ్చు.కానీ భారతదేశ అప్పులు మాత్రం అంతకంతకు పెరుగుతున్నాయి.. నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయిన నాటు నుంచి ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన అప్పు రెండు వందల లక్షల కోట్లకు చేరుకుంది. ఇది దేశస్తుల జాతీయ ఉత్పత్తిలో 56.1 శాతానికి చేరుకుంది. కేంద్రానికి వివిధ రూపాలలో వస్తున్న ఆదాయంలో 37.32% రుణాలకు సంబంధించి చెల్లించాల్సిన వడ్డీలకే సరిపోతుంది. ఇదేదో ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలు కాదు.. సాక్షాత్తు పార్లమెంట్ సాక్షిగా కేంద్రం వెల్లడించిన వివరాలు.2015 -16 లో కేంద్రం అప్పులు 70.88 లక్షల కోట్లు ఉండగా.. గడచిన పది సంవత్సరాలలో అది 18,190 శాతం పెరిగింది. స్థూల జాతీయోత్పత్తిలో రుణాలకు సంబంధించిన నిష్పత్తి 51.5 నుంచి 56.1 శాతానికి చేరుకుంది. దశాబ్ద కాలంలో కేంద్రం 100 లక్షల కోట్లకు మించి అప్పు చెల్లించింది. ఇందులో అసలు 32.61 లక్షల కోట్లు కాగా.. వడ్డీ 85.17 లక్షల కోట్లు కావడం విశేషం. కేంద్ర ప్రభుత్వానికి వచ్చే ఆదాయంలో వడ్డీలకు సంబంధించిన చెల్లింపుల కోసం 2015 -16లో 36.96% ఉండగా.. ఇప్పుడు ఏకంగా అది 37.32 శాతానికి పెరిగింది. రాష్ట్రాల వారీగా చూసుకుంటే అప్పులలో తమిళనాడు 9.55 లక్షల కోట్లతో మొదటి స్థానంలో ఉంది. 8.57 లక్షల కోట్లతో ఉత్తర్ ప్రదేశ్ రెండవ స్థానం, మహారాష్ట్ర 8.12 లక్షల కోట్లతో మూడో స్థానంలో ఉన్నాయి. కేంద్రం అప్పులు 200 లక్షల కోట్లకు చేరిన నేపథ్యంలో ప్రతిపక్షాలు ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తోంది. తాము అధికారంలో ఉన్నప్పుడు దేశ ప్రజల ఆదాయానికి లోబడి అప్పులు చేశామని.. ఇప్పుడు కేంద్రం మాత్రం ఇష్టానుసారంగా అప్పులు చేస్తోందని.. అప్పులకు తగ్గట్టుగా అభివృద్ధి మాత్రం కనిపించడం లేదని కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తోంది. బిజెపి ప్రతిపక్షంలోఉన్న రాష్ట్రాలలో అప్పుల గురించి మాట్లాడుతోం దని.. కేంద్రంలో అధికారంలో ఉన్న నేపథ్యంలో వారు తెచ్చిన అప్పుల గురించి మాట్లాడటం లేదని సెటైర్లు విసురుతున్నది.

# మణుగూరులో బూడిద బతుకులు

## మసిబారుతున్న పల్లెలు

**మణుగూరు,,తెలంగాణ దిశ :**భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం వెలుగులతో పాటు సమీప గ్రామాలకు వ్య ర్థాలను పంచుతోంది. పొగ ద్వారా వచ్చే వా యు కాలుష్యానికి తోడు బొగ్గుమండించగా మిగిలిన బూడిద ప్రజలను కమ్మేస్తుంది. ప్రజలతో పాటు పశువులు సైతం అనారోగ్యానికి గుర వుతున్నాయి. పల్లెల నుండి పచ్చని చెట్ల వరకుబూడిద కమ్మేయడంతో ఎండి పోతున్నాయి. పంటలు సైతం వేయలే కపోతున్నా మని రైతులు గగ్గోలు పెడుతున్నారు. గ్రీన్ బెల్టు ఏర్పాటు, రక్షణ చర్యలు చేపట్టాల్సిన అధికారులు నిమ్మ కునీరెత్తినట్లు వ్య వహరిస్తున్నా రనీ, చర్మ, శ్వాసకోశ సంబంధిత వ్యాధులతో పాటు దీర్ఘకాలిక రోగాలు వస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంటు (బిటిపిఎస్) పరిసర గ్రామాల ప్రజల ఇబ్బందులపై విజయ క్రాంతి పరిశీలనాత్మక కథనం...ఎక్కడైనా పరిశ్రమలు వ స్తే ఆ ప్రాంతం అభివృద్ధి చెంది, స్థానికులకు ఉపాధి అవకాశాలు వస్తాయి.కానీ రాష్ట్రానికి వెలుగులు పంచుతున్న బిటిపి ఎస్ పరిసర పల్లెలకు పరిశ్రమ శాపంలా మారిందని గ్రామాలలో కాలుష్యం భయాం దోళనలు రేకెత్తిస్తోందని, థర్మల్ స్టేషన్ నుంచి వెలువడే పొగ,బూడిద వల్లవాయు, జల కాలుష్యం ఏర్పడు తోం దని స్థానికులు చెబుతున్నారు. రోజుకు వం దల సంఖ్య లో లారీల ద్వారా బూడిద తరలింపు జరపడం వ ల్ల చుట్టుపక్కల గ్రామా ల్లో వాయు కాలుష్యం ప్రమాదకర స్థితికి చేరిందని వాపోతు న్నారు.ప్లాంట్ చిమ్నీల నుంచి వెలువడే పొగ ఉ క్కిరి బిక్కిరి చేస్తుండ గా బూడిద వ్యర్థాలు గాలిలో కలసి కాలుష్యం పెరిగి పచ్చటి పల్లెలను బూడిద కమ్మే స్తోంది. థర్మల్ ప్లాంట్ నుంచి వెలువడే వాయుకాలుష్యం దెబ్బకు పరి సర గ్రామాలు విలవిల లాడు తుండగా ఆయా కాలుష్య కారకాలను పీల్చుకుని ప్రజ లు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. ఇక పశు పక్ష్యాదుల సంగతి సరే సరి.

విష పూరిత కాలుష్య రేణువులు వెలు వడకుండా చర్యలు చేపట్టాల్సి ఉన్నా..బిటిపి ఎస్ అధికారుల పట్టింపులేని తనంతోనే తమకు ఈ ఇబ్బందులు ఎదురవు తున్నాయని బాధిత ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ధర్నాలు, ఆం దోళనలు చేసి నప్పుడు ప్రజా ప్రతినిధుల సమక్షంలో హామీలుఇస్తున్నా.. ఆత ర్వాత వాటిని తుంగలో తొకడం షరామా మూలైందని మండి పడుతున్నారు... కళ్లు, ఒళ్లు మండి పోతున్నా యని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నా రు.భద్రాద్రి పవర్ ప్లాంట్ నుండి వెలు వడుతున్న బూడిద (యాష్) తరలించే బూడిద ట్యాంకర్లే ప్రధాన రహదారి నిండా దర్శనమిస్తున్నాయి. వాటి మూలంగా అనేక ప్రమా దాలు చోటు చేసుకుంటున్నాయి. ట్యాంకర్ల నుండి వెలువడుతున్న బూడిదతో పీల్చేగా లి... తినే తిండి.. తాగే నీరూ కలుషితమై ప్రజలను అనారోగ్య పాలు చేస్తోంది. శ్వాసకోశ సంబంధించిన వ్యాధులు, చర్మ సంబంధిత వ్యాధులతో జీవితాలు మసకబారి పోతున్నా యి.చివరకు పరిసర గ్రామాల ప్రజల ఇక్కట్లు బూడిద ముసిరిన బతుకులుగా మారుతున్నాయి. బూడిద, దుమ్ము, ధూళి కారణంగా ఒంటిపై దద్దుర్లు , చర్మంపై మచ్చలు వస్తున్నా యని, ప్రజలు ఆగ్రహిస్తున్నారు. పరిశ్రమ ప్రభావిత గ్రామాలో యాజ మాన్యం తో పాటు వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వారం వారం వైద్య పరీక్షలు చేయా ల్సి ఉన్నా గ్రామాల్లో ఆపరిస్థితి కనిపించడం లేదని. ప్రారంభంలో కొంత కాలం సీఎస్ ఆర్ కింద యాజమాన్యం మొక్కుబడి శిబిరాలు నిర్వహిం చినా.. ఇ ప్పుడు తమ వైపు కన్నెత్తి చూడటం లేదనిబాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్లాంట్ నుండి వెలబడుతున్న యాష్ కా రణంగా చుట్టు పక్కల గ్రామాల ప్రజలు అ నేక ఇబ్బందులకు గురవుతున్నారు. త్రాగే మంచి నీటి నుండి పండించే పంటల వరకు ప్రజలుఇ బ్బందులను పడుతున్నారు. పరిసర గ్రామాలైన చిక్కుడు గుంట, దమక్క పేట, సాంబాయి గూడెం, రాయిగూడెం, పోతిరెడ్డిపల్లి, ఏడుల్ల బయ్యారం, సీతారాంపు రం, ఉప్పాక, బొమ్మరాజుపల్లి తదితర గ్రామాల ప్రజలు నిత్యం బూడిదతో సహ జీవనం చేస్తున్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బం దులు కలగకుండా పవర్ ప్లాంట్ ను కొనసాగించాలని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదే శాలు ఉన్నప్పటికీ వాటిని పాటించడంలో బిటిపిఎస్ అధికారులు నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది. నిత్యం మంచు దుప్పటిలా గ్రా మాలన్నీ బూడిదతో దర్శనమిస్తున్నాయి. వచ్చని చెట్లు బూడిద పారి నల్లగా మారిపోతున్నాయి.వరి, ఎత్తి, మిరప సాగుచేసే రైతుల కు దిగు బడులు తగ్గి అర్థం కాని పంట తెగు ళ్లతో నష్ట పోతు న్నామని ఆందోళన చెందు తున్నా రు .ఈ విషయంపై రాజ కీయనా యకులు,పలువురు ప్రకృతి ప్రేమికులు పలు మార్లుచర్యలు తీసుకోవా లని కోరిన కాలు ష్య సమస్యను అరికట్టడంలో ప్లాంట్ అధికారులు పూర్తిగా విఫలమయ్యారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటి కైనా పవర్ ప్లాంట్‌యాజమాన్యం స్పందించి గ్రామాలలో కాలుష్య నివారణ చర్యలు చేపట్టాలని ప్రజలు, నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

# సర్కారీ ఆఫీసుల్లో..

# సోలార్ వెలుగులు



**మెదక్,తెలంగాణ దిశ :** ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. సౌరశక్తి వినియోగాన్ని ప్రోత్స హించడంతో పాటు కరెంట్ బిల్లుల భారం తగ్గించుకోవాలని భావిస్తోంది. ఆదిశగా చర్యలు తీసుకోవాలంటూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇటీవల జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఈ క్రమంలో దృష్టి సారించిన యంత్రాంగం సంగారెడ్డి జిల్లాలోని ఆయా ప్రభుత్వ భవనాలు, వాటికి వినియోగిస్తున్న విద్యుత్ కనెక్షన్ల వివరాల సేకరణలో నిమగ్నమైంది. పూర్తిస్థాయి సమాచారం సేకరించి కలెక్టర్ ద్వారా ప్రభుత్వా నికి నివేదించాలని ఆదేశించినప్పటికీ భారీ వర్షాల నేపథ్యంలో ఆలస్యమైంది. తదుపరి ఆదేశాలకు అనుగుణంగా ప్లాంట్ల ఏర్పాటు కు చర్యలు చేపట్టనున్నా రు. ప్రభుత్వ కార్యాలయాల్లో విద్యుత్ వినియోగం రోజురోజుకు పెరుగుతుంది. దీంతో బిల్లులు భారీగా వస్తున్నాయి. సరిపడా నిధులు లేనికారణంగా పలు శాఖలు కరెంట్ బిల్లులు సైతం చెల్లించలేని పరిస్థితి. రూ.కోట్లలో బకాయిలు పేరుకుపో తున్నాయి.

ఇది ప్రభుత్వానికి తీవ్ర భారమవుతోంది. దీనిపై దృష్టి సారించిన సర్కారు జిల్లాలోని ఆసుపత్రులు, అంగన్వాడీలు, పాఠశాలలు, పంచా యతీ, ఇతర కార్యాలయాల భవనాలపై సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ ప్లాంట్లను టీజీ రెడ్కో ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్నారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా యంత్రాంగం ప్రభుత్వ కార్యాలయాల భవనాల గుర్తింపునకు కసరత్తు చేపట్టింది. ఇటీవల అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ భవనాల వివరాలు అందించాలని ఆదేశించారు.

గ్రామీణ ప్రాంతాల్లో కార్య దర్శులు వివరాలు సేకరిస్తుండగా , మున్సిపల్ పరిధిలో వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ సిబ్బంది క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహిస్తున్నారు. భవనం పై కప్పు విస్తీర్ణం, విద్యుత్ కనెక్షన్ కేటగిరీ, నెల వారీగా వినియోగం వంటి సమాచారం సేకరిస్తున్నారు. విద్యుత్ వినియోగం తక్కువగా ఉండే చోటఎల్టీ, ఎక్కువగా ఉన్న భవన సముదాయాలపై హెచ్టీ సర్వీసులతో కూడిన ప్లాంట్లను ఏర్పాటు చేయనున్నారు. కలెక్టరేట్,జిల్లా ఆసుపత్రి వంటి విశాల భవనాలపై

100 కిలో వాట్లకు పైబడి సామర్థ్యంతో కూడిన ప్యానెళ్లు ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. క్షేత్రస్థాయి సమాచారం ఆధారంగా ప్రతిపాదలు సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదిక పంపుతారు. బడ్జెట్ కేటాయింపు లకు అనుగుణంగా ఏర్పాటు చేయనున్నారు. తద్వారా విద్యుత్ ఆదాతో పాటు, పర్యావరణ పరిరక్షణకు ప్రయోజ కనకరంగా ఉంటుందనే అభిప్రాయం వ్యక్తమవుతుంది.

# ఇంజనీరింగ్ కాలేజీల క్వాలిటీ ఆధారంగానే ఫీజులు..

**హైదరాబాద్,తెలంగాణ దిశ :**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటి వరకు పాత ఫీజులే బీ టెక్ కాలేజీల్లో అమలులో ఉంటాయని కౌన్సెలింగ్ నిర్వహించారు. చాలా మంది విద్యార్థులు కూడా ఆయా కాలేజీల్లో జాయిన్ అయ్యారు. దీంతో గత సంవత్సరం ఎలాంటి ఫీజులు వసూలు చేశారో.. ప్రస్తుతం కూడా అవే ఫీజులు వసూలు చేశారు. ఆ ఫీజులకే విద్యార్థులు అడ్మిషన్లు కూడా తీసుకున్నారు. అయితే ఎప్పటి నుంచో ఇంజనీరింగ్ కాలేజీల యాజమాన్యాలు ఫీజులు పెంచాలని డిమాండ్ చేస్తున్నాయి. తాజాగా.. వీటిపై స్పందించిన రాష్ట్ర తెలంగాణ ప్రభుత్వం ఇంజనీరింగ్, ఇతర వృత్తి విద్యా కళాశాలల్లో ఫీజుల పెంపుపై ఒక కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ఫీజుల పెరుగుదల కేవలం యాజమాన్యాల డిమాండ్ ఆధారంగా కాకుండా.. ఆయా కళాశాలల్లో అందుబాటులో ఉన్న విద్య నాణ్యత, ప్రమాణాలను బట్టి మాత్రమే నిర్ణయించబడుతుందని పేర్కొంది. దీనికి సంబంధించి ప్రభుత్వం కొత్త నిబంధనలను జారీ చేసింది. ఇప్పటికే ప్రవేశాలు, తరగతులు ప్రారంభమైన నేపథ్యంలో ఈ కొత్త విధానం ప్రాధాన్యతను సంతరి ంచుకుంది.విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలనే లక్ష్యంతోనే ఈ మార్పులు తీసుకొచ్చినట్లు ప్రభుత్వం పేర్కొంది.

కొత్త ఉత్తర్వుల ప్రకారం, ఇంజనీరింగ్ కళాశాలల్లో ఫీజులను నిర్ణయించే ముందు అనేక అంశాలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంటుంది.విద్యార్థుల హాజరుశాతం,ఫేషియల్ రికగ్నిషన్‌అమలు, ఆధార్ ఆధారిత ఫీజుల చెల్లింపులు, పరిశోధనల వైపు విద్యార్థులను ప్రోత్సహించడం వంటివి ఇందులో ఉన్నాయి. అలాగే.. కళాశాలలు ఇస్తున్న విద్య నాణ్యత, విద్యార్థులకు లభించే ప్లేస్‌మెంట్ అవకాశాలు, జాతీయ, అంతర్జాతీయ స్థాయి ర్యాంకింగ్‌లు, ప్రభుత్వ నిబంధనల అమలును కూడా క్షుణ్ణంగా పరిశీలిస్తారు.

ఈ అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకుని.. ఒక సమగ్రమైన నివేదిక ఆధారంగానే ఫీజుల పెంపుపై నిర్ణయం ఉంటుంది.ఈ విధానంవల్ల నాణ్యమైన విద్యను అందించే కళాశాలలు అధిక ఫీజులు వసూలు చేయడానికి అవకాశం లభిస్తుంది. అదే సమయంలో.. తక్కువ ప్రమాణాలతో నడుస్తున్న కళాశాలలకు ఫీజుల పెంపు ఆశించినంతగా ఉండకపో వచ్చు. ఇది ఇంజనీరింగ్ విద్యలో ప్రమా ణాలను పెంచుతుం దని ప్రభుత్వం భావిస్తోంది. విద్యార్థులు ఇకపై కేవలం ఫీజుల ఆధారంగా కాకుండా.. కళాశాల నాణ్యతను బట్టి ఎంపిక చేసుకునే అవకాశం ఉంటుంది. ఈ మార్పుల వల్ల తెలంగా ణలో ఇంజనీరింగ్ విద్య మరింత పారదర్శకంగా, జవాబుదారీగా మారుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అటువిద్యార్థులు, ఇటు తల్లిదండ్రులు కళాశాలల ఎంపికలో ఈ కొత్త నిబంధనలను దృష్టిలోఉంచుకోవాల్సి ఉంటుంది.ఏటా లక్షల్లో విద్యార్థులు బీటెక్ పూర్తిచేసుకొనిబయటకు వస్తున్నారు. క్యాంపస్ ప్లేస్ మెంట్స్ అనేవి కొంత మందికి మాత్రమే వస్తున్నాయి. రానివాళ్లు బయట మార్కెట్లో ఉద్యోగం కోసం ప్రయ త్నిస్తున్నారు. చదివిన చదువుకు సంబంధం లేకుండా ఉద్యోగాలు చేసేవారు ఇప్పటికే చాలా మంది ఉండగా.. కొత్తగావచ్చేవారితో ఆసంఖ్య పెరుగుతోంది.దీనికి గలకారణం విద్యా ర్థులు కమ్యూనికేషన్ స్కిల్స్,నాణ్యమైన విద్య లేకపోవడమే. దీనిలో భాగంగానే తెలంగాణ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

# అమెరికా చదువులపై అనిశ్చితి!

## ట్రంప్ సర్కారు విధానాలే కారణం - సగానికి తగ్గిన భారత విద్యార్థులు



న్యూఢిల్లీ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధానాల వల్ల స్టూడెంట్ వీసాలపై అమెరికాకు వెళ్లేవారి సంఖ్య జూలైలో దారుణంగా తగ్గిపోయింది. జూలైలో కేవలం సుమారు 79,000 మంది మాత్రమే అమెరికాకు వెళ్లారు. 2025లో నెలవారీ గణాంకాలను పరిశీలించినపుడు జూలైలోనే అత్యధికంగా 28 శాతం తగ్గుదల కనిపించింది. భారత్ నుంచి వెళ్లే విద్యార్థులు 46 శాతం మేరకు తగ్గిపోగా, చైనా నుంచి వెళ్లేవారు 26 శాతం వరకు తగ్గిపోయారు. నిరుటితో పోల్చుకున్నపుడు వరుసగా నాలుగో నెలలో ఈ తగ్గుదల నమోదైంది. యూఎస్ ఇంటర్నేషనల్ ట్రేడ్ అడ్మినిస్ట్రేషన్ డాటాను విశ్లేషించిన బ్లూమ్‌బెర్గ్ ఈ వివరాలను వెల్లడించింది. 2023-24 విద్యా సంవత్సరంలో 3,32,000 మంది భారతీయ విద్యార్థులు అమెరికన్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో ఎన్‌రోల్ అయ్యారు. ఆ ఏడాదిలో విదేశీ విద్యార్థుల్లో అత్యధికులు భారతీయులే. ఆ తర్వాతి స్థానంలో 2,77,000 మందితో చైనా విద్యార్థులు ఉన్నారు. ఆ సంవత్సరంలో రికార్డు స్థాయిలో 11 లక్షల మంది విదేశీ విద్యార్థులు అమెరికాకు వెళ్లారు. మొదటిసారి

అమెరికాకు వెళ్లే విదేశీ విద్యార్థులు 30 శాతం మేరకు తగ్గుతారని ఆ దేశంలోని విద్యా సంస్థలు అంచనా వేశాయి. ఫలితంగా 2.6 బిలియన్ డాలర్ల మేరకు ట్యూషన్ రెవిన్యూ నష్టం వస్తుందని అంచనా వేశాయి. మరో అంచనా ప్రకారం, ఈ ఏడాదిలో 1,50,000 మంది విద్యార్థులు తగ్గుతారని, ఫలితంగా ఆగస్టు చివరి-సెప్టెంబరు ప్రారంభంలో సెమిస్టర్‌లో హయ్యర్ ఎడ్యుకేషన్ సెక్టర్‌కు 7 బిలియన్ డాలర్ల నష్టం వస్తుందని, అమెరికాలోని వివిధ నగరాల్లో 60,000కుపైగా ఉద్యోగాలపై ప్రభావం పడుతుందని తెలుస్తున్నది.

**బిగ్ బ్యూటిఫుల్ కాదు, బిగ్ అగ్లీ చట్టం!:**

ట్రంప్ సర్కారు తీసుకొచ్చిన బిగ్ బ్యూటిఫుల్ బిల్ యాక్ట్ వల్ల అనేక మార్పులు జరుగుతున్నాయి. విశ్వవిద్యాలయాలకు నిధుల కోత, ఉద్యోగులపై వేటు వంటి వాటితో పాటు భారతీయ విద్యార్థులపై ప్రతికూల ప్రభావం పడుతున్నది. తాజాగా అమెరికా స్టేట్ డిపార్ట్‌మెంట్ 6,000కుపైగా స్టూడెంట్ వీసాలను రద్దు చేసింది. వీసా స్క్రూటినీ కఠినతరం అయింది. వీటిలో సుమారు 4,000 వీసాల రద్దుకు కారణం క్రిమినల్ ఉల్లంఘనలని, ఉగ్రవాదానికి మద్దతిచ్చినందుకు 200-300 వరకు రద్దయ్యాయని తెలిపింది. మరోవైపు యూఎస్ ఇమిగ్రేషన్ అధికారులు వీసా దరఖాస్తుదారుల సామాజిక మాధ్యమాల ఖాతాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. అమెరికాకు వ్యతిరేకంగా కానీ, యాంటీసెమెటిక్ కంటెంట్ కానీ ఉన్నాయేమో చూస్తున్నారు. దీంతో దరఖాస్తుదారులు పెట్టే ప్రతి పోస్టు ముప్పు తెచ్చిపెట్టేదిగా భావించవలసి వస్తున్నది.

వీసా ఇంటర్వ్యూలు వాయిదా: స్టేట్ డిపార్ట్‌మెంట్ ఆదేశాల మేరకు కాన్సులేట్లు ఎఫ్-1 వీసాల కోసం కొత్త అపాయింట్‌మెంట్ల షెడ్యూలింగ్‌ను తాత్కాలికంగా నిలిపేశాయి. దీంతో చాలా మంది ఆశావహులు చిక్కుకుపోయారు లేదా తమ ప్రణాళికలను వాయిదా వేసుకున్నారు. ఒకవేళ ఇంటర్వ్యూలు మంజూరైనా, దరఖాస్తుదారులు మునుపెన్నడూ లేనంత స్థాయిలో తనిఖీలకు గురవుతున్నారు.

# ప్రైవేట్ ఆసుపత్రులలో ఆరోగ్య సేవలు బంద్..!?



హైదరాబాద్: పేద ప్రజల ఆరోగ్యానికి అండగా నిలిచే ఆరోగ్యశ్రీ సేవలు త్వరలోనే నిలిచిపోనున్నాయి. ప్రైవేట్ ఆసుపత్రులలో ఆరోగ్రశ్రీ సేవలు నిలిపివేయబోతున్నారని సమాచారం. దీనికి కారణం ప్రభుత్వం ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించకపోవడమే.జనవరిలో బకాయిల చెల్లింపు గురించి ప్రభుత్వం హామీ ఇచ్చినా.. అది మాత్రంఅమల్లోకి రాలేదు. దీని వల్ల ఆస్పత్రులపై ఆర్ధికభారం పడుతుందని.. అందుకే సమస్య పరిష్కారం కోసం ఆరోగ్యశ్రీ సేవలను నిలిపివేయబోతున్నట్లు ప్రకటించారు సమాజంలో అతిఖరీదైంది ఏంటంటే నాణ్యమైన వైద్యం పొందడం. ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యులు, వసత కొరత కారణంగా చాలా మంది ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్లడానికే మొగ్గు చూపుతారు. అక్కడకు వెళ్లామంటే ఆస్తులు అమ్ముకుని అప్పుల పాలు కావాల్సిన పరిస్థితి. ఈ సమస్యను పరిష్కరించడం కోసం ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకాన్ని తీసుకువచ్చిన సంగతి తెలిసిందే. దీని ద్వారా పేదలు, మధ్య తరగతి ప్రజలకు ప్రైవేటు, కార్పొరేటు ఆస్పత్రుల్లో ఉచితంగా వైద్యం అందిస్తున్నారు. ఇక కాంగ్రెస్ సర్కార్ ఆరోగ్రశ్రీ పరిధిని రూ.10 లక్షలకు పెంచిన సంగతి తెలిసిందే. మరి పేదవారి పాలిట సంజీవనిలా ఉపయోగపడే ఆరోగ్యశ్రీ సేవలు త్వరలోనే నిలిచిపోనున్నాయని సమాచారం. ఆ వివరాలు..పేదలకు ప్రైవేటు, కార్పొరేటుఆస్పత్రుల్లో ఉచితంగా వైద్యం అందించే ఆరోగ్యశ్రీ సేవలు బంద్ కానున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలు నిలిచిపోనున్నాయి. ఇందుకు కారణం ఆరోగ్యశ్రీబకాయిలు పేరుకుపోవడం. ప్రభుత్వం సకాలంలో ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించకపోవడతో.. తెలంగాణ ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్(టీఏఎన్‌హెచ్‌ఏ) ఈ నిర్ణయం తీసుకుంది. బకాయిల పెండింగ్ అంశం గురించి గతంలోనే హెచ్చరికలు జారీ చేసినా.. ప్రభుత్వం వాటిని సీరియస్‌గా పట్టించుకోలేదు. దీంతో 31 నుంచి ప్రైవేటు ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేయాలని నిర్ణయం తీసుకున్నారు. .రాష్ట్రంలోని ప్రైవేటు ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలను నిలిచిపోనున్నాయి. ఆరోగ్యశ్రీతో పాటు జర్నలిస్టులు, ఉద్యోగుల హెల్త్ స్కీమ్స్‌కు కూడా ఈ నిలిపివేత వర్తించనుందని తెలుస్తోంది.

ప్రభుత్వం సకాలంలో బకాయిలు చెల్లించకపోవడం వల్లనే ఈనిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని టీఏఎన్‌హెచ్‌ఏ తెలిపింది. ఆస్పత్రులపై ఆర్థిక భారం పెరగడం కూడా ఈ నిర్ణయానికి ఒక కారణమని అంటున్నారు.గతంలోనే అనగా ఈ ఏడాది జనవరిలోనే ఆరోగ్యశ్రీ సేవలను నిలిపివేస్తామని హెచ్చరించింది.చర్చల అనంతరం దీన్ని కొనసాగించేందుకు ఆసుపత్రులు ప్రభుత్వానికి కొన్ని విజ్ఞప్తులు చేశాయి. ఆ సమయంలో రూ.1,300-1,400 కోట్ల బకాయిలను విడుదల చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. కానీ, ఇప్పటి వరకు ఆ హామీని నెరవేర్చలేదు.

అందుకే ఆరోగ్యశ్రీ సేవలను నిలిపివేయాలని నిర్ణయించుకున్నట్లు టీఏఎన్‌హెచ్‌ఏ తెలిపింది. ఈమేరకు ఆరోగ్యశ్రీ సీఈవోకు టీఏఎన్ హెచ్‌ఏ లేఖ రాసింది.ప్రభుత్వం పెండింగ్ బకాయిలు చెల్లించకపోవడంతో.. చిన్న ఆసుపత్రులు మూతపడే పరిస్థితికి వచ్చాయని టీఏఎన్‌హెచ్‌ఏ అధ్యక్షుడు వద్దిరాజు రాకేష్ ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ప్రభుతవం 4-5 నెలల్లో బకాయిలను చెల్లిస్తామని హామీ ఇచ్చింది. ప్యాకేజీలను కూడా సవరిస్తామని తెలిపింది. కానీ ఆరు నెలలు గడిచినా వీటిని అమలు చేయలేదని తెలిపారు. అందుకే ఈ నిర్ణయం తీసుకోవాలసి వచ్చిందని తెలిపారు

# ఇంజనీరింగ్ కాలేజీల ఫీజులు.. అడ్డగోలుగా వసూళ్లు..

హైదరాబాద్: రాష్ట్రంలో ఇంజనీరింగ్ సహా ఇతర ప్రొఫెషనల్ కాలేజీల్లో ఫీజుల నిర్ధారణకు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన మార్గదర్శకాలు ఉత్తుత్తి కొలమానాలను తలపిస్తున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వం జారీ చేసిన సవరణ నిబంధనలను పక్కనబెట్టి తూతూమంత్రం గా ఫీజులను నిర్ధారిస్తున్నట్టుగా తెలుస్తోంది. ఫీజుల నిర్ధారణ కోసం సోమవారం నుంచి ప్రారంభమైన కాలేజీల పునర్విచారణ నామ్‌కేవాస్తేగా సాగుతుంది. ప్రభుత్వం సవరించిన నిబంధనల ప్రకారం కాలేజీల్లో ఏమున్నాయి? ఏం లేవో? తేల్చి ఫీజులను ఖరారు చేయకుండా కాలేజీలు ఇచ్చిన నివేదికలనే బేస్ చేసుకొని విచారిస్తున్నట్టు తెలుస్తోంది. ఇంజినీరింగ్ కాలేజీల ఫీజులపై తెలంగాణ అడ్మిషన్స్ అండ్ ఫీజు రెగ్యులేటరీ కమిటీ (టీఏఎఫ్‌ఆర్‌సీ) పునర్విచారణ నుంచి ప్రారంభమైంది. మొత్తం 160 ఇంజినీరింగ్ కాలేజీల ను సెప్టెంబర్ 3 వరకు పునర్విచారణ చేయనున్నారు. అయితే తొలిరోజై 20 కాలేజీలను పిలువగా, అందులో 17 కాలేజీలను టీఏఎఫ్‌ఆర్‌సీ అధికారులు విచారించి నట్టు తెలిసింది. మరో మూడు కాలేజీలు గైర్హాజరయ్యాయి. విచారణకు పిలిచిన కాలేజీల ఫీజులపై ఎలాంటి విచారణ జరగలేదని పలు కాలేజీల యా జమాన్యాలు తెలిపాయి. అయితే ఆయా కా లేజీల నుంచి టీఏఎఫ్‌ఆర్‌సీ అధికారులు గతంలో సమర్పించిన ఆడిటింగ్ నివేదికలు అసలైనవేనని అఫిడవిట్లు తీసుకొని పంపించేశారు.ప్రొఫెషనల్ కాలేజీల్లో ఫీజుల నిర్ధారణకు ప్రభుత్వం జారీచేసిన నిబంధనలు

పక్కకేనన్న అనుమానాలు తలెత్తుతున్నాయి. ఈ మార్గదర్శకాలు ఇప్పుడు వర్తించవని, వచ్చే బ్లాక్ (మూడేళ్లు) పీరియడ్‌కు వర్తిస్తాయని ఓ కీలక అధికారి పేర్కొన్నారు. మళ్లీ కోర్టు తీర్పు ఆధారంగా నడుచుకుంటామని, ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ముందుకెళ్తామంటూ వ్యాఖ్యానించారు. దీంతో కాలేజీల యాజమాన్యాల్లో గందరగోళం తలెత్తనున్నది.అయితే ఇంత కసరత్తు చేసి ఏం ప్రయోజనమన్న వాదనలు వినిపిస్తున్నాయి.



ఫీజుల పెంపుపై సర్కారు ఇటీవలే కీలక ఆదేశాలిస్తూ జీవో నంబర్ -33ను జారీచేసింది. కళాశాలలు సమర్పించే అకౌంట్లతో పాటు, మౌలిక వసతులు, ఫ్యాకల్టీ, కాలేజీ ర్యాంకింగ్, విద్యాప్రమాణాలను పరిగణనలోకి తీసుకొని ఫీజులను నిర్ధారించాలన్నది. కానీ అవేమీ పట్టించుకోకుండా కేవలం కాలేజీల నుంచి అఫిడవిట్లను మాత్రమే తీసుకుంటున్నారు.విద్యార్థుల హాజరు,

అకడమిక్ పనితీరు, ఫేషియల్ రికగ్నిషన్ అమలు, ఆధార్ ఆధారిత ఫీజుల చెల్లింపులు, రీసెర్చ్, పరిశోధనలు, ఆవిష్కరణలు, స్టార్టప్‌లు, రీసెర్చ్ ఆర్టికళ్ల ప్రచురణ, అవార్డులు, ప్లేస్మెంట్స్, జాతీయ, అంతర్జాతీయ ర్యాంకింగ్ పరిశీలించిన తర్వాతే ఫీజులను నిర్ధారించాలన్నది. అకౌంట్స్, ఆడిటింగ్ నివేదికలు సరైనవేనని అఫిడవిట్ సమర్పించాలంది. తప్పులు లెక్కలు, సమర్పించిన కాలేజీలపై చట్టపరంగా చర్యలు తప్పవని జీవోలో హెచ్చరించింది. అయితే సోమవారం కాలేజీల నుంచి కేవలం అఫిడవిట్లు మాత్రమే తీసుకున్నట్టు తెలిసింది.

# భూసారాన్ని దెబ్బతీస్తున్న పాలిథిన్




భూసారాన్ని దెబ్బతీస్తున్న పాలిథిన్ వినియోగాన్ని తగ్గించాలని కోరుతున్నా అధికారులు క్షేత్రస్థాయిలో వాటి వినియోగాన్ని నియంత్రించలేక పోతున్నారు. ఇందుకు ఉద్యమ తరహా మార్పు అవసరమని పర్యావరణ వేత్తలు అభిప్రాయపడుతున్నారు.

స్వచ్ఛభారత్ అమలు చేస్తున్నా గ్రామాల్లో ప్లాస్టిక్ వినియోగంపై నిషేధం అమలు కాకపోవడంతో తీవ్ర కాలుష్యం ఏర్పడుతోంది. అయితే కరోనా ఎఫెక్ట్‌తో ప్రపంచం మొత్తంగా పర్యావరణహితంగా ప్లాస్టిక్ వాడకమూ తగ్గింది. ఎక్కడపడితే అక్కడ ప్లాస్టిక్ వ్యర్థాలను జార విడుస్తున్న కారణంగా భూమిలో అవి కరగక కాలుష్యం ఏర్పడుతోంది. భూమిలో అది చేరి వాతావరణ కాలుష్యాన్నిపెంచుతోంది. కేన్సర్ వ్యాధి వ్యాప్తికి, వాతావరణం కాలుష్యానికి కారణమౌతున్న ప్లాస్టిక్‌పై ప్రభుత్వం నిషేధం విధించింది. గ్రామాల పరిధిలో ప్లాస్టిక్ వినియోగం రోజురోజుకూ పెరిగిపోతోంది. దీనికితోడు చెత్త శుద్ధి లోపించడంతో ప్రధాన రహదారుల్లో దుర్వాసన వెదజల్లుతోంది. పెళ్లిళ్లు, పండుగలు, పార్టీల్లో విచ్చలవిడిగా ప్లాస్టిక్ గ్లాసులు, కవర్ల ను వినియోగిస్తున్నారు. వినియోగం అనంతరం రహదారులు, ఖాళీ ప్రదేశాల్లో గుట్టలుగా పడేసి చేతులు దులుపుకుంటున్నారు. వాతావరణాన్ని కలుషితం చేసి మన ప్రాణాలను హరిస్తున్నాయన్న విషయం గుర్తించ లేకపోతున్నాం.

గుట్టలు గుట్టలుగా పడిఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను ఆహారంగా భావించి తింటున్న పశువులు, జంతువులు మృత్యువాత పడుతున్నాయి. ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు, సీసాలను తరచూ వినియోగిస్తూ కేన్సర్ వ్యాధి సోకే లక్షణాలు అధికంగా ఉన్నాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. చిన్న పిల్లలకు కూడా సోకే అవకాశం అధిక శాతం ఉందని సూచిస్తున్నారు. వినియోగం విపరీతంగా పెరిగి పోవడంతో కాలువలు, డ్రెయిన్లు, ఖాళీ ప్రదేశాలు, డంపింగ్‌యార్డుల్లో గుట్టలు గుట్టలుగా ప్లాస్టిక్ కవర్లు పేరుకుపోతున్నాయి. డిస్పోజల్ వస్తువుల అమ్మకాలు విపరీతంగా పెరిగాయి. దీంతో పలువురు వ్యాపార స్తులు టన్నుల కొద్ది నిల్వ చేసి అమ్మకాలు సాగిస్తున్నారు. పలువురు వ్యాపారులు షాపుల ముందు, ఆరుబయట గుట్టలుగా పేర్చి విక్రయాలు నిర్వహిస్తున్నారు. ఆఖరకు కాఫీ హోటళ్లలో కూడా ప్లేట్లలో అరటి, ఇతర ఆకులకు బదులుగా ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తున్నారు. ఆహార పదార్థాలు ప్యాకింగ్‌కు సైతం వీటిని వాడుతున్నారు. పర్యావరణా నికి తీవ్ర విఘాతం కలిగిస్తున్న ప్లాస్టిక్ వస్తువుల నిషేధంపై జిల్లా కలెక్టర్ తహశీల్దార్లకు పూర్తి అధికారాలు ఇచ్చారు. అమ్మినా, కొనుగోలు చేసినా, వినియోగించినా, ఎక్కడబడితే అక్కడ వేసినా రూ.ఐదు వేల నుంచి రూ.25 వేల వరకూ జరిమానా విధిస్తారు. విక్రయ షాపులపై దాడులు చేసి వస్తువులను స్వాధీనం చేసుకోవడం, షాపులను సీజ్ చేయడం వారిపై కేసులు నమోదు చేసే అధికారం తహశీల్దార్లకు ఉంది. ముడుపులకు లొంగి చూసీ చూడనట్లు వ్యవహరించడం పరిపాటిగా మారిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. మార్కెట్‌లో పేపర్ గ్లాసులు, పేపర్ కవర్లు, ప్లేట్లు దర్శనమిస్తున్నా వివాహాది శుభకార్యాల్లో కూడా ఎలాస్టిక్ వాడకం ఎక్కువగా ఉంటుంది. దీనిపై మరలా అధికారులు విస్తృత ప్రచారం చేయాలని ప్రజలు కోరుతున్నారు. ప్లాస్టిక్ నిషేధ ఆజ్ఞలు అమల్లో ఉన్నా అమలు కావడం లేదు. అధికారుల ఉదాశీనత, వినియోగదారుల అవగాహనలేమితో విచ్చల విడిగా వినియోగం కొనసాగుతూనే ఉంది. దీంతో టన్నుల కొద్దీ ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. ఎక్కడ చూసినా కాలువలు, డ్రెయిన్లు వీటితో నిండిపోతున్నాయి. హరిత ఉద్యమం లాగే ప్లాస్టిక్ వ్యతిరేక ఉద్యమంగా సాగితే తప్ప నిషేధం అమలు జరగదని అంటున్నారు.

# సైబర్ ఉచ్చులో చదువుకున్నవాళ్లే ఎక్కువ



హైదరాబాద్, ,: హైదరబాద్ మియాపూర్‌కు చెందిన 40 ఏళ్ల ఐటీ ఉద్యోగి, ఇన్‌స్టాగ్రామ్‌లో వచ్చిన ఓ యాడ్ ద్వారా ట్రేడింగ్ స్కామ్‌కు గురై ?38.62 లక్షలు కోల్పోయాడు. వ్యాపారంలో ?1.3 కోట్లు లాభాలుగా చూపించినా, అతని ఖాతాలో జమయిన మొత్తం కేవలం ?200 మాత్రమే. ఈ కేసును సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.బాధితుడు మొదట ఓ వాట్సాప్ గ్రూప్‌లో చేరాడు. ఈ గ్రూప్‌లో "ప్రియా శర్మ"గా తాను పరిచయం చేసుకున్న యువతి అతనికి ట్రేడింగ్ గురించీ, అధిక లాభాలు పొందే పద్ధతుల గురించీ వివరించింది. ఆమె అతనికి "యాఐ ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీ" అనే యాప్ ఉపయోగించమని సూచించింది. దీనివల్ల బ్లాక్ ట్రేడ్స్, అప్పర్ సర్క్యూట్ స్టాక్స్ వంటి విషయాల్లో మోహపూరితమైన వ్యూహాలతో అతన్ని పెట్టుబడి పెట్టించేందుకు ప్రోత్సహించిందివాట్సాప్ గ్రూప్‌లో వేరే సభ్యుల ద్వారా ఇచ్చిన టెస్టిమోనియల్స్, స్క్రీన్‌షాట్‌లతో ఆకర్షితుడైన బాధితుడు తొలుత ?50,000 పెట్టుబడి పెట్టి, తరువాత నెమ్మదిగా పెంచుతూ మొత్తం ?14.87 లక్షలు పెట్టాడు. మొత్తంగా అతను తన ఖాతా మరియు భార్య ఖాతా ద్వారా ?38.62 లక్షలు ట్రాన్స్‌ఫర్ చేశాడు.ట్రేడింగ్ జరుగుతున్న సమయంలో ప్రియా అతనికి ?1 కోటి లాభాలు వచ్చాయని చెప్పింది. కానీ, ఆ మొత్తాన్ని వెనక్కి తీసుకునేందుకు ముందు, ?18 లక్షలు ట్యాక్స్ క్లీయరెన్స్ పేరుతో డిమాండ్ చేసింది. బాధితుడు ఈ మొత్తం తన లాభాల నుంచి తీసుకోమని అడిగినప్పుడు, ఆమె దానికి అంగీకరించకుండా.. ట్యాక్స్‌ను వేరుగా చెల్లించాల్సిం దేనని చెప్పింది.ఇంకొక సంఘటనలో, హైదరాబాద్‌కు చెందిన 55 ఏళ్ల వ్యక్తిని ఇండియామార్ట్ అనే వాణిజ్య వెబ్‌సైట్‌లో ట్రాన్స్మిషన్ లైన్‌టూల్స్ కోసం వెతుకుతున్న సమయంలో, మోసగాళ్లు 1,17,646కు మోసగించారు. ఎంటర్‌ప్రైజెస్ అనే పేరుతో పర్సనల్ జాయింట్ అకౌంట్‌కు చెందినట్లుగా తమను పరిచయం చేసుకున్నారు. బాధితుడికి ఫోన్లో మాట్లాడి పర్చేజ్ ఆర్డర్ పంపించారు.ఏప్రిల్ 5న ?1,17,646 చెల్లింపును బాధితుడు చేశాడు. అయితే అప్పటి నుంచి అతనికి ఎటువంటి సరుకు రాలేదు. ఫాలో అప్‌లో, మోసగాళ్లు వాట్సాప్ ద్వారా మరిన్ని నకిలీ రసీదులు, షిప్పింగ్ డాక్యుమెంట్లు పంపించారు.సిటీ సైబర్ క్రైమ్ ఏసీపీ శివ మారుతి మాట్లాడుతూ, "బాధితుల ఫిర్యాదుల ఆధారంగా మోసగాళ్లను గుర్తించే పనిలో ఉన్నాం" అన్నారు. ఇలాంటి నేరు జరిగినప్పుడు వెంటనే 1930 నెంబర్ కు కాల్ చేయాల్సిందిగా పోలీసులు సూచిస్తున్నారు

# టచ్ మీ నాట్ గా పవన్



గుంటూరు,: ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రాజకీయాలను బాగానే అలవర్చుకున్నారు. టచ్ మి నాట్ గా ఉండటానికి అనేక కారణాలున్నాయంటున్నారు. ప్రస్తుతం ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిస్థితి కనుచూపు మేరలో బాగుపడే అవకాశం కనిపించడం లేదు. అప్పులు చేయాలి. అలాగే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి. ఇచ్చిన హామీలను అన్నింటినీ అమలు చేయాలన్నా, నాలుగేళ్ల పాటు కొనసాగించాలన్నా చాలా కష్టమే. ఇప్పుడు సహకరించినట్లు కేంద్ర ప్రభుత్వం భవిష్యత్ లో సహకరించే అవకాశం ఉండకపోవచ్చు. ఎందుకంటే దాని పరిమితులు దానికి ఉంటాయి. ఎన్నికల సమయం దగ్గర పడే కొద్దీ మరింత టైట్ చేసే అవకాశం కేంద్రంలో కనిపిస్తుంది. తనపరిమితమవుతూ.. అందుకే పవన్ కల్యాణ్ ప్రతి విషయంలో పూనుకుని తిరగకుండా తన శాఖకే పరిమితమవ్వాలని నిర్ణయించుకున్నారు. కూటమి ప్రభుత్వమని అంటున్నా అది పూర్తిగా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పనిచేయడానికే వదిలేశారు. అంటే మంచి జరిగినా, చెడు జరిగినా అది చంద్రబాబు నాయుడు ఖాతాలోకే వెళుతుంది. అమరావతి విషయాన్ని తీసుకుంటే ఇంత నిధులు పెట్టి ఎందుకు ఖర్చు చేయడం అన్న ప్రశ్న జనసేనానిలోనూ ఉంది. కానీ అదే అమరావతి సక్సెస్ అయితే? అదే సంపద సృష్టించే కేంద్రంగా మారితే? అందుకే ఆయన ప్రతి విషయంలో మౌనం పాటించినట్లే రాజధాని అమరావతి నిర్మాణం విషయంలోనూ మౌనంగా ఉండాలని నిర్ణయించారట. మళ్లీ భూసేకరణపై... ఇటీవల చంద్రబాబు నాయుడు అమరావతి రైతులతో సమావేశమై మరో నలభై నాలుగు వేల ఎకరాల సమీకరణను చేయాలని, గ్రీన్ కోర్ ఎయిర్ పోర్టుతో పాటు అనేక వాటికి భూమి అవసరమని ఆయన రైతులతో చెప్పారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తొలుత సేకరించిన 33 వేల ఎకరాలే ఎందుకని ప్రశ్నించిన పవన్ కల్యాణ్ దానికి తోడు నలభై నాలుగు వేల ఎకరాలు సేకరించాలన్న చంద్రబాబు నిర్ణయాన్ని కూడా తప్పుపట్టలేదు. అలాగే బహిరంగంగా సమర్థించలేదంటున్నారు. మనకు సంబంధం లేని విషయంగా ఆయన వ్యవహరిస్తున్నట్లే కనపడుతుంది. భవిష్యత్ లో బూమ్ రాంగ్ అయినా తాను సమర్థించలేదని చెప్పుకోవడానికి వీలవుతుందని సైలెంట్ గా ఉన్నారనిపిస్తుంది. . ఎంత సింహాచలం ఘటనపై... ఒక్క అమరావతి మాత్రమే కాదు.. ఏ ఘటన జరిగినా పెద్దగా ఆయన స్పందించడం లేదు. తిరుమలలో తొక్కిసలాట జరిగినప్పుడు అక్కడకు వెళ్లి ఊగిపోయిన పవన్ కల్యాణ్ నిన్న సింహాచలంలో గోడకూలి ఏడుగురు మరణిస్తే అక్కడకు వెళ్లకపోవడానికి కూడా కారణమదే అంటున్నారు. తాను అక్కడకు వెళితే ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడాల్సి వస్తుందని, అందుకే అక్కడకు వెళ్లకుండా కామ్ గా ఉండి జరిగిన ఘటనను మాత్రం ఖండించారు. విచారాన్ని వెలిబుచ్చారు. పైగా హోంమంత్రి వంగలపూడి అనితను కూడా అక్కడ ఘటన జరిగిన తర్వాత తీసుకున్న చర్యలపై ప్రశంసిస్తూ ట్వీట్ చేశారు. దీన్ని బట్టి పవన్ కల్యాణ్ కొంత దూరంగా ఉంటూనే పరిస్థితిని బట్టి తన మూవ్ అవ్వాలని నిర్ణయించుకున్నట్లు కనపడుతుందని పార్టీ నేతలే అభిప్రాయపడుతున్నారు.

# ఆ నేతలు ఇద్దరు ఆల్ హ్యాపీసేనా..!

విశాఖపట్టణం, : మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, బీజేఎల్పీ నేత విష్ణుకుమార్ రాజు మధ్య రేగిన వివాదాన్ని డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు మలుపు తిప్పారు. ప్రజా ఫిర్యాదులపై ఏర్పడిన శాసనసభ కమిటీ సమావేశాన్ని విశాఖలో ఏర్పాటు చేసిన డిప్యూటీ స్పీకర్ రఘురామ కూటమి పార్టీలోని ఇద్దరు నేతలతో సమావేశమయ్యారు.వారిద్దరితో అసలేం మాట్లాడారో..? ఎలా సర్ది చెప్పారో కానీ, రెండు రోజుల క్రితం చిర్రుబుర్రులాడిన గంటా.. ఎమ్మెల్యే విష్ణుతో చేతులు కలిపారు. దీంతో ఆ ఇద్దరి మధ్య చెలరేగిన వివాదానికి ఫుల్ స్టాప్ పడినట్లేనని చర్చ జరుగుతోంది. ప్రజా ఫిర్యాదులపై ఏర్పడిన శాసనసభ కమిటీకి అధ్యక్షత వహిస్తున్న డిప్యూటీ స్పీకర్ రఘురామక్రిష్ణంరాజు తొలి సమావేశాన్ని విశాఖలో ఏర్పాటు చేశారు.ఈ కమిటీలో రఘురామతోపాటు ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, విష్ణుకుమార్ రాజు, పల్లా శ్రీనివాసరావు, జగన్మోహన్, కొణతాల రామకృష్ణ సభ్యులుగా ఉన్నారు. అయితే రెండు రోజుల క్రితం విశాఖ నగరానికి చెందిన ఎమ్మెల్యేలు గంటా, విష్ణుకుమార్ రాజు మధ్య స్వల్ప వివాదం చోటుచేసుకున్న విషయం తెలిసిందే.ఇది జరిగిన రెండు రోజులకు డిప్యూటీ స్పీకర్ రఘురామ ఎంట్రీతో ఆ ఇద్దరి మధ్య గొడవకు శుభం కార్డు పడిందని అంతా చెబుతున్నారు. కూటమిలో ఉంటూ విపక్షంలా వ్యవహరించడం సరికాదన్న రీతిలో ఇద్దరూ ఇప్పుడు ఒక్కటైపోయారంట. పార్టీలు వేరైనా కూటమిలో కలిసికట్టుగా ఉంటూ విశాఖ అభివృద్ధి కోసం పాటుపడాలని ఇద్దరు సీనియర్ నేతలు కోరుకుంటున్నారని జిల్లా రాజకీయవర్గాల్లో చర్చ నడుస్తోంది.విశాఖ ఫిల్మ్ నగర్ భూముల లీజు విషయంలో స్థానిక ఎమ్మెల్యే గంటాకు తెలియకుండా బీజేఎల్పీ నేత విష్ణుకుమార్ రాజు మిగిలిన ఎమ్మెల్యేలతో కలిసి కలెక్టర్ కు వినతి పత్రం పంపడం వివాదానికి దారితీసింది. ఈ అంశంపై విశాఖ కార్పొరేషన్ మేయర్ ఎన్నిక సందర్భంగా కలుసుకున్న విష్ణు, గంటా.. ఫిల్మ్ నగర్ లీజుల విషయంపై బహిరంగంగా వాదులాడుకున్నారు. ఈ విషయంలో బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు క్షమాపణ చెప్పినా, గంటా తీవ్ర మనస్థాపంతో అక్కడి నుంచి వెళ్లిపోయారు.విశాఖ ఫిలింనగర్ క్లబ్ కు గత ప్రభుత్వం కేటాయించిన 5 ఎకరాల భూమికి సంబంధించి కలెక్టర్ ను కలిసి విష్ణుకుమార్ రాజు లేఖ ఇవ్వడంపై గంటా మండిపడ్డారట. తన సంతకం లేకుండా తన నియోజకవర్గానికి సంబంధించిన అంశంపై కలెక్టర్ కు లేఖ ఎలా ఇస్తారంటూ విష్ణుపై గంటా ఆగ్రహం వ్యక్తం చేశారట.దీనిపై విష్ణుకుమార్ రాజు స్పందిస్తూ?ఫిల్మ్ క్లబ్ కు కేటాయించిన భూమి అలాట్ మెంట్ లెటర్లో 33 ఏళ్లు అనేది మిస్సయ్యిందని?దీనిపై కరెక్షన్ చేయడానికే కలెక్టర్ ని కలిసి లేఖ ఇచ్చినట్లు వివరణ ఇచ్చారు. స్థానిక ఎమ్మెల్యే సంతకం తీసుకుని కలెక్టర్ కి ఇవ్వాలని..అలా జరక్కపోవడంతో గంటాకు విష్ణు సారీ కూడా చెప్పారట. దీంతో ఇద్దరి మధ్య తలెత్తిన విబేధాలు, రఘురామ ఎంట్రీతో సద్దుమణిగినట్టేనని అంటున్నారు. విష్ణు వర్సెస్ గంటా మధ్య గొడవలు ఇప్పటివి కావని..ఎప్పటినుంచో ఇద్దరి మధ్య పచ్చిగడ్డి వేస్తే భగ్గుమంటోందన్న చర్చ విశాఖ జిల్లా రాజకీయాల్లో నడుస్తోంది. ఎందుకంటే విశాఖ ఉత్తర నియోజకవర్గానికి విష్ణుకుమార్ రాజు ఎమ్మెల్యే. దాన్ని ఆయన కంచుకోటగా మార్చుకున్నారు. 2014లో అదే నియోజకవర్గం నుంచి టీడీపీ-బీజేపీ అభ్యర్థిగా రాజు గెలుపొందారు.ఆనాటి నుంచి నియోజకవర్గంలో ఆయనకు మంచి సంబంధాలే ఉన్నాయట. 2019లో అదే నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా విష్ణుకుమార్ రాజు, టీడీపీ నుంచి గంటా, వైసీపీ నుంచి కేకేరాజు పోటీ చేశారు. ఆ ఎన్నికల్లో గంటా విజయం సాధించారు. ఆ తర్వాత గంటా, రాజుకు మధ్య మాటలయుద్ధం తారస్థాయిలో ఉండేదట. ఒకరినొకరు ముఖం చూసుకోని స్థాయికి వెళ్లిపోయాయని వారి సన్నిహితుల మధ్య టాక్ విన్పిస్తోంది.అయితే, నిన్నటి వరకు కయ్యానికి కాలుదువ్విన ఇద్దరు నేతలు..ఇప్పుడు ఆల్ హ్యాపీస్ అంటూ చెట్టాపట్టాలేసుకొని తిరుగుతున్నా, లోలోపల మాత్రం మంట రగులుతూనే ఉంటుందని ఆ నియోజకవర్గం నేతలు మాత్రం గుసగుస లాడుకుంటున్నారట. రాబోయే రోజుల్లో ఈ వ్యవహారం ఇంకెన్ని మలుపులు తిరుగుతుందో..ఇలాగే కలిసిమెలిసి ఉంటారా లేక మళ్లీ రోడ్డెక్కి రచ్చ చేస్తారా అనేది చూడాలి.

# జర మమ్మల్ని పట్టించుకోండి సార్లు?



మహబూబాబాద్: మహబూబాబాద్ పట్టణంలో చెత్త సేకరణ కోసం తడి, పొడి(డస్ట్‌బిన్స్) బకెట్లు మున్సిపాలిటీ ద్వారా గతంలో ఏర్పాటు చేసిన చెత్త బకెట్లు కాలక్రమమైన కనుమరుగవ్వడం జరిగింది. వార్డులలో ప్రధాన రహదారుల లో ఏర్పాటు చేసినటువంటి చెత్త బకెట్లో ప్రజలంతా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని మున్సిపాలిటీ వారు ఇచ్చినటువంటి పిలుపుతో ప్రజలంతా సహకరిస్తూ మున్సిపాలిటీ వారు ఏర్పాటు చేసిన నూతన విధానపు తడి, పొడి చెత్త సేకరణ బకెట్ల లో చెత్తను వేస్తూ మున్సిపాలిటీకి సహకరిస్తూ, శుభ్రతను జీవనశైలిలో భాగంగా అలవాటు చేసుకోవడం జరిగింది. మున్సిపాలిటీ అధికారులు ప్రధాన రహదారుల లో చెత్తను శుభ్రపరుస్తూ, వార్డులలో చెత్త వేసి ప్రాంతంలో బకెట్స్ లేకపోయినా అలవాటుగా అక్కడే పడవ వేయడంతో,ఆ ప్రాంతం చెత్తతో నిండి దుర్వాసనలు వెదజల్లుతూ, అపరిశుభ్రంగా కాలనీలు దర్శనమిస్తు ఉండడంతో పందులు స్వైర విహారం చేస్తూ, ఆచెత్తా చెదారం వలన ఈగలు, దోమలు అధికముగా పెరుగుతూ, ఇంటి పరిసరాల ప్రాంతాలలో చేరి,కుటుంబాలు అనారోగ్య సమస్యలకు, పరోక్షంగా కారణమవుతున్నాయి. మునిసిపాలిటీ అధికారులు, నామ మాత్రపూ శుభ్రాతను పాటిస్తూ, పట్టించుకోక పోవడంతో స్థానికంగా నివసించే ప్రజలఇండ్లలో బకెట్లు నిండి చెత్త క్రిందపడుతూ,చెత్త నుండి వచ్చే దుర్వాసనలతో బాధపడుతున్నమని ఆవేదన వ్యక్త పరుస్తున్నా రు. ఇకనైనను,(డస్ట్ బిన్స్) తడి,పొడిచెత్త బకెట్లను అన్నివార్డులలో ఎక్కువగా ఏర్పాటు చేసి,ప్రతిరోజు చెత్తను తరలించ వలసినదిగా, డ్రైనేజీలు శుభ్రపరచ వలసిందిగా, ప్రజలందరూ మున్సిపాలిటీ అ ధికారులకు,ప్రజా ప్రతినిధులకు విన్నవించు కుంటున్నారు.

# కృష్ణానదిపై ప్రతిష్ఠాత్మక హైలెవల్ వంతెన!



మహబూబ్ నగర్: ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా గద్వాల మండలం కొత్తపల్లి నుంచి ఆత్మకూరు మండలంలోని జూరాల గ్రామాన్ని కలుపుతూ కృష్ణానదిపై ఒక ప్రతిష్ఠాత్మక హైలెవల్ వంతెన నిర్మాణానికి రంగం సిద్ధమైంది. ప్రాంతం విషయంలో స్పష్టత రావడంతో రోడ్లు, భవనాల శాఖ ఈ వంతెన నిర్మాణానికి సంబంధించిన టెండర్ల ప్రక్రియను ఇప్పటికే ప్రారంభించింది. ఈ వంతెన నిర్మాణానికి సంబంధించిన టెండర్ల దాఖలుకు నేడు ఆఖరి తేదీగా గడువు విధించినట్లు రోడ్లు, భవనాల శాఖ అధికారులు తెలిపారు. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత, ఎల్-1గా నిలిచిన గుత్తేదారులతో ఒప్పందాలు పూర్తి చేసి.. వచ్చే వేసవి కాలంలో వంతెన నిర్మాణ పనులను అధికారికంగా మొదలు పెట్టే అవకాశం ఉందని అధికారులు తెలియజేశారు.ప్రస్తుతం ఉన్న జూరాల డ్యాం వంతెనపై భారీ వాహనాల రాకపోకలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. డ్యాం వంతెనపై 10 టన్నులకు మించి వాహనాల రాకపోకలు నిషేధించినప్పటికీ.. అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా సుమారు 45 టన్నుల బరువున్న వాహనాలు సైతం రాకపోకలు సాగిస్తున్నాయి. దీని కారణంగా వంతెన బేరింగ్ వ్యవస్థ దెబ్బతినే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలోనే భవిష్యత్తు అవసరాలను, డ్యాం భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ నాలుగు వరుసల అదనపు వంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి.తొలిదశలో రూ. 84.26 కోట్ల విలువైన పనులకు రోడ్లు, భవనాల శాఖ ద్వారా టెండర్లు పిలిచారు. ఈ వంతెన నిర్మాణంతో పాటుగా.. ఆత్మకూరు వైపు, గద్వాల మండలం కొత్తపల్లి వైపు రెండువైపులా కలిపి 10.50 కి.మీ. మేర నూతన రహదారి నిర్మాణం కూడా చేపట్టనున్నారు. దీనికి సంబంధించిన టెండర్లు రెండో దశలో పిలిచే అవకాశం ఉంది. వంతెన నిర్మాణ ప్రాంతంపై తొలుత కొంత సందిగ్ధత నెలకొంది. రేవులపల్లి వద్దనే వంతెన నిర్మించాలని అక్కడి గ్రామాల ప్రజలు కోరగా.. కొత్తపల్లి గ్రామం వద్ద నిర్మించాలని గద్వాల పట్టణంతో పాటు పలు గ్రామాల ప్రజలు పట్టుబట్టారు.భవిష్యత్తు అవసరాలను, కొత్తకోట - గద్వాల - మంత్రాలయం జాతీయ రహదారి ప్రతిపాదనలను దృష్టిలో ఉంచుకుని అధికార యంత్రాంగం కొత్తపల్లి వైపు మొగ్గు చూపింది. కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్న ఈ జాతీయ రహదారి మంజూరైతే.. అది జూరాల వద్ద కృష్ణానది మీద వంతెన నిర్మాణంతో గద్వాలకు అనుసంధానం కానుంది. ఈ ప్రతిపాదన కూడా కొత్తపల్లి వద్ద వంతెన నిర్మాణానికి బలం చేకూర్చింది. కొత్తపల్లి-జూరాల గ్రామాల మధ్య కృష్ణానదిపై మొ త్తం 1.50 కి.మీ పొడవుతో దీనిని నిర్మించనున్నారు. నూతన రహదారి, బ్రిడ్జి కలిపి మొ త్తం అంచనా వ్యయం రూ. 121.92 కోట్లు. ఈ వంతెన నిర్మాణం పూర్తయితే గద్వాల, ఆత్మకూరు ప్రాంతాల మధ్య రవాణా మరింత సులభతరం కావడమే కాక, జూరాల డ్యాం వంతెనపై ఉన్న భారం కూడా గణనీయంగా తగ్గుతుంది.

## ఆలయ అభివృద్ధి పనులను
# యుద్ధప్రాతిపదికన పూర్తి చేయండి

జయశంకర్ భూపాలపల్లి : కొడవటంచ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అధికారులకు, గుత్తేదార్లకు సూచించారు. భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ మండలం కొడవటంచ గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలోని వేడుకల మందిరంలో ఆలయ చైర్మన్, భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్, దేవాదాయశాఖ,పీఆర్, ఆర్ అండ్ బీ, టూరిజం, మిషన్ భగీరథ, ఆర్ డబ్ల్యూ ఎస్ ఈఈలు, డీఈలు, ఏఈలు మరియు రేగొండఎమ్మార్వో, ఎంపీడీవో, గుత్తేదారులతో ఎమ్మెల్యేసమీక్షా సమావేశాన్నినిర్వహించారు. సమీక్షాసమావేశంనకు ముందు ఎమ్మెల్యే బాలాలయంలో స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాలను ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం జరిగిన సమీక్షా సమావేశంలోఆలయంలో జరుగుతున్న వివిధ పనుల పురోగతిపై అధికారులను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నా రు. గర్భగుడి,అన్నదాన సత్రాలు, క్యూలైన్లు, విమాన గోపురం, అర్ధమం డపం, ఆర్చి తదితర పనులపై రివ్యూలో చర్చ జరిపారు. అదేవిధంగా, మరో మూడు నాలుగు నెలల్లోపు అన్ని పనులు పూర్తయితే ఆలయ పున:ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డిని ఆహ్వానిస్తా ననిఎమ్మెల్యే తెలిపారు. దాదాపు వంద ఏళ్ల కిందట స్వామివారికి ఆల యాన్ని నిర్మించారని,ఆలయాన్ని పట్టించుకునే నాథులులేక ఇన్నాళ్లు నిర్లక్ష్యానికి గురైందన్నారు. ప్రజాప్రభుత్వంఏర్పడిన వెంటనే రూ. 12.15 కోట్లతో ఆలయంలో అభి



వృద్ధి పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఇందులో ప్రధానంగా విమానగోపురం అర్ధమండపం,మహా మండపం పునర్నిర్మాణానికి రూ. 3. 77 కోట్లు కేటాయించినట్లు తెలిపా రు. అద్దాల మండపం కోసం రూ. 5లక్షలు, అల్వార్‌నిలయానికి రూ. 1. 10లక్షలు, పాకశాల భవనానికి రూ. 7.5 లక్షలు, క్యూలైన్ల నిర్మాణానికి రూ. 30 లక్షలు, అన్నదాన సంత్రానికి రూ. 40లక్షలు, ఆలయంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి రూ. 15 లక్షలు, భక్తుల బస కోసం రూ. 5.5 లక్షలు, రూ. 50 లక్షలతో చుట్టూ కాంపౌండ్, తాగునీటి ట్యాంక్ కోసం రూ. 30లక్షలు, ఈవో, ఇతర అధికారుల ఆఫీస్ కోసం రూ. 50 లక్షలు, అర్చకుల వసతి గృహాలకు రూ. 50 లక్షలతో ప్రస్తుతం పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. గణపురంబుద్దారంగ్రామం నుండి కొడవటంచ గ్రామం వరకు నిర్మాణంలో ఉన్న రెండు వరుసల రహదారి నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఆశాఖ అధికారులకు సూచించారు.

# రేషన్ బియ్యం కొట్టేసేందుకు కొత్త మార్గాలు..



మహబూబ్ నగర్: మహబూబ్‌నగర్ జిల్లాలో రేషన్ బియ్యం గోదాంలనుంచి హమాలీలు భారీ దోపిడీకి పాల్పడుతున్నారు. పే దలకు చేరాల్సిన సన్నబియ్యాన్ని సంచులకు కన్నాలు వేసి పక్కదారి పట్టిస్తున్నారు. దీనిపై అధికారులు స్పందించాలని ప్రజలు, డీలర్లు డిమాండ్ చేస్తున్నారు.తెలంగాణ ప్రభుత్వం రేషన్ కార్డు లబ్ధిదారు లకుసన్న బియ్యం పంపిణీ చేస్తున్న సంగతితెలిసిందే. పేదలు పస్తు లుండొద్దనే ఉద్దేశ్యంతో సన్నబియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టారు. అయితే.. కంచె చేను మేసిన చందంగా రేషన్ బియ్యం గోదాంలో హమాలీల భారీ దోపిడీకి పాల్పడుతున్నారు. పేదలకు సరఫరా చేయాల్సిన రేషన్ బియ్యం గోదాంల నుంచే పక్కదారి పడుతోంది. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని స్టాక్ పాయింట్ నుంచి రేషన్ దుకాణాలకు సన్నబియ్యం తరలిస్తున్న క్రమంలో.. హమాలీలే సంచులకు కన్నాలు వేసి బియ్యాన్ని కొల్లగొడుతున్న తీరు ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.జిల్లాలో మహబూబ్‌నగర్, దేవరకద్ర,జడ్చర్లలో మొత్తం మూడు స్టాక్‌పాయింట్లు ఉన్నాయి. వీటి ద్వారా కార్పొరేషన్, మూడు పురపాలక సంఘాలు,17మండలాల పరిధిలోని 506 రేషన్ దుకాణాలకు 5,902 మెట్రిక్ టన్నుల సన్నబియ్యం ప్రతినెలా సరఫరా అవుతుంది. ఈ కోటాను 2,71, 760 మంది లబ్ధిదారులకు డీలర్లు పంపిణీ చేయాల్సి ఉంటుంది. అక్టోబరుకోటా బియ్యాన్ని లారీల్లోకి లోడ్ చేస్తుండగా.. కొందరు హమాలీలు గుట్టుచప్పుడు కాకుండా బియ్యం సంచులకు కత్తితో కన్నాలు వేస్తున్నారు. ఆ తర్వాత ఆ బియ్యాన్ని వేరే చిన్న సంచుల్లోకి మార్చితరలిస్తున్నారు. అందుకు సంబంధించిన వీడియోలు ఇటీవల సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.కొంత కాలంగా తమకు స్టాక్ పాయింట్ల నుంచి వచ్చే ప్రతి సంచిలోనూ 5నుంచి 8 కిలోల వరకు తరుగు వస్తోందని రేషన్‌డీలర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈతరుగుకు తామే బాధ్యత వహించాల్సి వస్తోందని వాపోతున్నారు. తాజాగా డీలర్ల నష్టానికి,పేదలకోటా తగ్గడానికి కారణం ఈహమాలీలేనని స్పష్టమైంది. ప్రభుత్వంరేషన్ డీలర్లకు క్వింటాలుకు రూ. 1.50చొప్పున కమిషన్ చెల్లిస్తుంది. కానీ బియ్యం లబ్ధిదారుల కుచేరకముందే సరఫరా వ్యవస్థలో ఉన్నవారేఇలాదోపిడీకి పాల్పడటం ఆందోళన కలిగిస్తోంది. దళారుల సహకారంతో ఈతరుగు బియ్యాన్నిపక్కకు మళ్లించి,బ్లాక్ మార్కెట్ లోవిక్రయిస్తున్నారనే ఆరోప ణలు కూడా వినిపిస్తున్నాయి. ఈ దోపిడీ వీడియోవైరల్ అయినప్పటికీ.. ఇప్పటివరకు జిల్లా పౌర సరఫరాల శాఖగానీ,ఉన్నతాధికారులు గానీఅధికారికంగాస్పందించిన దాఖలాలు లేవు. ఈ వీడియోపై విచారణకు ఆదేశించి, దోపిడీకి పాల్పడిన హమాలీలు, దీనివెనుక ఉన్నపెద్ద వ్యవస్థపై కఠిన చర్యలు తీసుకోవాలనిప్రజలు,డీలర్ల సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# తలసరి ఆదాయం 11.5 లక్షలా..?

హైదరాబాద్: దేశంలో స్వచ్ఛతకు, చదువులకు, ఆర్థిక స్థితిగతులకు ఆయా శాఖలు ర్యాంకులు ఇస్తుంటాయి. తాజాగా 2024 25 ఆర్థిక సర్వే ఆధారంగా దేశంలోని జిల్లాలకు ర్యాంకులు ప్రకటించింది. ఇందులో తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా దేశంలోనే అత్యంత సంపన్న జిల్లాగా అగ్రస్థానంలో నిలిచింది. ఈ జిల్లా తలసరి సామాన్య ఆదాయం సుమారు 11.46 లక్షలు.రంగారెడ్డి జిల్లా హైదరాబాద్ అనే మెట్రో నగరంలో భాగంగా ఉంది. ప్రధానంగా ఐటీ రంగం, బయోటెక్నాలజీ, ఫార్మాస్యూటికల్ పరిశ్రమల విస్తారమైన ప్రాథమిక కార్యకలాపాలు ఈ పెరుగుదలకు ముఖ్య కారణాలు. అపరిమితమైన రవాణా కనెక్టివిటీ, ఆధునిక సాంకేతిక పార్కులు, మలుపు తిరుగుతున్న వ్యాపార వాతావరణం ప్రాంత ఆర్థికాభివృద్ధిని భారీగా పెంచాయి.ద్వితీయ స్థానం హర్యానా రాష్ట్రంలోని గురుగ్రామ్‌కు (రూ. 9.05 లక్షలు), మూడోది బెంగళూరు అర్బన్ (రూ. 8.93 లక్షలు), తర్వాత ఉత్తరప్రదేశ్‌లో గౌతమ్ బుద్ధనగర్ (నోయిడా), హిమాచల్ ప్రదేశ్‌లో సోలాన్, గోవా, సిక్కిం, కర్ణాటకలో దక్షిణ కన్నడ, మహారాష్ట్ర ముంబై, గుజరాత్ అహ్మదాబాద్ తదితర ప్రాంతాలు ఉన్నాయి. ఈ జాబితాలోని ప్రాంతాలు ఐటీ, పరిశ్రమలు, పారిస్కార్లు, పర్యాటకం, ఆర్థిక కార్యకలాపాలతో దేశ ఆర్థిక శక్తికి పెరుగుదల తేవడానికి తోడ్పడుతు న్నాయి.రంగారెడ్డి జిల్లాలోని ఆర్థిక ప్రగతి మెట్రో జనాభా ప్రభావం, నగర, పట్టణాల విస్తీర్ణానికి సంబంధించినది. దీనివల్ల స్థానిక స్థాయిలో ఉద్యోగాలు పెరిగి, పెట్టుబడులు పుంజుకోవడమే కాకుండా, దేశ ఆర్థిక వ్యవస్థలో విజయవంతమైన కేంద్రంగా అధిక పాత్ర పోషిస్తోంది. గురుగ్రామ్, బెంగళూరు అర్బన్, నోయిడా తదితర పట్టణాలు కూడా ఐటీ కారిడార్లు ఉన్న నగరాలే. ఆర్థిక ప్రగతిలో ఐటీ రంగం కీలక పాత్ర పోషిస్తోంది.ఈ విజయం స్థానిక ప్రభుత్వాలు, దేశ ఆర్థిక విధానంలో స్థానిక సామర్థ్యాన్ని గుర్తించి, మరింత అభివృద్ధి సాధించేలా ప్రణాళికలు చేయడానికి ప్రేరణ కల్పిస్తోంది. రంగారెడ్డికి ఇలాంటి ఆర్థిక స్థానాన్ని మరింత పెంచుకునే అవకాశాలు ఉంటాయి.


## గంజాయి నియంత్రణపై పోలీస్ అధికారుల ప్రత్యేకమైన దృష్టి

మహబూబాబాద్: మహబూబాబాద్ నూతనంగా జిల్లాగా ఏర్పడిన తర్వాత అతి తక్కువ కాలంలోనే మహబూబాబాద్ అడ్డాగా గంజా వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగిస్తూ గంజా విక్రయాలకు ప్రభుత్వహాస్టల్లో మైనర్ విద్యార్థులను, ఆటోడ్రైవర్లను, ముఖ్యంగా యువతకు విక్రయాలు జరుపుతూ జిల్లా నలుమూలల కు చేరవేసేందుకు స్మశానవాటిక, నర్సంపేట బైపాస్ రోడ్డులోని గుడి ప్రాంగణం, అనంతారం హాస్టల్ పై భాగాన , ప్రభుత్వ హాస్టల్లో, రైల్వే స్టేషన్ ప్రాంగణంలోని నూతన కాలనీల వైపు, గుండ్లకుంట పై భాగాన, బస్టాండ్ ప్రాంగణం, సిసి కెమెరాలు లేని ప్రాంతాలలో, ప్రజలు రాకపో కలు జరపని ప్రాంతాలను ఎంచుకొని, యువతకు గంజా చేరవేయడ ంతో యువత కొనుగోలు జరుపుటకు డబ్బుల కొరకు తప్పుడు మార్గాల నఎంచుకొని వచ్చిన డబ్బుల ద్వారా గంజా కొనుగోలు చేసి సిగిరెట్స్ ద్వారా స్వీకరిస్తు అనారోగ్యానికి గురవుతూ తల్లిదండ్రులను ఇబ్బందు లకు గురిచేయడం జరుగుతుంది. వారిపిల్లల ప్రవర్తనలో వచ్చే మార్పులను, యువత తల్లిదండ్రులు వారి బాధను ఎవరితోనూ చెప్పుకోలేక నరకయాతన అనుభవించడం జరుగుతుంది. గంజా వలన ఇబ్బందులపాలవుతున్న యువత తల్లిదండ్రుల ఆవేదన అయ్యా పోలీస్ అధికారులు గంజా నిర్మూలన కేవలం పోలీస్ వ్యవస్థతో మాత్రమే సాధ్యమవుతుందని, ఉన్నతాధికారులు గంజా నియంత్రణకు ప్రత్యేక దృష్టి పెట్టాలని పోలీస్ ఉన్నతాధికారులను కోరుకుంటున్న ప్రజలు.

# గన్నుకు ఎదురు నిలిచి గవర్నర్‌గా గెలిచి..




అగ్రరాజ్యంలో తుపాకుల సంస్కృతి చాలా ఎక్కువ. ప్రపంచాన్ని పిడికిట పట్టాలని చూసేఅక్కడి ప్రభుత్వాలు తమ పౌరుల గుప్పిట నుంచి గన్‌లను తప్పించడానికి నానా తంటాలూ పడుతుంటాయి. అయితే ఈ విధానానికి వ్యతిరేకంగా నోరు మెదిపిన అతికొద్ది మంది రాజకీయ నాయకుల్లో మన హైదరాబాదీ మహిళ గజాలా హష్మి ఒకరు. అసాల్ట్ రైఫిల్ రద్దు, మహిళలకు సంతాన హక్కులు, లింగవి వక్ష తదితర సమస్యల మీద తన గొంతును విస్పష్టంగా వినిపించే ఈమె వర్జీనియా గవర్నర్‌గా గెలుపు బావుటా ఎగురవేశారు. అమెరికా రాష్ట్రాల్లోనే ఈ పదవిని తొలిసారిగా చేపట్టిన ముస్లిం మహిళగా రికార్డు సృష్టించిన ఈమె హైదరాబాద్‌లోనే జన్మించారు. అధ్యాపక వృత్తి ఎంతో బలమైనది. స్ఫూర్తిదాయకమైనది కూడా.విద్యాబోధన అన్నది నాలుగు గోడల మధ్యే జరిగినా సమాజంలోని అడ్డుగోడలను కూల్చివేసే శక్తి దానికి ఉంది. పాఠంతో పాటు విలువలూ నేర్పే బాధ్యతను అధ్యాపకులు తీసుకుంటారు. అందుకే 30 సంవత్సరాలపాటు అధ్యాపక వృత్తిలో పనిచేసిన గజాలా క్రమంగా ప్రజాసేవ బాటపట్టారు. సమాజ ఉన్నతిని ఆకాంక్షించే తన ఆలోచనలను నలుగురితో పంచుకున్నారు. వాళ్లదన్నునూ పొందారు. అధికారంలో ఉన్న ట్రంప్ పార్టీకి వ్యతిరేకంగా నిలబడ్డా సరే స్పష్టమైన ఆధిక్యంతో గెలిచి మహిళాశక్తితో పాటు భారతీయుల సత్తానీ చాటారు. గజాలా తల్లిదండ్రులిద్దరూ హైదరాబాదీలే. ఆమె తల్లి తన్వీర్ హష్మి ఉస్మానియా విశ్వవిద్యాలయంలో బీఏ, బీఈడీ చదివారు. తండ్రి జియా హష్మిఅలీగఢ్ ముస్లిం యూనివర్సిటీలో ఎంఏ, ఎల్‌ఎల్‌బీ చేశారు. ఆమె తాతయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆర్థిక విభాగంలో ఉద్యోగం చేశారు. గజాలా 1964 జులైలో హైదరాబాద్‌లోనే పుట్టారు. ఇక్కడి మలక్‌పేటలోని అమ్మమ్మ, తాతయ్యల ఇంట్లో నాలుగేండ్ల వయసు వచ్చేవరకూ పెరిగారు. అప్పటికే తండ్రి అమెరికా వెళ్లిపోయారు. ఆయన సౌత్ కరోలినా విశ్వవిద్యాలయం నుంచి అంతర్జాతీయ వ్యవహారాల్లో పీహెచ్‌డీ చేశారు. ఆ తర్వాత అధ్యాపక వృత్తిలో ప్రవేశించి అక్కడి సెంటర్ ఫర్ ఇంటర్నేషనల్ స్టడీస్‌కి డైరెక్టర్ స్థాయి దాకా ఎదిగారు. గజాలా నాలుగేండ్ల వయసులో తల్లి, సోదరుడితో కలిసి తండ్రి దగ్గరికి వెళ్లిపోయారు. అప్పటినుంచి అక్కడే స్థిరపడ్డారు. ఇప్పటికీ ఆమె బంధువులు హైదరాబాద్‌లోనే నివసిస్తున్నారు. తనకు హైదరాబాద్ అన్నా, తన బంధువులన్నా ఎంతో ఇష్టమని చెబుతుంటారామె. విద్యావంతుల కుటుంబం నుంచి వచ్చిన గజాలా చిన్నతనం నుంచే పాఠశాలలో చురుగ్గా ఉండేవారు. అక్కడి విద్యా సంస్థలు, ప్రభుత్వం నుంచి ఎన్నో ప్రోత్సాహకాలు, స్కాలర్‌షిప్‌లను అందుకున్నారు. సదరన్ జార్జియా యూనివర్సిటీ నుంచి బీఏఆనర్స్ చదివారు. తర్వాత అమెరికన్ లిటరేచర్‌లో అట్లాంటాలో పీహెచ్‌డీ చేశారు. ఇద్దరుకూతుళ్లు యాస్మిన్, నూర్. కుటుం బంతో కలిసిఆమె రిచ్‌మండ్‌లోఉంటున్నారు. అక్కడి రేనాల్డ్స్ కమ్యూనిటీ కాలేజీలో లిటరేచర్ బోధించారు. అంతేకాదు అక్కడి సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ ఇన్ టీచింగ్ అండ్ లెర్నింగ్‌కు వ్యవస్థాపక డైరెక్టర్‌గానూ ఉన్నారు. మొత్తంగా విద్యాబోధనలో ఆమెది 30ఏండ్ల అనుభవం. తొట్టతొలిగా 2019 ఎన్నికల్లో డెమోక్రాట్ల తరఫున పోటీ చేసి వర్జీనియా సెనేట్‌లోకి అడుగుపెట్టారు గజాలా. దక్షిణాసియా నుంచిఈస్థానానికి ఎన్నికైనతొలి ముస్లిం మహిళగా అప్పుడదొక రికార్డు. ఆతర్వాత జరిగిన 2023 ఎన్నికల్లోనూ ప్రత్యర్థిని చిత్తు చేస్తూ అవతలి వ్యక్తి కన్నా 60 శాతం ఎక్కువ మెజారిటీతో గెలిచారు. ఈసారి మరింత ప్రభావవంతంగా పనిచేశారు. 2024లో విద్య, వైద్య కమిటీకి చైర్‌పర్సన్‌గా పనిచేశారు. ఇక, 2025 ఎన్నికల్లో ఏకంగా వర్జీనియా రాష్ట్ర లెఫ్టినెంట్ గవర్నర్‌గా ఎన్నికై చరిత్ర సృష్టించారు. ప్రతి వ్యక్తికీ సమాన అవకాశాలు, నాణ్యమైన విద్య,వైద్య సదుపాయాల గురించి ఆమెఎప్పుడూ మాట్లాడతారు. ముఖ్యంగా మహిళలకు సంబంధించి చేయాల్సిన పోరాటాలెన్నో ఉన్నాయని ఆమె నమ్ముతారు. అందుకే తొలిసారి సెనేట్‌లో అడుగు పెట్టినప్పుడే 'రైట్‌టు కాంట్రాసెప్షన్ యాక్ట్ 2022'ను ప్రవేశ పెట్టారు. గర్భం ధరించాలా వద్దా అన్నది మహిళలు కూడా నిర్ణయించుకోగలిగేలా, వాళ్ల ఆలోచనను బట్టిగర్భనిరోధకాలను వాడే అవకాశాన్ని కల్పించేలా రూపొందించిన చట్టం ఇది. అయితే చట్ట సభలో ఇది ఆమోదం పొందినా, అప్పటి గవర్నర్ దీన్ని తిరస్కరించారు. అయినా మహిళలకు సంతాన హక్కుల విషయంలో ఆమెగొంతుకను వినిపిస్తూనే ఉన్నారు. అమెరికాలో ఎవరి దగ్గరైనా విచ్చలవిడిగా తుపాకులు ఉండటం వల్ల ఎందరి ప్రాణాలకో నష్టమని, ఈ సంస్కృతిని నిర్మూలించేందుకు తన వంతుగా చేయగలిగినంతా చేస్తానని ఆమె తన హామీల్లో పదేపదే చెప్పారు. దానికి సంబంధించి చేస్తున్న చట్టాల్లో తొలి నుంచీ కీలకంగా వ్యవహరిస్తున్నారు. తుపాకులు జారీ చేసేటప్పుడు వారి నేపథ్యాన్ని పరిశీలించడం మొదలు, దాన్ని జాగ్రత్తగా దాచేందుకు, ప్రమాదకర వ్యక్తుల నుంచి గన్నులను తిరిగి తీసుకునేందుకు, అసాల్ట్ రైఫిల్ (అధిక సామర్థ్యం ఉండే, గుంపులపై దాడికి వాడే గన్) రద్దుకు సంబంధించి తీసుకురావల్సిన చట్టాల మీద ఆమె ఫోకస్ చేస్తున్నారు. మొత్తానికి శాంతియుత సమసమాజాన్ని నెలకొల్పడమే తన ధ్యేయంగా ప్రయాణిస్తున్న ఆమె ఇప్పుడు అందుకున్న కొత్త పదవి ద్వారా దాన్ని సాధిస్తారని ఆశిద్దాం! ఆ నిషేధం నుంచే..: డొనాల్డ్ ట్రంప్ తొలిసారి అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైనప్పుడు 2017 సంవత్సరంలో కొన్ని దేశాలపై అమెరికా ప్రయాణ నిషేధాన్ని విధించారు. వాటిలో ముస్లిం జనాభా అధికంగా ఉండే ఇరాన్, ఇరాక్, లిబియా,సూడాన్, సిరియా,ఎమెన్‌లాంటి దేశాలున్నాయి. అయితే కేవలం మత ప్రాతిపదికన ఆయా దేశాలపై నిషేధాజ్ఞలు విధించడం అన్యాయమని భావించారు గజాలా! ప్రతి వ్యక్తికీసమన్యాయం ఉండేలా చట్టసభలు వ్యవహరించాలనీ, అలా ఉండేందుకు వాటిల్లో తన గొంతుకను తప్పక వినిపించాలనీ ఆమె భావించారు. అదే స్ఫూర్తితో తాను రాజకీయాల్లోకి ప్రవేశించానని చెబుతుంటారు.





## ఆదర్శ కుటుంబం దసరాకే ఫిక్స్..?

విక్టరీ వెంకటేష్ సంక్రాంతికి వస్తున్నాం లాంటి సూపర్ హిట్ తర్వాత ఆ మూవీ రేంజ్ కి తగినట్టుగానే నెక్స్ట్ సినిమా ప్లాన్ చేసుకున్నాడు. వెంకటేష్ త్రివిక్రమ్ కలిసి ఓ సినిమా చేస్తున్నారు. ఈ సినిమాను హారి హాసిని ప్రొడక్షన్స్ నిర్మిస్తుంది. ఈ సినిమాకు ఆదర్శ కుటుంబం అనే టైటిల్ ఫిక్స్ చేశారు. వెంకటేష్ నటించిన నువ్వు నాకు నచ్చావ్, మల్లీశ్వరి సినిమాలకు త్రివిక్రమ్ రైటింగ్ వర్క్ చేశారు. ఆ ఇద్దరి కాంబినేషన్ లో వచ్చిన సినిమాలు సూపర్ హిట్ అయ్యాయి. ఐతే ఇప్పుడు ఆదర్శ కుటుంబం అంటూ వెంకటేష్ ని డైరెక్ట్ చేస్తున్నాడు త్రివిక్రమ్. ఈ సినిమాను ఈమధ్యనే షూటింగ్ మొదలు పెట్టగా 2026 సమ్మర్ కి రిలీజ్ అని చెప్పుకొచ్చారు. ఐతే సినిమా సమ్మర్ కి రెడీ అయినా సమ్మర్ కన్నా సెకండ్ హాఫ్ లో పెద్ద పండుగ అదే దసరాకి రిలీజ్ ప్లాన్ చేస్తే బెటర్ అనే టాక్ నడుస్తుంది. 2026 సెకండ్ హాఫ్ లో ప్రభాస్ ఫౌజీ ఒకటి రిలీజ్ ప్లానింగ్ ఉంది. ఎలాగు జనవరికి రాజా సాబ్ తో వస్తున్నాడు కాబట్టి కాస్త లేట్ అయినా పర్లేదని ఫౌజీని డిసెంబర్ లేదా అంతకన్నా ముందు అంటే ఆగస్టులో రిలీజ్ చేసినా చేయొచ్చు. వెంకటేష్ సినిమా సమ్మర్ కన్నా దసరా ఫెస్టివల్ సీజన్ అయితే దసరాకి ఫ్యామిలీతో కలిసి చూసే ఛాన్స్ ఉంటుంది. అందుకే ఆదర్శ కుటుంబం రిలీజ్ ప్లానింగ్ లో ఛేంజ్ ఉంటుందని అనిపిస్తుంది. ఈ సినిమాలో వెంకటేష్ తో జత కడుతుంది కె.జి.ఎఫ్ భామ శ్రీనిధి శెట్టి ఇప్పుడిప్పుడే అమ్మడు తెలుగులో వరుస సినిమాలు చేస్తుంది ఈ అమ్మడు. హిట్ 3, తెలుసు కదా సినిమాలతో అమ్మడు మంచి పాపులారిటీ తెచ్చుకుంది. ఇక త్రివిక్రమ్ సినిమాతో మరింత క్రేజ్ తెచ్చుకునే ఛాన్స్ ఉంటుంది. వెంకటేష్ ఈ సినిమా పూర్తి చేసి నెక్స్ట్ ఒక యువ హీరోతో సినిమా చేసే ప్రయత్నాల్లో ఉన్నాడట. వెంకటేష్ తో పాటు త్రివిక్రం కూడా ఆదర్శ కుటుంబం సినిమాను సంక్రాంతికి వస్తున్నాం కన్నా సూపర్ హిట్ చేసేలా చూస్తున్నారు. ఇక గురూజీ కూడా వెంకీ సినిమా పూర్తి చేసి నెక్స్ట్ తను చేయాలనుకున్న మైథాలజీ సబ్జెక్ట్ మీద మరింత గురి పెట్టాలని చూస్తున్నారు. ఎన్టీఆర్ తో త్రివిక్రమ్ చేసే మైథాలజీ మూవీ మరింత లేట్ అయ్యే ఛాన్స్ ఉందనిపిస్తుంది. ఎందుకంటే నీల్ తో తారక్ చేస్తున్న సినిమా ఇంకా పూర్తి కాలేదు ఓ పక్క కొరటాల శివతో దేవర 2 ఉంటుందా లేదా అన్నది కూడా క్లారిటీ లేదు. సో ఈ టైంలో గురూజీ సినిమా ఇప్పుడప్పుడే సెట్స్ మీదకు వెళ్లే అవకాశం లేదనిపిస్తుంది.




## శర్వానంద్ బైకర్ కి అది ప్లస్ అవుతుందా..?

ఛార్మింగ్ స్టార్ శర్వానంద్ అసలైతే డిసెంబర్ మొదటి వారమే బైకర్ తో ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉంది. ఐతే ఆ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ పూర్తి అవ్వకపోవడంతో సినిమాను వాయిదా వేశారు. ఐతే డిసెంబర్ 5న శర్వానంద్ బైక్ రిలీజ్ షెడ్యూల్ చేయగా మళ్లీ నెక్స్ట్ మంత్ లోనే అంటే జనవరిలోనే సంక్రాంతికి శర్వానంద్ నారి నారి నడుమ మురారి సినిమా రిలీజ్ ప్లాన్ చేశారు. నారి నారి నడుమ మురారి సంక్రాంతికి పర్ఫెక్ట్ సినిమా అనేస్తున్నారు మేకర్స్. మంచి ఫ్యామిలీ విత్ ఫన్ ఎలిమెంట్స్ తో నారి నారి నడుమ మురారి.. ఐతే బైకర్ వాయిదా పడింది కానీ నారి నారి నడుమ మురారి మాత్రం అనుకున్న డేట్ కే వస్తుంది. సామజవరగమన సినిమాతో సూపర్ హిట్ అందుకున్న రాం అబ్బరాజు ఈసారి డబల్ ఎంటర్టైనర్ గా ఈ సినిమా చేశాడు. సంక్రాంతికి వచ్చే ఈ సినిమా సక్సెస్ అయితే బైకర్ కి మంచి బూస్టింగ్ ఇస్తుందని చెప్పొచ్చు. నారి నారి నడుమ మురారి సినిమా ఒక మంచి ఫ్యామిలీ ఎమోషన్స్ విత్ ఫన్ ఎలిమెంట్స్ తో వస్తుంది. సినిమాలో అందాల భామలు సంయుక్త మీనన్, సాక్షి వైద్య హీరోయిన్స్ గా నటిస్తున్నారు. కొన్నాళ్లుగా శర్వానంద్ చేస్తున్న సినిమాలు బాక్సాఫీస్ దగ్గర సరైన ఫలితాలు అందుకోవట్లేదు.

చివరి సినిమా మనమే కూడా నిరుత్సాహపరిచింది. అందుకే బైకర్, నారి నారి నడుమ మురారి రెండు డిఫరెంట్ సినిమాలతో శర్వానంద్ వస్తున్నాడు. నారి నారి హిట్ పడితే కచ్చితంగా బైకర్ కి మంచి క్రేజ్ వస్తుంది. ఇక బైకర్ విషయానికి వస్తే తెలుగు తెర మీద ఒక బైక్ రేసింగ్ బ్యాక్ డ్రాప్ లో వస్తున్న తొలి సినిమా ఇదే. కంప్లీట్ గా ప్రొఫెషనల్ బైక్ రేసింగ్ ఎక్స్ పీరియన్స్ ఇచ్చేలా ఆడియన్స్ ని థ్రిల్ చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఈ సినిమాలో మాళవిక నాయర్ హీరోయిన్ గా నటిస్తుంది. సో ఎన్.ఎన్.ఎన్.ఎం ముందు బైకర్ రిలీజ్ అవ్వాల్సి ఉన్నా ఆ సినిమా వచ్చాక బైకర్ వస్తుంది కాబట్టి నారి నారి ప్రేక్షకులకు కనెక్ట్ అయితే బైకర్ కి మంచి పుష్ ఇచ్చినట్టే అవుతుంది.

## రణ్‌వీర్ దెబ్బకు బన్నీ రికార్డ్ ఔట్!



బాలీవుడ్‌లో ఇప్పటి వరకు స్పై యూనివర్స్ నేపథ్యంలో ఎన్నో రెగ్యులర్ స్పై యాక్షన్ థ్రిల్లర్ మూవీస్ వచ్చాయి. కానీ వాటన్నింటికీ పూర్తి భిన్నమైన పంథాలో డైరెక్టర్ ఆదిత్యధర్ తెరకెక్కించిన మూవీ ధురంధర్. దాయాది దేశం పాకిస్థాన్‌లో భారత ఇంటెలిజెన్స్ అత్యంత రహస్యంగా జరిపిన సీక్రెట్ ఆపరేషన్ నేపథ్యంలో పక్కా రా కంటెంట్‌తో ఈ మూవీని దర్శకుడు ఆదిత్యధర్ రూపొందించాడు. రణ్‌వీర్ సింగ్ ప్రధాన పాత్రలో నటించగా, అక్షయ్‌ఖన్నా, సంజయ్‌దత్, మాధవన్, అర్జున్ రాంపాల్, సారా అర్జున్ కీలక పాత్రలో నటించారు. వరుస ఫ్లాపుల తరువాత రణ్‌వీర్ సింగ్ చేసిన సినిమా కావడంతో ఎలాంటి అంచనాలు లేకుండా చాలా సాదా సీదాగా ఈ మూవీ విడుదలైంది. రెగ్యులర్ యాక్షన్ స్పై థ్రిల్లర్ లకు భిన్నంగా ఈ మూవీ వెబ్ సిరీస్ తరహాలో ఎనిమిది ఛాప్టర్‌లుగా విభజించి మూవీగా రిలీజ్ చేయడం ఓ ప్రయోగమే. డిసెంబర్ 5న విడుదలైన ఈ మూవీ ఐదు అరబ్ కంట్రీస్‌లలో నిషేధాన్ని ఎదుర్కొన్నా కానీ వరల్డ్ వైడ్‌గా బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపిస్తూ ట్రేడ్ వర్గాలని విస్మయానికి గురి చేస్తోంది. ఇప్పటి వరకు ప్రపంచ వ్యాప్తంగా ఈ సినిమా రూ.600 కోట్లకు పైగా వసూళ్లని రాబట్టి రణ్‌వీర్‌సింగ్ సినిమాల్లో సరికొత్త రికార్డు దశగా పయనిస్తోంది. బాక్సాఫీస్ వద్ద వరుస రికార్డుల్ని సొంతం చేసుకుంటున్న ధురంధర్ తాజాగా మరో రికార్డుని తన ఖాతాలో వేసుకుందని తెలిసింది. బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులు సృష్టిస్తూ ఫిల్మ్ సర్కిల్స్‌తో పాటు దాయాది దేశంలోనూ హాట్ టాపిక్‌గా మారిన ధురంధర్ మాసీవ్ ఓటీటీ డీల్‌ని ఫినిష్ చేసినట్టుగా వార్తలు వినిపిస్తున్నాయి. ప్రముఖ ఓటీటీ దిగ్గజం నెట్‌ఫ్లిక్స్ ఈ మూవీ ఓటీటీ స్ట్రీమింగ్ హక్కుల్ని రికార్డు రేట్‌కు దక్కించుకుందని, ఈ డీల్‌తో ధురంధర్ బెంచ్ మార్క్‌ని సెట్ చేసిందని ట్రేడ్ వర్గాల్లో హాట్ హాట్ చర్చ నడుస్తోంది. అంతే కాదండోయ్ ఈ డీల్‌లో పుష్ప 2 ఓటీటీ డీల్ రికార్డ్‌ని ఓవర్ టేక్ చేసిందని కూడా చెబుతున్నారు. ఈ మూవీకి నెట్ ఫ్లిక్స్ ఇచ్చిన ఫైనల్ డీల్ రూ.285 కోట్లట. అల్లు అర్జున్ నటించిన భారీ పాన్ ఇండియా వండర్ పుష్ప 2కు నెట్‌ఫ్లిక్స్ ఇచ్చిన డీల్ రూ.275 కోట్లు. అంటే ధురంధర్ డీల్ పది కోట్లు ఎక్కువన్నమాట. దీంతో పుష్ప 2 రికార్డ్ తుడిచిపెట్టుకుపోయింది. అంతే కాకుండా నెట్‌ఫ్లిక్స్ ఈ రేంజ్‌లో డీల్ క్లోజ్ చేసిన హిందీ సినిమాగా కూడా ధురంధర్ మరో రికార్డుని సొంతం చేసుకుందట.

## రాజా సాబ్ కు సర్కార్ షాక్ ఇస్తుందా..

యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ నటిస్తున్న 'రాజా సాబ్' సినిమాపై మెల్లగా హైప్ అంతకంతకూ పెరిగుతోంది. రిలీజ్ కి చాలా తక్కువ సమయం ఉండడంతో మేకర్స్ గ్యాప్ లేకుండా ప్రమోట్ చేస్తున్నారు. మారుతి దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమాను సంక్రాంతి కానుకగా జనవరి 9న రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్ ఎప్పుడో ప్రకటించారు. అయితే రీసెంట్ గా జరిగిన సాంగ్ లాంచ్ ఈవెంట్ లో నిర్మాత టి.జి. విశ్వప్రసాద్ ఫ్యాన్స్ కు ఒక అదిరిపోయే న్యూస్ చెప్పారు. జనవరి 8వ తేదీనే ఈ సినిమా ప్రీమియర్స్ వేయబోతున్నామని ప్రకటించారు. దీంతో ఫ్యాన్స్ సంబరాలు చేసుకుంటున్నారు. నిర్మాత



ప్రకటన చేయడం వరకు బాగానే ఉంది కానీ, అసలు దీనికి తెలంగాణ ప్రభుత్వం నుంచి గ్రీన్ సిగ్నల్ వస్తుందా లేదా అనేదే ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్న. ప్రస్తుతం ఉన్న పరిస్థితులు చూస్తుంటే పర్మిషన్ దొరకడం అంత ఈజీగా అనిపించడం లేదు. ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయాలు రాజా సాబ్ కు ఇబ్బందిగా మారే అవకాశం ఉంది. గతంలో పవన్ కళ్యాణ్ 'ఓజీ' సినిమా సమయంలో రెండు రాష్ట్రాల్లో ప్రీమియర్స్ కు అనుమతులు వచ్చాయి. కానీ ఆ తర్వాత సీన్ మారింది. టికెట్ రేట్లు ఇష్టారాజ్యంగా పెంచేసి ప్రీమియర్స్ వేస్తామంటే కుదరదని హైకోర్టు అక్షింతలు వేసింది. రీసెంట్ గా బాలయ్య 'అఖండ 2' విషయంలో కూడా ఇదే జరిగింది. ప్రభుత్వం జీవో ఇచ్చినా, కోర్టు దాన్ని తప్పుబట్టింది. దీంతో ప్రీమియర్స్, రేట్ల పెంపు విషయంలో గందరగోళం ఏర్పడింది. దీనికి తోడు సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు రీసెంట్ గా చాలా సీరియస్ గా వార్నింగ్ ఇచ్చారు. అధికారులు తెలియక పర్మిషన్లు ఇస్తున్నారని, ఇకపై రేట్లు పెంచమని గానీ, స్పెషల్ షోలు అడగమని గానీ తమ దగ్గరకు రావద్దని తేల్చిచెప్పారు. సినిమా అనేది సామాన్యుడి వినోదం అని, దాన్ని భారంగా మార్చకూడదని ప్రభుత్వం భావిస్తోంది. ఇలాంటి టైమ్ లో రాజా సాబ్ టీమ్ ప్రీమియర్స్ ప్లాన్ చేయడం సాహసమే. నిర్మాత విశ్వప్రసాద్ మాత్రం చాలా నమ్మకంతో అనౌన్స్ చేశారు. బహుశా ప్రభుత్వం నుంచి ఏమైనా హామీ లభించిందేమో తెలియదు. కానీ ఒకవేళ పర్మిషన్ రాకపోతే మాత్రం ఫ్యాన్స్ కు అది పెద్ద డిసప్పాయింట్మెంట్ అవుతుంది.

## నాకు ఆ ట్యాగ్ చాలు.. స్టార్ డమ్ పై అడివి శేష్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్!

టాలీవుడ్ లో అడివి శేష్ అంటేనే ఒక స్పెషల్ బ్రాండ్. రొటీన్ కమర్షియల్ సినిమాలకు దూరంగా ఉంటూ, కంటెంట్ బేస్డ్ థ్రిల్లర్స్ తో తనకంటూ ఒక ప్రత్యేకమైన మార్కెట్ ను క్రియేట్ చేసుకున్నాడు. ఇప్పుడు 'డెకాయిట్' సినిమాతో మరో కొత్త ప్రయోగానికి సిద్ధమయ్యాడు. రీసెంట్ గా టీజర్ లాంచ్ మీట్ లో సినిమా విశేషాల కంటే శేష్ చెప్పిన ఒక సమాధానం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. హీరోలకు ఉండే బిరుదుల గురించి ఆయన చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి. సాధారణంగా మన ఇండస్ట్రీలో హీరోలకు ట్యాగ్స్ ఉండటం చాలా కామన్. మెగాస్టార్, పవర్ స్టార్, ఐకాన్ స్టార్, రెబల్ స్టార్.. ఇలా ప్రతి హీరోకి వారి ఇమేజ్ కు తగ్గట్టుగా పేరు ముందు ఒక బిరుదు ఉంటుంది. ఫ్యాన్స్ కూడా తమ హీరోని ఆ ట్యాగ్ తో పిలుచుకోవడానికే ఇష్టపడతారు. కొత్తగా ఇండస్ట్రీలోకి వచ్చే హీరోలు కూడా తమకంటూ ఒక యునీక్ టైటిల్ ఉండాలని కోరుకుంటారు. అది వారి స్టార్ డమ్ కు నిదర్శనంగా భావిస్తారు. ఇదే



విషయంపై 'డెకాయిట్' టీజర్ లాంచ్ లో అడివి శేష్ కు ఒక ఆసక్తికరమైన ప్రశ్న ఎదురైంది. వరుస హిట్లు కొడుతున్నారు కదా, మీకంటూ ఒక ప్రత్యేకమైన ట్యాగ్ ఏమైనా ప్లాన్ చేసుకున్నారా అని అడిగారు. దీనికి శేష్ ఇచ్చిన సమాధానం అక్కడ ఉన్నవారందరినీ ఆకట్టుకుంది. తను స్టార్ డమ్ వెంట పడే రకం కాదని, టైటిల్స్ కంటే కంటెంట్ ముఖ్యం అని తన మాటలతో మరోసారి క్లియర్ గా చెప్పేశాడు. ఆ ప్రశ్నకు శేష్ చాలా కూల్ గా స్పందిస్తూ.. "నాకు చిన్నప్పుడే మా పేరెంట్స్ ఒక ట్యాగ్ ఇచ్చారు. అదే 'అడివి శేష్'. అంతకు మించి నాకు వేరే ట్యాగ్స్ ఏమీ అవసరం లేదు" అని సింపుల్ గా తేల్చి చెప్పేశాడు. హీరోగా తన పేరు ముందు ఎలాంటి స్టార్ అని తగిలించుకోవడం తనకు ఇష్టం లేదని, తన అసలు పేరే తనకు పెద్ద బ్రాండ్ అని ఆయన ఉద్దేశం. ఈ ఆన్సర్ తో అక్కడున్న ఫ్యాన్స్ విజిల్స్ వేశారు. అంతటితో ఆగకుండా శేష్ మరో ఆసక్తికరమైన విషయం చెప్పారు. తనకు స్టార్ ట్యాగ్స్ కంటే ఆడియెన్స్ రియాక్షన్ ముఖ్యమని అన్నారు. ఇప్పుడున్న వాళ్లే కాదు, భవిష్యత్తులో మనవళ్లు, మనవరాళ్లు తన సినిమాలు చూసినా కూడా 'వావ్' అని ఆశ్చర్యపోవాలట.

## నరకం ఏంటో చూసాను ..అది చిన్న విషయం కాదు




ఒకప్పటితో పోల్చుకుంటే ఈమధ్య కాలంలో ప్రేక్షకుల అభిరుచి పూర్తిగా మారిపోయింది. అందుకే సెలబ్రిటీలు ఎంతటి కష్టాన్నైనా అనుభవించక తప్పడం లేదు. ముఖ్యంగా సినిమాలలో పాత్రలు రియలిస్టిక్ గా ఉండడానికి సెలబ్రిటీలు పడుతున్న కష్టాలు అంతా ఇంతా కాదు అనే చెప్పాలి. ఈ క్రమంలోనే ఒక సినిమా షూటింగ్ సమయంలో ఒక హీరో ఏకంగా 12 రోజులపాటు నరకం చూసానని, ముఖ్యంగా గాయాల కారణంగా ఒకటిన్నర నెల సినిమా షూటింగ్ కి బ్రేక్ ఇవ్వాల్సి వచ్చింది అని, కానీ తన కష్టానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు అని చెప్పి అందరిని ఆశ్చర్యపరిచారు. ఆయన ఎవరో కాదు ప్రముఖ బాలీవుడ్ నటుడు విక్కీ కౌశల్. మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ వారసుడు శంభాజీ మహారాజ్ జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన చిత్రం ఛావా. ఈ ఏడాది విక్కీ కౌశల్ ప్రధాన పాత్రలో రష్మిక మందన్న శంభాజీ మహారాజ్ భార్య పాత్రలో తమ అద్భుతమైన నటనతో అందరి దృష్టిని ఆకట్టుకున్న విషయం తెలిసిందే. ఇక ఈ సినిమా క్లైమాక్స్ గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. శంభాజీ మహారాజ్ ను బంధించి చిత్రహింసలు పెట్టే సన్నివేశం సినిమాలో ఎంత కీలకంగా ఉంటుందో అందరికీ తెలిసిందే. అయితే ఆ సన్నివేశం చేసేటప్పుడు పడ్డ టార్చర్ గురించి విక్కీ పంచుకున్నారు. విక్కీ మాట్లాడుతూ.." ఈ సన్నివేశాల షూటింగ్ ప్రారంభించిన తర్వాత మూడవ రోజే నేను గాయపడ్డాను. దాంతో నెలన్నర విరామం తీసుకోవాల్సి వచ్చింది. పైగా ఈ సన్నివేశం కోసం వేసిన సెట్ కూడా తీసేసాము. రెండు నెలల గ్యాప్ తీసుకొని మళ్లీ సెట్ చేసి.. దానిపై 12 రోజులు షూటింగ్ జరిపారు. నిజానికి ఇలాంటి సన్నివేశాలు రూపొందించడం అంత సులభం కాదు. ప్రతి ఒక్కరు 100% కష్టపడ్డారు. శంభాజీ మహారాజ్ గురించి ప్రపంచానికి చెప్పాలని అంత కష్టపడి పనిచేశారు. ముఖ్యంగా ఆ 12 రోజులు నరకం ఏంటో మాకు తెలిసింది" అంటూ విక్కీ తెలిపారు. ప్రస్తుతం ఆయన చేసిన కామెంట్లు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. విక్కీకౌశల్ విషయానికి వస్తే.. బాలీవుడ్ నటుడిగా పేరు సొంతం చేసుకున్న తన అద్భుతమైన నటనతో నేషనల్ అవార్డుతో పాటు మూడు ఫిలింఫేర్ అవార్డులు అలాగే అనేక ప్రశంసలు అందుకున్నారు. 2019లో ఫోర్బ్స్ ఇండియా సెలబ్రిటీ 100 జాబితాలో కూడా స్థానం సంపాదించుకోవడం జరిగింది. 1988 మే16న బొంబాయి మహారాష్ట్రలో జన్మించిన ఈయన 2021లో ప్రముఖ బాలీవుడ్ హీరోయిన్ కత్రినా కైఫ్ తో ఏడడుగులు వేశారు. ఈ ఏడాది పండంటి కొడుకుకు జన్మనిచ్చారు. ఒకవైపు తండ్రిగా ప్రమోషన్ పొందిన ఈయన.. మరొకవైపు వరుస సినిమాలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తున్నారు.



## శింబు ఇప్పటికీ వారితో టచ్‌లోనే ఉన్నాడా?

లవ్ ఎఫైర్స్.. బ్రేకప్స్.. రూమర్స్.. ఇవి బాలీవుడ్‌కు మాత్రమే పరిమితమైన పేర్లు. కొత్త జంట కలిసి ఓ ప్రాజెక్ట్ చేస్తోందంటే ఇద్దరి మధ్య ఎఫైర్ మొదలైందనే వార్తలు అప్పట్లో బాలీవుడ్‌లో సర్వసాధారణం. అంతే కాకుండా లవ్ ఎఫైర్‌లు, బ్రేకప్‌లు కూడా అక్కడే ఎక్కువగా వినిపించేవి.. అదే వాతావరణం కోలీవుడ్‌కు మారింది. అది కూడా స్టార్ హీరో శింబు వల్ల. చైల్డ్ ఆర్టిస్ట్‌గా కెరీర్ ప్రారంభించిన శింబు ఆ తరువాత హీరోగా మారి క్రేజీ హిట్‌లని సొంతం చేసుకున్నాడు. అంతే కాకుండా దర్శకుడిగా, స్ర్కీన్ రైటర్‌గా, గాయకుడిగానూ పాపులర్ అయ్యాడు. అంతే స్థాయిలో లవర్ బాయ్‌గానూ పేరు తెచ్చుకున్న శింబు కోలీవుడ్‌లో లవ్ ఎఫైర్స్‌తో నిత్యం వార్తల్లో నిలిచి కోలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారాడు. కెరీర్ పీక్స్‌లో ఉండగానే శింబు నయనతార, త్రిష, హన్సిక, ఐశ్వర్య ధనుష్, హర్షిక, వరలక్ష్మీ శరత్ కుమార్, ఆండ్రియా, నిధీ అగర్వాల్ వంటి క్రేజీ హీరోయిన్‌లతో లవ్ ఎఫైర్స్ నడిపించాడు. ఈ లిస్ట్‌లో నయనతార, హన్సికలతో పెళ్లి వరకు వెళ్లిన విషయం తెలిసిందే. నయనతారతో డీప్ లవ్‌స్టోరీ నడిపిన శింబు ఆ తరువాత తనతో బ్రేకప్ చేసుకోవడం.. ఇద్దరూ విడిపోవడం తెలిసిందే. హన్సికతోనూ అదే పంథాలో లవ్ స్టోరీ రన్ చేశాడు. త్వరలోనే ఇద్దరూ పెళ్లి పీటలెక్కుతారని అంతటా ప్రచారం జరిగింది. శింబు తండ్రి రాజేందర్ కూడా వీరి పెళ్లి గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడని, హన్సిక ఫ్యామిలీ సై అనడమే బ్యాలెన్స్ అని అంతా ఓకే అంటే ఇక పెళ్లే అని వార్తలు షికారు చేశాయి. కట్ చేస్తే బ్రేకప్..ఎవరి దారి వారు చూసుకున్నారు. కొంత కాలం శింబు డిప్రెషన్‌తో బరువు పెరిగి సినిమాలు తగ్గించుకున్నాడు. దీంతో కెరీర్ డౌన్ అయింది. అయితే ఇటీవల ఓ తమిళ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో శింబు మాజీ ప్రేయసుల గురించి ఆసక్తికరమైన విషయాన్ని వెల్లడించి ఆశ్చర్యపరిచాడు. తనది ట్రూ లవ్ అని చెప్పిన శింబు బ్రేకప్ తరువాత తను లవ్ చేసిన వారితో టచ్‌లో లేకపోయినా మాట్లాడాల్సిన సందర్భం వస్తే కచ్చితంగా మాట్లాడతానని, వాళ్లు కూడా తనపై హేట్‌ని పెంచుకోలేదని, తనతో మాట్లాడుతారని చెప్పుకొచ్చాడు.



## అనసూయ 'కిల్లర్' లుక్స్..

బుల్లితెరపై గ్లామరస్ యాంకర్ గా క్రేజ్ అందుకుని ఇప్పుడు సిల్వర్ స్ర్కీన్?పై స్టార్ హీరోయిన్?గా దుమ్మురేపుతోంది అనసూయ భరద్వాజ్. యాంకర్?గా కెరీర్ స్టార్ట్ చేసినా, ఇప్పుడు నటిగా ఆమె రేంజే వేరు. గ్లామర్ రోల్స్ అయినా, పర్ఫార్మెన్స్ ఓరియెంటెడ్ క్యారెక్టర్స్ అయినా అనసూయ దిగనంత వరకే.. వన్స్ దిగితే 'తగ్గేదే లే' అన్నట్లుగా దూసుకుపోతోంది. సినిమాల్లో బిజీగా ఉన్నా, సోషల్ మీడియాలో మాత్రం ఈమె చేసే హంగామా మామూలుగా ఉండదు. లేటెస్ట్ గా అనసూయ పోస్ట్ చేసిన పిక్స్ ఇన్‌స్టాగ్రామ్‌ను షేక్ చేస్తున్నాయి. అనార్కలీ డ్రెస్‌లో అమ్మడు చాలా క్లాసీగా, అంతకు మించి బ్యూటిఫుల్‌గా మెరిసిపోతోంది. ఆ బ్లాక్ డ్రెస్ నిండా ఉన్న రంగురంగుల ప్రింట్స్ ఆమె లుక్‌ను నెక్స్ట్ లెవెల్‌కు తీసుకెళ్లాయి. ఫుల్ హ్యాండ్స్, ఫ్లోర్ లెంగ్త్ ఉన్న ఈ అవుట్‌ఫిట్‌లో అనసూయను చూస్తుంటే అచ్చం బాపు బొమ్మలా, ట్రెడిషనల్ వైబ్స్ ఇస్తోంది. స్టైలింగ్ విషయంలో అనసూయ ఎప్పుడూ ట్రెండ్ సెట్టరే. ఈసారి హెవీ మేకప్ జోలికి వెళ్లకుండా చాలా న్యాచురల్‌గా, సింపుల్‌గా రెడీ అయ్యింది. చెవులకు పెద్ద సైజు వెండి జుంకాలు, చేతి వేళ్లకు రింగులు పెట్టుకుని చాలా క్యూట్‌గా కనిపిస్తోంది. హెయిర్ లూజ్ చేసి, ఆ క్యూట్ స్మైల్‌తో ఇస్తున్న ఫోజులు చూసి కుర్రాళ్ళు ఫిదా అయిపోతున్నారు. సింపుల్ హీల్స్, లైట్ లిప్‌స్టిక్‌తో తన స్టైల్‌ను పర్ఫెక్ట్‌గా బ్యాలెన్స్ చేసింది

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. RNI. NO: TELTEL/2023/88215